RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:295 హైదరాబాద్, మంగళవారం 20 మే 2025 పేజీలు: 12 వెల: 1.00

## గిరిజనుల కోసం ప్రత్యేక పథకాలు తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దే: సీఎం రేవంత్ రెడ్డి

నాగర్ కర్నూల్: అభివృద్ధిలో పాలమూరు ఎంతో వెనకబడిందని.. ఈ ప్రాంత అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%జవీ =వఝుత్‌ష్ట్ర =వ\సఎ%) తెలిపారు. పాలమూరు బిడ్డల చెమటతోనే ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నామని.. మీరు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా ఉన్నాయని ఉద్ఘాటించారు. నల్లమల అంటే ఒకప్పుడు వెనకబడిన ప్రాంతమని, ఎవరో వచ్చి నల్లమలను అభివృద్ధి చేయాలని అనేవారే కానీ అభివృద్ధి చేయలేదని చెప్పారు. ఇవాళ(సోమవారం) నాగర్ కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ మండలం మాచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించారు.



రాష్ట్రంలో ఆదివాసీ గిరిజనుల సమగ్రాభివృద్ధికి రూపొందించిన 10 అంశాలతో నల్లమల డిక్లరేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి , మంత్రులు ఆవిష్కరించారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు రూ.119 కోట్ల రుణాలు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని తాను గర్వంగా చెప్పుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు. పోడు రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని మండిపడ్డారు. గిరిజనుల కోసం ప్రత్యేక పథకాలు తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అని గుర్తు చేశారు. అచ్చంపేటలో ప్రతి రైతుకూ సోలార్ విద్యుత్ అందించి తీరుతామని స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్‌తో ఆదాయం వచ్చేలా చేస్తామని తెలిపారు. తెలంగాణలో కోటి 35 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి సాధించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

పండిన సన్నబియ్యం ప్రతి పేదవాడికీ అందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. 50 లక్షల పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టామని, మహిళా సంఘాలను పెట్రోల్ బంక్‌లకు యజమానులను చేశామని అన్నారు. హైటెక్ సిటీలో తమ ఉత్పత్తులు అమ్ముకునేలా 3 ఎకరాలు కేటాయించామని పేర్కొన్నారు. మహిళలే ఆర్టీసీ బస్‌లు అద్దెకు తిప్పుకునేలా చేశామని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు.

దేశంలో తెలంగాణ నంబర్ వన్..

'అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఎంత బాధ్యత ఉందో.. ఈ ప్రాంత బిడ్డగా నాకూ అంతే ఉంది. ఆనాడు ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ధర్నాలు చేశారు. ఇప్పుడు త్వరగా నోటిఫికేషన్‌లు ఇవ్వవద్దని నిరుద్యోగులు కోరుతున్నారు. నిత్యావసర సరకుల ధరలు పెరగకుండా నియంత్రించడంలో దేశంలో తెలంగాణ నంబర్ వన్. శాంతి భద్రతల విషయంలో దేశంలో మన రాష్ట్రం నంబర్ వన్. నిరుద్యోగ సమస్య పరిష్కారంలో దేశంలో నంబర్ వన్. పాలమూరు బిడ్డలకు పరిపాలన చేతకాదని అన్న వారికి.. మనం నంబర్ వన్‌లో ఉండి గట్టి సమాధానం చెప్పాం. ఇదే సరిపోదు.. ఇంకా అభివృద్ధి పనులు చేయాలి. 54 ఏళ్ల క్రితం పాకిస్థాన్‌తో యుద్ధం చేసి.. ఆ దేశాన్ని రెండు ముక్కలు చేసిన ఘనత ఇందిరమ్మది. ఇప్పటికీ ప్రతీ ఇంటిలో ఇందిరమ్మ అంటే అభిమానం. ఇందిరమ్మ పేరుతోనే ఈ పథకం తెచ్చాం. నల్లమల డిక్లరేషన్‌లో భాగంగా తండాలు, గూడాల్లో ఆరు లక్షల ఎకరాల్లో సోలార్ విద్యుత్ ద్వారా పంటలు పండించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతాం. మాకు మీ అండ ఉంది. సోషల్ మీడియాలో కొంతమంది చేస్తున్న విమర్శలు మాకు లెక్క కాదు. వారిని నేను పట్టించుకోను' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఓఎంసీ కేసు.. సీబీఐ కోర్టు తీర్పుపై హైకోర్టులో సవాల్




హైదరాబాద్, మే 19: ఓబులాపురం మైనింగ్ కేసులో నిందితులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో సీబీఐ కోర్టు () ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాల్ చేశారు నిందితులు. ఇప్పటికే ఈ కేసులో గాలి జనార్దన్ రెడ్డికి సీబీఐ కోర్టు ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. సీబీఐ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ బెయిల్ మంజూరు చేయాలని నిందితులు హైకోర్టును కోరారు. నిందితులు దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌పై ఈ నెల 21న హైకోర్టు విచారించనుంది

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన ఓబులాపురం మైనింగ్ కేసులో ఇటీవల సీబీఐ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. దాదాపు 15 ఏళ్ల పాటు సుదీర్ఘ విచారణ తర్వాత ఓఎంసీ కేసులో ఐదుగురు నిందితులను దోషులుగా తేల్చుతూ శిక్షను ఖరారు చేసింది. ఈ కేసులో ఏ1 శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఏ2 మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి, ఏ3 వీ.డీ రాజగోపాల్, ఏ4 ఓబుళాపురం మైనింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, ఏ7 అలీ ఖాన్‌లకు కోర్టు శిక్షను ఖరారు చేసింది. వీరందరికీ ఏడేళ్ల పాటు శిక్షను విధించింది న్యాయస్థానం. అలాగే ఓఎంసీ కేసులో మాజీ మంత్రి సబిత, ఐఏఎస్ కృపానందలకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలను లేనందున వారిని నిర్దోషులుగా తేల్చింది న్యాయస్థానం.

కాగా.. ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై 2009, డిసెంబర్ 7న కేసు నమోదు చేసిన సీబీఐ.. 2011లో మొదటి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ కేసులో ఐపీసీ 120బి రెడ్ విత్ 420, 409, 468, 471లతో పాటు కొంతమందిపై అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13 (2) రెడ్ విత్ 13 (1)(డి)కింద సీబీఐ అధికారులు అభియోగాలు నమోదు చేశారు. ఈ కేసులో దాదాపు 219 మంది సాక్షులను సీబీఐ విచారించింది. అలాగే డాక్యుమెంట్ ఎవిడేషన్ కింద 3337 డాక్యుమెంట్లను కోర్టుకు సమర్పించింది. వీటిని పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం వారికి ఏడేళ్ల పాటు శిక్షను ఖరారు చేస్తూ సంచలన తీర్పునిచ్చింది.

## అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ సరస్వతి పుష్కరాలపై లేదా.. రేవంత్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం

%హైదరాబాద్: రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ సరస్వతి పుష్కరాల ( నిర్వహణపై లేకుండా పోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ.35కోట్లు మాత్రమే కేటాయించారని, ఆ నిధులు ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో మహాకుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు తమ ప్రభుత్వం అద్భుతమైన ఆతిథ్యం ఇచ్చిందని, కాళేశ్వరం పుష్కరాలకు విచ్చేసే 50 లక్షల మందికి రేవంత్ ప్రభుత్వం సరైన ఆతిథ్యం ఇవ్వలేకపోతోందని అసహనం వ్యక్తం చేశారు. పుష్కరాల నిర్వహణలో రేవంత్ ప్రభుత్వం విఫలమవుతోందని బండి సంజయ్ విమర్శలు చేశారు.తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఉండి ఉంటే దక్షిణాది మొత్తానికి సరస్వతి పుష్కరాలను పండుగగా నిర్వహించే వాళ్లమని చెప్పుకొచ్చారు బండి సంజయ్. అందాల పోటీలను నిర్వహించడానికి అభ్యంతరం లేదని... కానీ ఆధ్యాత్మిక పుష్కరాలను పట్టించుకోకపోవడం సరికాదని అన్నారు. సరస్వతి పుష్కరాలు నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. ఇంత పెద్దఎత్తున జరుగుతున్న పుష్కర పండగకు ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ. 35 కోట్లు ఎలా సరిపోతాయని నిలదీశారు. అందాల పోటీలకు రూ.300 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం ఆధ్యాత్మికతకు రూ. 35 కోట్లు వెచ్చించడమెంటని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.



కేంద్రమంత్రి బండి సంజయ్ తన సతీమణి అపర్ణతో కలిసి ఇవాళ(సోమవారం) మధ్యాహ్నం కాళేశ్వరం విచ్చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులు కేంద్రమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య కేంద్రమంత్రి దంపతులు పుష్కర స్నానాన్ని ఆచరించారు. అక్కడి నుంచి నేరుగా శ్రీకాళేశ్వర ముక్తేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. బండి సంజయ్ దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. అంతకుముందు పుష్కరఘాట్ వద్ద, ఆ తర్వాత కాళేశ్వరస్వామి ఆలయం వద్ద మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే సరస్వతి పుష్కర స్నానం చేయడం చాలా సంతోషంగా ఉందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో లిక్కర్ ధరలు పెంపు మందు బాబులకు షాక్ ఇచ్చిన సర్కారు.

హైదరాబాద్

మందు బాబులకు రేవంత్ సర్కారు షాక్ ఇచ్చింది ఇటీవల బీర్ల ధరలను పెంచిన ప్రభుత్వం తాజాగా మద్యం ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. విస్కీ బ్రాందీ క్వార్టర్?పై రూ.10, ఆఫ్ బాటిల్?పై రూ.20, ఫుల్ బాటిల్?పై రూ.40 చొప్పున పేర్కొంది. ఈ మేరకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఆదివారం సర్క్యూలర్ జారీ చేసింది. పెరిగిన ధరలు సోమవారం నుంచి అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే, చీప్ లిక్కర్ ధరలు ఎలాంటి మార్పులుండవని పేర్కొంది.మద్యం ధరల పెంపుపై మందుబాబులు మండి పడుతున్నారు. అయితే ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వం మద్యం ధరలను సవరించినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా.. వేసవికి ముందు ఫిబ్రవరిలో బీర్ల ధరలు ఒకేసారి 15శాతం పెంచారు. రిటైర్డ్ జడ్జి జైస్వాల్ నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ నివేదిక మేరకు ఎక్సైజ్‌శాఖ ధరల పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది.

## జన్‌సురాజ్ పార్టీ తొలి అధ్యక్షుడిని ప్రకటించిన ప్రశాంత్ కిషోర్

పాట్నా: ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ తమ పార్టీ తొలి జాతీయ అధ్యక్షుడిని సోమవారంనాడు ప్రకటించారు. భారతీయ జనతా పార్టీ మాజీ ఎంపీ ఉదయ్ సింగ్ ను పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి పూర్తి స్థాయిలో జన్ సురాజ్ పార్టీ అడుగుపెడుతున్న నేపథ్యంలో ఆయన ఈ కీలక నియామకం చేశారు. పూర్నియాకు రెండు సార్లు ఎంపీగా పని చేసిన ఉదయ్ సింగ్ 2019లో బీజేపీని వదిలిపెట్టి కాంగ్రెస్‌లో చేరారు. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి పప్పూ యాదవ్‌కు సపోర్ట్ చేశారు.



ప్రశాంత్ కిషోర్ గత ఏడాది అక్టోబర్ 2న 'సున్ సురాజ్' పార్టీని ప్రారంభించారు. పూర్తి స్థాయి అధ్యక్షుడు లేకుండానే పార్టీని ప్రారంభించిన ఆయన... పార్టీలో తాను ఎలాంటి పదవుల్లోనూ ఉండటం లేదని స్పష్టం చేశారు. పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాజీ ఐపీఎస్ అధికారి మనోజ్ భారతిని నియమించారు.

కాగా, జన్‌సురాజ్ పార్టీ గత ఏడాది బీహార్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో మూడు నియోజకవర్గాల్లో పోటీ చేసి ఒక్కటీ గెలుచుకులేకపోయింది. డిపాజిట్ సైతం కోల్పోయింది. ఉప ఎన్నికలు జరిగిన నాలుగు అసెంబ్లీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. ఇమామ్‌గంజ్ నియోజకవర్గాన్ని తిరిగి నిలబెట్టుకోగా, తరారి, రామ్‌గఢ్, బెలగంజ్ నియోజకవర్గాలను ఇండియా కూటమి నుంచి తమ ఖాతాలోకి వేసుకుంది. ఈ ఏడాది అక్టోబర్-నవంబర్ మాసాల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## హైకోర్టు న్యాయమూర్తులందరికీ సమాన పెన్షన్: సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ: అదనపు న్యాయమూర్తులతో సహా హైకోర్టు న్యాయమూర్తులందరికీ పూర్తి స్థాయిలో సమాన పెన్షన్ అందజేయాలని సుప్రీంకోర్టు ) కేంద్రాన్ని సోమవారం నాడు ఆదేశించింది. హైకోర్టు మాజీ న్యాయమూర్తులకు సంవత్సరానికి రూ.15 లక్షలు పెన్షన్ చెల్లించాలని అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పు చెప్పింది. కొంతమంది హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులకు తక్కువ పెన్షన్ ఇస్తుండటంపై ప్రధాన న్యాయమూర్తి సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ''ఒకే ర్యాంకు ఒకే పెన్షన్'ను వర్తింపజేయాలని స్పష్టం చేసింది.



ఉద్యోగంలో చేరిన తేదీ, వారు అడిషనల్ జడ్జిలుగా రిటైర్ అయ్యారా, ఆ తర్వాత పర్మనెంట్ పోస్టులు ఇచ్చారా? అనే దానితో ప్రమేయం లేకుండా జడ్జిలందరికీ పూర్తి పెన్షన్ చెల్లించాలని జస్టిస్ అగస్టిన్ జార్జి అభిప్రాయపడ్డారు. జడ్జీలు చేరిన సమయం, డిజిగ్నేషన్ ఆధారంగా వ్యత్యాసం చూపడం సమానత్వమనే ప్రాథమిక హక్కుకు విరుద్ధమని అన్నారు. శాశ్వత న్యాయమూర్తులకు ఇచ్చే పెన్షన్, రిటైర్‌మెంట్ ప్రయోజనాలనే మృతిచెందిన అదనపు హైకోర్టు న్యాయమూర్తుల కుటుంబాలకూ ఇవ్వాలని ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది.

టెర్మినల్ ప్రయోజనాల కోసం పదవీ విరమణ తర్వాత న్యాయమూర్తుల మధ్య ఎలాంటి వివక్ష చూపినా అది ఆర్టికల్ 14న ఉల్లంఘించినట్టు అవుతుందని సీజేఐ పేర్కొన్నారు. అన్ని హైకోర్టుల న్యాయమూర్తులకు వారు ఎప్పుడు ప్రవేశించారనే దానితో సంబంధం లేకుండా పూర్తి పెన్షన్ పొందడానికి అర్హులని చెప్పారు. బార్ నుంచి ఎలివేట్ అయిన వారికి, జిల్లా జ్యుడిషియరీకి ప్రమోట్ అయిన వారికి మధ్య వ్యత్యాసం లేదని, న్యూ పెన్షన్ స్కీమ్ కింద ప్రయోజనాలన్నింటినీ జడ్జిలకు ఇవ్వాలని ధర్మాసనం స్పష్టం చేసింది. అడిషనల్ జడ్జీలుగా రిటైర్ అయిన హైకోర్టు జడ్జీలందరికీ పూర్తి పెన్షన్ ఇవ్వాలని పేర్కొంది. అదనపు న్యాయమూర్తులతో సహా హైకోర్టు న్యాయమూర్తులందరికీ సంవత్సరానికి రూ.13.50 లక్షలు పూర్తి పెన్షన్ ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశించింది.

భారత శక్తి
VOICE OF INDIAN

## సోషల్ మీడియా బాధ్యత తప్పుతోందా

దేశప్రజలను ఉద్దేశించి మోడీ చేసిన ప్రసంగం చాలా ప్రధానమైంది. మోదీ ఎన్నో అనుమానాలకు జవాబిచ్చే ప్రయత్నం చేశారు. పహల్గాం దాడి తర్వాత భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను ప్రతి రాజకీయ పార్టీ స్వాగతించిందని, యావత్ భారత ప్రజలు మద్దతు పలికారని చెప్పుకొచ్చారు. 'ఉగ్రవాదులను తుదముట్టించేం దుకు భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛని చ్చామన్నారు.మన సోదరీమణులు, మన కుమార్తెల నుదుటి నుంచి సిందూరం తొలగిస్తే ఏం జరుగుతుందో ఇప్పుడు ప్రతి ఉగ్రవాదికీ, ప్రతి ఉగ్రవాద సంస్థకూ తెలిసొచ్చిం ది' అని, 'ఉగ్రవాదం,- చర్చలు ఒకేసారి సా ధ్యం కావు. ఉగ్రవాదం, వాణిజ్యం కూడా ఒకేసారి సాధ్యం కావు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవు' అని కూడా ప్రకటించారు. ఇదంతా సరే.. ఇదే రోజు అమెరికా అ ధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'భారత్ మ ధ్య యుద్ధాన్ని నేనే ఆపాను.పాకిస్థాన్‌ను కాళ్లబేరానికి రప్పించామని మనం అంటున్నాం. ఉగ్రమూకలను తుదముట్టించి తీరుతామంటున్నాం. పాక్ మాత్రం మనకంటే ముందే భారత్‌పై విజయం తనదేనని నిర్మొహమాటంగా ప్రకటించుకున్నది. కానీ పాకిస్థాన్‌లో మసూద్ అజర్, హఫీజ్ సయీద్ వంటి ముష్కరులు భారత్‌కు సవాల్ విసురుతూనే ఉన్నారు. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని మోదీ అంటున్నారు. అయితే..ఇకముందు ఉగ్ర మూక లు దాడులకు తెగబడవా? వారి నుంచి భారత్‌కు ఎలాంటి ముప్పు ఉండదా? అనే ప్రశ్న ఇప్పుడు తలెత్తుతున్నది. మే 12న జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య కాల్పులు జరిగాయి. కాల్పుల్లో 'లష్కర్ ఏ తోయిబా' అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ముగ్గురు మృతిచెందారు.ఈ దాడికి ముందు ఇదే నెల 8వ తేదీ రాత్రి సాంబా జిల్లా పరిధిలోని దేశ సరిహద్దు నుంచి ఏడుగురు ఉగ్రవాదులు చొరబడేందుకు యత్నించారు. వారందరినీ భారత భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. చొరబాటుదారులంతా 'జైషే మహమ్మద్' అనే ఉగ్రవాద సంస్థకు చెందిన వారని తర్వాత తెలిసింది.ఇలా ఎప్పటికప్పుడు పాక్ ప్రభుత్వంతో పాటు ఉగ్రవాద సంస్థలు భారత్‌ను కవ్విస్తున్న ఘటనలు పునరావృతమవుతూనే ఉన్నాయి. అలాంటప్పుడు ఇకపై భారత్‌లో ముష్కరుల దాడి కారణంగా 'ఒక్క ప్రాణం కూడా పోదు' అని ధీమాగా ఉండగలమా?రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొనప్పుడు సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు రాతలు సరికాదు. మనకు వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉందన్న మాట వాస్తవమే. కానీ.. అవి భారత రాజ్యాంగం ఇచ్చిన విలువైన హక్కులు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ (ఆర్టికల్ 19(1ఎ)) ప్రకారం ప్రతి పౌరుడు తన అభిప్రాయాలను స్వేచ్ఛగా ప్రకటించే హక్కు ఉంది.తన విశ్వాసాలను నిర్భయంగా మాట్లాడే హక్కు ఉంది. అది మౌఖికంగానైనా. రాత పూర్వకంగానైనా. లేదా ఇతర ఏ పద్ధతుల్లోనైనా ఆ స్వేచ్ఛను వినియోగించుకోవచ్చు. కానీ.. ఆ స్వేచ్ఛను విచక్షణా రహితంగా, ఆలోచనా రహితంగా వినియోగించుకోవడం మరో దుర్మార్గమే అవు తుంది. ప్రజలు శాంతియుతంగా ప్రదర్శనలు నిర్వహించవచ్చు.నిరసన కార్యక్రమా లు చేపట్టవచ్చు.వృత్తి లేదా వ్యాపారం ఏదైనా చేసుకోవచ్చు. ఆ చర్యలన్నీ దేశ సార్వభౌమాధికారానికి, దేశ సమగ్రతకు భంగం కలిగించకూడదు. ప్రజాశాంతికి, నైతికతకు విరుద్ధంగా ఉ ండకూడదు. మతం, జాతిపరమైన వైషమ్యా లను పెంచకూడదు. భావవ్యక్తీకరణ హక్కు ప్రజాస్వామ్యానికి చాలా అవసరం. అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి, సమాజంపై ప్రభావాన్ని చూపడానికి సహాయపడతాయి. స్వేచ్ఛను బాధ్యతాయుతంగా వాడుకోవాలి.పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ ప్రభుత్వ అధికారిక 'ఎక్స్' అకౌంట్‌ను భారత్ నిషేధించింది. అలాగే పలువురు పాకిస్థాన్ జర్నలిస్టులు, ఆదేశ రక్షణశాఖ 'ఎక్స్' ఖాతాలనూ బ్లాక్ చేసింది. ఇదే క్రమంలో పాకిస్థాన్‌కు చెందిన 16 యూ ట్యూబ్ చానళ్లతో పాటు ఆ దేశ ఓటీటీలను సైతం నిషేధించింది. నిషేధిత చానెల్ జాబితాలో మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్‌కు చెందిన యూట్యూబ్ చానల్ కూడా ఉంది. కశ్మీర్‌పై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారన్న కారణంతోనే భారత్ ఇలాంటి చర్యలు చేపడుతున్నది. సమాచార సాంకేతిక పరిజ్ఞాన చట్టం 2021లోని నిబంధనల ప్రకారం భారత ప్రభుత్వం ఈ చర్యలు తీసుకున్నది. అయితే.. ఇటీవల కేంద్రం 'ది వైర్' వెబ్‌సైట్‌ను బ్లాక్ చేయడంపై దేశవ్యాప్తంగా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.పాకిస్థాన్ నుంచి వచ్చే కథనాలను ఆ వెబ్‌సైట్ నుంచి తొలగించాలనే ఆదేశాలు న్నాయి. నిషేధిత వెబ్‌సైట్ల జాబితాలో 'ది వై ర్' వంటి వెబ్‌సైట్‌ను చేర్చడం న్యాయం కాదని సీపీఐ జాతీయ కార్యదర్శి డీ రాజా అభిప్రాయపడ్డారు. అలాగే ఇంటర్నెట్ ఫ్రీడం ఫౌండేషన్ తరఫు న్యాయవాది, ఫౌండర్ డైరెక్టర్ అపర్ గుప్తా సైతం 'ది వైర్' వెబ్‌సైట్‌ను బ్లాక్ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఫేక్ న్యూస్ కూడా దేశ సమగ్రతకు ప్రమాదం. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరిలో ఆర్మీ బ్రిగేడ్‌పై ఆత్మాహుతి దాడి జరిగినట్లు ఇటీవల ప్రసార మాధ్యమాల్లో వార్తలు ప్రసారమయ్యాయి. దాడి జరిగినట్లు వార్తలు ప్రసారమవుతున్న ఏడు వీడియోలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించింది. చివరకు ఆ వార్తల్లో వాస్తవం లేదని, ఆ వీడియోలు ఫేక్ అని తేల్చింది. అలాగే పంజాబ్‌లోని జలంధర్‌పై డ్రోన్ అటాక్ జరిగినట్లు వచ్చిన వార్తలు కూడా ఫేక్ అని ప్రకటించింది.ఇలా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటూ నిజానిజాలను ప్రజల కు చెప్పడం ఎంతో మేలు చేస్తుంది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పీఐబీ) చాలా సమర్థంగా పనిచేస్తుదనడానికి పై విషయాలే నిదర్శనం. ప్రజలు ఫేక్ వార్తలు నమ్మొ ద్దు. వాస్తవం తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. కొందరు సోషల్ మీడియా వేదికగా ప్రజల్లో భయాందోళనలు కలిగించే విధంగా పోస్టులు పెడుతున్నారు.

# కుడి, ఎడమ చేతులకు సంకెళ్లేగా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ చుట్టూ ఉన్న కోటరీని కూటమ ప్రభుత్వం టార్గెట్ చేసినట్లు కనపడుతుంది. జగన్ అధికారంలో ఉండగా చంద్రబాబు సామాజికవర్గానికి చెందిన వారి ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే ప్రయత్నం చేశారు. అయితే చంద్రబాబు రాజకీయ తెలిసిన వ్యక్తి. అందుకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేసినట్లు కనిపించకుండా అదే వర్గం వారిని అరెస్ట్ చేయకుండా అన్ని సామాజికవర్గాలను అరెస్ట్ చేస్తూ వారిపై కేసులు నమోదు చేస్తూ మరొకకొత్త విధానానికి కూటమి సర్కార్ శ్రీకారం చుట్టింది. దీంతో పాటు జగన్ కు కుడి, ఎడమ భుజాలుగా ఉన్నవారిని కూడా అదుపులోకి తీసుకుని కేసుల్లో ఇరికించి జైలుకు పంపితే జగన్ ఒంటరి వాడు అవుతాడన్న అంచనాలు కావచ్చు చంద్రబాబు రాజకీయం అలాగే ఉంటుంది. ముందు నందిగం సురేశ్ జైలుకు వెళ్లారు. హత్య కేసులో ఆయన జైలు ఊచలు లెక్కపెట్టి వచ్చారు. తర్వాత పోసాని కృష్ణమురళిపై కేసు మీద కేసులు పెడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒక రౌండ్ వేశారు. జైల్లో కొన్నాళ్లున్న పోసాని కృష్ణమురళి ఎట్టకేలకు బెయిల్ తో బతుకు జీవుడా అని బయటపడ్డారు. ఇక వల్లభనేని వంశీ మూడు నెలల నుంచి విజయవాడ జిల్లా జైలులోనే ఉన్నారు. వంశీపై వరస కేసులు నమోదవుతున్నాయి. అంటే చంద్రబాబు ఒకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేశారన్న ముద్ర మాత్రం వేసుకోలేదు. ఇప్పుడు జగన్ కోటరీలో ఒక్కొక్కరు నేరుగా జైలులోకి వెళుతున్నారు. ఇక ఇంకా అనేక మంది లైన్ లో ఉన్నారని చెబుతున్నారు గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో టీడీపీని ఇబ్బందిపాలు చేసింది జగన్ తో పాటు కోటరీ కూడా ప్రధాన కారణమని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు. ఏపీ మద్యం స్కామ్ కేసులో ఇప్పటికే అరెస్టయిన ఏడుగురిలో దాదాపు నలుగురు జగన్ కోటరీలో ఉన్నవారే. మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ కు ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలు కూడా జగన్ కు నాడు రైట్ హ్యాండ్ గా వ్యవహరించారు. వీరిద్దరి అనుమతి లేనిదే జగన్ క్యాంప్ కార్యాలయంలోకి మంత్రులు కూడా కాలుమోపలేని పరిస్థితి నాడు. వీరే రాజకీయ నిర్ణయాలు కూడా తీసుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపికతో పాటు అభివృద్ధి పనుల మంజూరులోనూ వీరే కీలకంగా మారారు. ఇప్పుడు కూడా వీరిద్దరూ జగన్ కు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఇక వీరితో పాటు లైన్ లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం కూడా ఉంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులపై ఇప్పటికే అటవీ భూముల ఆక్రమణ కేసు నమోదయింది. రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి కూడా మద్యం స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్నారు. వీరితో పాటు నాడు ప్రభుత్వ సలహదారుగా, సకల శాఖల మంత్రిగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి కూడా క్యూలో ఉన్నారని చెబుతున్నారు. చిట్ట చివరకు జగన్ ను టార్గెట్ చేయనున్నారు. ఇలా జగన్ చుట్టూ ఉన్న కోటరీని ఇబ్బందులు పాలు చేసి వారిపై కేసులు పెట్టి జైలుకు పంపగలిగితే మాత్రం జగన్ ను ఒకరకంగా దెబ్బకొట్టినట్లవుతుందన్న భావనలోనే ఈ ప్రభుత్వం ఉన్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే అర్ధమవుతుంది.

# ఏపీకి ఆ ఆరు కుంకీ ఏనుగులు

తిరుపతి, మే 19,ల

కర్ణాటక ప్రభుత్వం ఏపీకి ఆరు కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు అంగీకరించింది. మే 21న ఈ ఏనుగులను అందించనుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవ, ఏడాది కాలంగా వివిధ మార్గాల్లో జరిగిన చర్చలు ఎట్టకేలకు ఫలించాయి.

ఏపీకి 6 కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించిందికర్ణాటక కుంకీ ఏనుగులకు భారతదేశంలోని అనేక రాష్ట్రాలలో అధిక డిమాండ్ ఉంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, ఉత్తరాఖండ్ సహా అనేక రాష్ట్రాలకు కర్ణాటక కుంకీ ఏనుగులను పంపిస్తుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ ఏనుగులకు ఎక్కువ డిమాండ్ ఉంది. ఏడాది నుండి జరిగిన చర్చల తర్వాత ఇప్పుడు ఏపీకి ఆరు కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం తెలిపింది.ఆంధ్రప్రదేశ్‌కు మే 21న 6 కుంకీ ఏనుగులను పంపించనున్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె.శివవ్ తో ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంపై చర్చించారు. వీరి చర్చల ఫలితంగా ఆరు ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకరించింది.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 8 కుంకీ ఏనుగులు ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై స్థానికంగా వ్యతిరేకత రావడంతో ఆరు ఏనుగులు మాత్రమే ఇచ్చేందుకు కర్ణాటక అటవీ శాఖ అంగీకరించిందిదుబరే (కొడగు శిబిరం) నుంచి మాస్తి, దేవ, రంజన్, సక్రెబైల్ (షిమోగా క్యాంపు) నుంచి కరుణా, కృష్ణ, అభిమన్యు కుంకీ ఏనుగులను ఏపీకి ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించింది. కర్ణాటక దసరా మహోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. ఈ మహోత్సవం కోసం వినియోగించే ఏ కుంకీ ఏనుగులను ఏపీకి ఇవ్వడంలేదని కర్ణాటక ప్రభుత్వం తెలిపింది.కర్ణాటక అటవీ, పర్యావరణ మంత్రి ఈశ్వర బి ఖండ్రే ఈ విషయంపై ప్రకటన జారీ చేశారు. పొరుగు రాష్ట్రాలతో సఖ్యత, సంబంధాలు పెంచుకోవడంతో పాటు, కర్ణాటక-ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ప్రజల రక్షణలో భాగంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు.గత ఆగస్టులో బెంగళూరులో జరిగిన ఏనుగులు-మానవ సంఘర్షణ అంతర్జాతీయ సదస్సులో కర్ణాటక- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అలాగే కేరళ రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా ఏనుగులు ఆయా రాష్ట్రాలకు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారుగత ఏడాది ఆగస్టు 8న పవన్ కల్యాణ్ బెంగళూరులో పర్యటించారు. ఏపీలోని పలు జిల్లాల్లో ఏనుగుల బెడదను తగ్గించడానికి కుంకీ ఏనుగులను అందించాలని, అటవీ శాఖ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 27న కర్ణాటక బృందం ఏపీలోని విజయవాడలో పర్యటించి ఒప్పందం చేసుకున్నారు. మే 21న ఆరు కుంకీ ఏనుగులను అందించాలని నిర్ణయించుకున్నారు.

# కమ్మ నేతలు కామ్...

విజయవాడ, మే 19

వైసీపీ లో కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలు కామ్ అయిపోయారు. గత ఏడాది కాలం నుంచి వారు వైసీపీలో ఉన్నారా? లేదా? అన్న సంశయం ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది. 2019 ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గం నుంచి నంబూరి శంకరరావు, వినుకొండ నియోజకవర్గం నుంచి బొల్లా బ్రహ్మనాయుడులు ఎన్నికయ్యారు. అలాగే తెనాలి నియోజకవర్గం నుంచి అన్నాబత్తుని శివకుమార్ కూడా వైసీపీ నుంచి 2019 ఎన్నికల్లో గెలిచారు. ఇక దెందలూరు నుంచి అబ్బయ్య చౌదరి, గుడివాడ నుంచి కొడాలి నాని, గన్నవరం నుంచి వల్లభనేని వంశీలు ఎన్నికయ్యారు. గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కమ్మ సామాజికవర్గం నుంచి కొడాలి నానికి మాత్రమే కేబినెట్ లో చోటు దక్కింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత వైసీపీలో ఉన్న కమ్మ సామాజికవర్గం నేతలందరూ మౌనంగానే ఉన్నారు. పల్నాడు జిల్లాలో ఉన్న మర్రి రాజశేఖర్ కూడా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఇక నంబూరి శంకరరావు, బొల్లా బ్రహ్మనాయుడు, అన్నాబత్తుని శివకుమార్ ల అడ్రస్ కూడా దొరకడం లేదు. మైలవరం నుంచి గెలిచిన వసంత కృష్ణ ప్రసాద్ పార్టీ మారి వెళ్లిపోయారు. మిగిలిన వారు పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగానే ఉంటున్నారు. గుంటూరు కార్పొరేషన్ లో వైసీపీ బలం ఉన్నప్పటికీ టీడీపీ మేయర్ పదవిని సొంతం చేసుకుంటున్నా మాజీ ఎమ్మెల్యేలుగా వీరు చేసిన ప్రయత్నాలు శూన్యమనే చెప్పాలి. కనీసం పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలకు కూడా కమ్మ సామాజికవర్గం నేతలు దూరంగా ఉంటున్నారు. దెందులూరు నియోజకవర్గంలోనూ అబ్బయ్య చౌదరి పెద్దగా యాక్టివ్ గా లేరు. అక్కడ చింతమనేని దెబ్బకు బయటకు కూడా రావడం మానుకున్నారు. ఒకరకంగా వీరిని కమ్మ సామాజికవర్గం ప్రజలు వెలివేసినట్లే కనపడుతుంది. వారు నియోజకవర్గంలో తిరగడానికి కూడా ఇష్టడటం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వరసగా పోసాని కృష్ణమురళి, వల్లభనేని వంశీలను అరెస్ట్ చేయడంతో కొంత కమ్మ సామాజికవర్గం నేతలు డైలమాలో పడినట్లే కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం అమరావతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుండటం, తమ వైసీపీ ప్రభుత్వం రాజధానిని పట్టించుకోకపోవడంతో ఆ ఎఫెక్ట్ సొంత సామాజికవర్గం నుంచి పడుతుందని వారు అంచనా వేస్తున్నారు. అందుకే దూరంగా ఉండాలని, నాలుగేళ్లకు ముందే బయటకు వచ్చినా ప్రయోజనం లేదని భావించిన నేతలు తర్వాత చూద్దాంలే అన్న ధోరణలో ఉన్నట్లనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో తాము పోటీ చేసినా వైసీపీ నుంచి గెలవడం కష్టమేనని భావించి కొందరు రాజకీయాలకు కూడా గుడ్ బై చెప్పనున్నారు.

## వినాయక నగర్ లో గుడిసెలు తొలగింపు..ఉద్రిక్తత

మేడ్చల్‌మేడిపల్లి , వినాయక నగర్ సర్వేనెంబర్ 103లో రెండు ఎకరాల 12 గుంటల భూమి లో ఎనుముల రేవంత్ రెడ్డి నగర్ పేరుతో స్థానికులు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి గుడిసెలు వేసారు. ప్రభుత్వ స్థలమంటూ పోలీస్ బందోబస్తు నడుమ రెవెన్యూ అధికారుల కూల్చివేసే ప్రయత్నం చేసారు. వారిని స్థానికులు అడ్డుకున్నారు. గతంలో 1997లో ప్రభుత్వ మాకు పట్టాలు వచ్చిందని స్థానికుల వాదన. ఈ నేపధ్యంలో వినయక నగర్ లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. గతంలో 1997 లో అప్పటి మంత్రి సబీత ఇంద్రా రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 150 మందికి 60 గజాలు చొప్పున పట్టాలు ఇచ్చారు. కానీ అప్పటినుండి ల్యాండ్ పొజిషన్ చూపించలేదని బాధితులు వాపోయారు. లాండ్ కోసం అప్పటి నుండి ఇప్పటి వరకు అధికారులను, నాయకులను కలిశామని హామీలు ఇస్తున్నారు తప్ప తమకు ఎవ్వరు న్యాయం చేయడం లేదని తమకు కేటాయించిన ప్రాంతంలో గుడిసెలు ఏర్పాటు చేసుకున్నామని బాధితులు మొరపెట్టుకున్నారు.తమకు న్యాయం చేసి తమకు పట్టాలు ఇచ్చిన స్థలం తమకే కేటాయించాలని కోరుతున్నారు. కానీ ఈ స్థలంలో కొందరు అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న రెవెన్యూ అధికారులు వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. పట్టాలు ఉన్న తమకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని అన్నారు.

# మద్యం స్కామ్ అరెస్ట్ లు ఎవరు...

నెల్లూరు, మే 19 (న్యూస్ పల్స్)

ఆంధ్రప్రదేశ్ లో మద్యం స్కామ్ కేసు విచారణ వేగం అందుకుంది. ఇప్పటికే ఈ కేసులో ఏడుగురు అరెస్ట్ అయ్యారు. కీలక నిందితులందరినీ అరెస్ట్ చేశారు. 2019 -2024 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ లో మద్యం దుకాణాల నిర్వహణ, డిస్టలరీ నుంచి కొనుగోలు విషయంలో పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వమే లిక్కర్ దుకాణాలను నిర్వహించడంతో పాటు డిజిటల్ పేమెంట్ కు అంగీకరించకపవడంపై కూడా పలు అనుమానాలు తలెత్తాయి. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం స్కామ్ పై స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. దాదాపు పది వేల కోట్ల రూపాయల మేరకు కుంభకోణం జరిగిందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈడీ కూడా ఎంటర్ కావడంతో... దీంతో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా దీనిపై విచారణకు సిద్ధమయ్యారు. మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ అధికారులు కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఇప్పటి వరకూ నాటి ముఖ్యమంత్రి జగన్ కు దగ్గరగా ఉండి, కోటరీలో ప్రధానంగా ఉన్నవారిని కూటమి ప్రభుత్వం తొలుత టార్గెట్ చేసిందన్న ప్రచారం ఊపందుకుంది. విజయసాయిరెడ్డి వైసీపీకి రాజీనామా చేసిన అనంతరం ఆయన ఇచ్చిన ఆధారాల మేరకు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసిన సిట్ అధికారులు తర్వాత వరసగా దిలీప్ ను అరెస్ట్ చేశారు. గోవిందప్ప బాలాజీని మైసూరులో అరెస్ట్ చేసి తీసుకు వచ్చారు. వీరితో పాటు రాజ్ కసిరెడ్డితో సంబంధమున్న మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. తాజాగా మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలను కూడా అరెస్ట్ చేశారు. ఇక ఇదే కేసులో రాజంపేట పార్లమెంటు సభ్యులు మిధున్ రెడ్డి కూడా ఉన్నారు. అయితే సుప్రీంకోర్టు నుంచి ముందస్తు బెయిల్ తెచ్చుకోవడంతో ఆయన అరెస్ట్ ఆగిందంటున్నారు. అయితే మిథున్ రెడ్డిని ఇప్పటికే సిట్ అధికారులు విచారించారు. కానీ కీలకమైన నిందితులు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ను అరెస్ట్ చేయడానికి రంగం సిద్ధమయినట్లు సమాచారం. ఈ కేసులో జగన్ ను ఏ క్షణమైనా అదుపులోకి తీసుకుని విచారణ చేసే అవకాశముందని ప్రచారం ఏపీలో జరుగుతుంది. మద్యం స్కామ్ జగన్ మెడకు చుట్టుకుంటుందని తొలి నుంచి అందరూ భావిస్తుంది. నాడు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసి యాభై మూడు రోజుల పాటు జైల్లో ఉంచిన నేపథ్యంలో ఈ నెలలోనే జగన్ అరెస్ట్ జరిగే అవకాశాలున్నాయంటున్నారు. . ఇప్పటికే గత ఐదేళ్ల పాటు జగన్ తో సన్నిహితంగా ఉన్నవారందరూ ఒక్కొక్కరుగా ఈ కేసులో అరెస్ట్ అవుతున్నారు. వారు కీలకమైన సమాచారం సిట్ అధికారులకు ఇచ్చినట్లు చెబుతున్నారు. అయితే వైసీపీ నేతలు కూడా జగన్ అరెస్ట్ అవుతారని వ్యాఖ్యానిస్తుండటం ఇందుకు అద్దంపడుతుంది. ఎన్నికలకు ముందుగానే అరెస్ట్ చేస్తే సింపతీ అన్నది రాకుండా పోతుందని, చంద్రబాబు నాటి అరెస్ట్ కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే పనిలో కూటమి ప్రభుత్వం ఉందని అంటున్నారు. నిన్న మాజీ మంత్రి పేర్ని నేని, నేడు భూమన కరుణాకర్ రెడ్డి కూడా జగన్ ను అరెస్ట్ చేస్తారని చెప్పడం వెనక అదే కారణమంటున్నారు. అయితే జగన్ కూడా మానసికంగా అరెస్ట్ కు సిద్ధమయ్యారని వైసీపీ నేతలే చెబుతుండటం విశేషం

## రైతుల పక్షాన ప్రశ్నిస్తే విమర్శలు చేయడం సిగ్గుచేటు

,పెద్దపల్లిరైతుల పక్షాన ప్రశ్నించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు

కందుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గానికి చెందిన పలువురు రైతులతో కలిసి శ్రీనివాస్ మాట్లాడుతూ,పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి గళమెత్తారని, రైతుల పక్షాన నిలబడి స్థానిక ఎమ్మెల్యేను, అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించిన ఆయనపై కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను బీజేపీ నాయకులు, రైతులు తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గం లోని పలు ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని,కొనుగోలు చేసిన ధాన్యానికి గ్రేడింగ్ నిర్ణయించ డంలో జాప్యం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల తరపున సమస్యలను బీజేపీ నాయకుడు సురేష్ రెడ్డి ప్రస్తావిస్తే, వాటికి సరైన సమాధానం చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడటం సరికాదన్నారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారు లు ప్రజలకు, రైతులకు జవాబుదారీగా ఉండాలని శ్రీనివాస్ హితవు పలికారు. తమ తప్పులను సరిదిద్దుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. అలా చేయని పక్షంలో సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సురేష్ రెడ్డి ఒక రైతుగా, ప్రజా సేవకుడిగా నిత్యం ప్రజల్లో ఉంటారని, ఆయన రాజకీయ ఎదుగుదల ను జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని శ్రీనివాస్ మండిపడ్డారు. రై తులు ఈ సందర్భంగా తమ ఆవేదన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులపై ఆగ్రహం చెందారు. ఈ సమావేశంలో రైతులు ఆసరి ఎర్రయ్య, గజే భాస్కర్ రెడ్డి, తీగల అశోక్ గౌడ్, కల్వల శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరి సంతోష్, బొడ్డుపల్లి కుమార్, బొడ్డుపల్లి సంపత్, గాజా భాస్కర్ రెడ్డి, ఎర్రయ్య, యాతం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## .తెలుగు రాష్ట్రాలకు శక్తి తుఫాన్ ఎఫెక్ట్

హైదరాబాద్ మే 19 (

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఏపీకి శక్తి తుపాను ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్ వైపు కదులుతోంది. రానున్నరోజుల్లో ఇది తుపానుగా మారి తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. నేటి నుంచి ఒక వారం రోజుల పాటు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. 30-50 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయి

## టీడీపీ మహానాడుకు శరవేగంగా ఏర్పాట్లు

కడప మే 19 (

టీడీపీ మహానాడు కే ఏర్పాట్లు శనవేగంగా కొనసాగుతున్నాయి. మహానాడు ఏర్పాట్లను టీడీపీ నేతలు సమన్వయ కమిటీ పరిశీలించింది. మహానాడు ఏర్పాట్లపై మంత్రులతో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.సమావేశానికి పల్లా శ్రీనివాస్, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమా, జ్యోతుల నెహ్రూ, రామ్ భూపాల్ రెడ్డి, పులివర్తి నాని, రెడ్డెప్పగారి మాధవి, దామచర్ల సత్య, కొమ్మారెడ్డి పట్టాభి, శ్రీనివాస రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ నెల 27, 28, 29న నిర్వహించే మహానాడుపై సమీక్ష జరిపారు. బహిరంగ సభ, ప్రతినిధుల సభ నిర్వహణపై సమీక్షించారుర. సీకేదిన్నె మండలం పబ్బాపురంలో ఈనెల 27, 28, 29 తేదీల్లో మహానాడు జరగనుంది. మొదటి రెండు రోజులు ప్రతినిధుల సభ, మూడోరోజు ఐదు లక్షల మందితో బహిరంగ సభ జరగనుంది.

## నేడు ప్రపంచ తేనెటీగ దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రపంచ తేనెటీగ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 20న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. జీవావరణవ్యవస్థలో తేనెటీగలు, ఇతర పరాగరేణు సంపర్క కారకాల పాత్రను గుర్తుచేసుకోవడంకోసం తేనెటీగల తొలి అధ్యాపకుడిగా, తొలి గ్రంథ రచయితగా పేరొందిన అంథొన్ జంసా గుర్తుగా ఆయన జన్మదినమైన మే 20 రోజున ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1934, మే 20న తేనెటీగల పెంపకంలో నిపుణుడైన అంథొన్ జంసా స్లొవేనియాలో జన్మించాడు. 2017, డిసెంబరులో ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలు, మే 20ను ప్రపంచ తేనెటీగ రోజుగా గుర్తించాలన్న స్లొవేనియా ప్రతిపాదనను ఆమోదించాయి. మానవాళికి ఎంతో మేలు చేసున్న తేనెటీగలను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్న ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. 2018, మే 20న తొలిసారిగా ప్రపంచ తేనెటీగ దినోత్సవం జరుపబడింది. తేనెటీగలు పూవుల్లోఉన్న తీయని మకరందాన్ని గ్రహించి తేనేపట్టులో పొదుపు చేస్తుంది. మానవులు మార్కెట్ లో తేనెనుఅధిక ధరకు అమ్ముతారు. సురక్షిత ఆరోగ్యం కొరకుతేనెను వాడుతారు. తేనెటీగల సంరక్షణ, యాజమాన్యం అనే అంశాలపై సదస్సులు నిర్వహిస్తారు.క్షేత్ర పర్యటనలో భాగంగా తేనెటీగలను పెంచే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు పొలంలో ప్రత్యక్షంగా చూపిస్తారు. తేనె తయారీ విధానం, తేనెలో ఉండే పోషక విలువలు వాటి ఆరోగ్య ప్రాధాన్యత, ప్యాకింగ్ మొదలైనవి నేర్పిస్తారు.

## నేడు ప్రపంచ తూనికలు, కొలతల దినోత్సవం

( పెండ్యాల రావ్ు కువమార్, మంథని )

ప్రపంచ తూనికలు, కొలతల దినోత్సవం ప్రతి ఏట మే 20న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. 1875 సంవత్సరం మే 20న ప్రపంచ తూనికలు, కొలతల శాఖ స్థాపించినందువల్ల ఈ దినోత్సవంను జరుపుకుంటున్నారు.1875, వేం 20న ప్రపంచంలోని 51 దేశాల ప్రతినిధులతో అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో ఒక సమావేశం జరిగింది. దాంతో మే 20వ తేదీని తూనికలు, కొలతల దినోత్సవంగా అమల్లోకి తీసుకొచ్చారు. కొనుగోలుదారులు, వినియోగదారుల రక్షణ కోసం, వారిని మోసాల నుంచి కాపాడేందుకు వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం,వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువు, పొందే సేవలు నాణ్యమైనవేనన్న నమ్మకం కలిగించడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం.

## ఫీజు బకాయిలు చెల్లించాలని బీఆర్ఎస్వీ నిరసన

హైదరాబాద్

పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బి అర్ ఎస్ వి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నాగారం ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత విద్యాశాఖను పూర్తిగా గాలికి వదిలేసింది. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు తమ సమస్యలను చెప్పుకోవడానికి కనీసం విద్యాశాఖ మంత్రి కూడా లేదు అని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డిగ్రీ ,పీజీ, ఇంజనీరింగ్, ప్రొఫెషనల్ కోర్సు విద్యార్థులకు మొత్తం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఫీజు రియంబర్స్మెంట్ రాక ఎంతో మంది విద్యార్థులు డ్రాప్ అవుట్ అయ్యే పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది. ప్రభుత్వం ఫీజు నియంత్రణ పై ఒక కమిటీ వేయాలని అన్నారు. ఫీజు బకాయిలను జూన్ మొదటి వారం లోపు విడుదల చేయకుంటే వేలమంది విద్యార్థులతో సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# దేశంలోనే తొలిసారి ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్, ట్రీ ట్రాన్స్‌లొకేషన్

విజయవాడ మే 19 (

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక గొప్ప నిర్ణయం తీసుకుంది. రాజధాని నిర్మాణంలో దేశంలోనే ఎక్కడా లేని విధంగా తొలిసారి సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాజధాని అమరావతి నిర్మాణంలో ప్రకృతికి ఎలాంటి హాని చేయకూడదని భావించిన చంద్రబాబు సర్కార్.. చెట్లను తొలగించి.. వాటిని మళ్లీ ఇతర ప్రాంతాల్లో నాటుతోంది. దీనివల్ల ప్రకృతికి ఎలాంటి నష్టం జరగదని భావిస్తోంది. అమరావతిని హరిత నగరంగా మార్చడంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం.. అమరావతే రాజధాని అని తేల్చి చెప్పిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని ఇటీవలె ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా వచ్చి మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే శరవేగంగా రాజధాని నిర్మాణాన్ని చేపట్టేందుకు టీడీపీ-జనసేన-బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే అమరావతి రాజధానిని హరిత నగరంగా మార్చేందుకు నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి సర్కార్.. వినూత్న ప్రయత్నం చేస్తోంది. దేశంలోనే తొలిసారి ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్, ట్రీ ట్రాన్స్‌లొకేషన్ పద్దతిని చేపడుతోంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా అమరావతిని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఈ నేపథ్యంలోనే దేశంలోనే తొలిసారిగా భారీ ఎత్తున ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ కార్యక్రమానికి చంద్రబాబు సర్కార్ చర్యలు చేపట్టింది. ఈ ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్రక్రియలో భాగంగా రోడ్ల నిర్మాణాలకు అడ్డుగా ఉన్న వందలాది చెట్లను ఉన్న ప్రాంతం నుంచి తీసి.. సురక్షితంగా మరో చోటుకు తరలించి అక్కడ మళ్లీ నాటుతోంది. దీని వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని భావిస్తోంది.సాధారణంగా రోడ్ల విస్తరణ లేదా మరేదైనా అభివృద్ధి పనులు చేస్తున్నారంటే.. ఆ ప్రాంతంలో ఉన్న చెట్లను నరికివేస్తూ ఉంటారు. అయితే ఇలా భారీ ఎత్తున చేపట్టే అభివృద్ధి పనుల్లో చెట్లను నరికేయడం ద్వారా.. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ క్రమంలోనే పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చేందుకు.. చెట్లను నరికివేయకుండా ట్రీ ట్రాన్స్‌లొకేషన్ పద్ధతి ద్వారా వాటిని సురక్షితంగా తరలించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో భాగంగానే చెట్ల కొమ్మలను కత్తిరించి.. చెట్టు మొదట్లో చుట్టూ తవ్వి కొంతమేర వేళ్లను కత్తిరిస్తారు. ఆ తర్వాత వేరు వ్యవస్థ కుళ్లిపోకుండా దానికి ఫంగల్ ట్రీట్‌మెంట్ కూడా ఇస్తారు. వేరు చుట్టూ ఉన్న మట్టితో సహా చెట్టును క్రేన్ సహాయంతో పైకి లేపి.. చుట్టూ గోనె సంచిని చుడతారు.ఆ తర్వాత.. అక్కడ తీసిన చెట్లను తుళ్లూరు మండలం అనంవరంలోని ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్‌కు తరలిస్తారు. ఆ సెంటర్‌లో పెద్ద ప్లాస్టిక్ సంచుల్లో కోకోపిట్, ఎర్రమట్టి, ఎరువులు కలిపిన మిశ్రమాన్ని నింపి, డ్రిప్ ద్వారా నీటి తడులను ఆ చెట్లకు అందిస్తారు. సాధారణంగా ఈ పద్ధతిలో చెట్లు బతికే అవకాశం 40 శాతం మాత్రమే ఉంటుంది. అయితే ప్రత్యేక చర్యలు చేపట్టడం ద్వారా 85 శాతం వరకు చెట్లను కాపాడే అవకాశాలు ఉంటాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఇలా కొన్నిరోజులు సంరక్షించబడిన వేలాది చెట్లను అమరావతిలోని గ్రీన్ జోన్లలో నాటేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అమరావతిని పచ్చని నగరంగా తీర్చిదిద్దడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం చాటి చెప్పనుందని పేర్కొన్నారు.

# అమెరికాకు మాజీ మంత్రి...

హైదరాబాద్, మే 19 (న్యూస్ పల్స్)

గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న మాజీ మంత్రి కొడాలి నాని.. గత నెలలో బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. అయితే, ఆయన మెరుగైన చికిత్స కోసం అమెరికా వెళ్లనున్నారు. గత నెలలో ముంబైలో ఆయనకు గుండె శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన వైద్యుల సలహా మేరకు అమెరికాలో చికిత్స పొందనున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పార్టీ వర్గాలు తెలిపాయి. త్వరలోనే ఆయన అమెరికాకు బయలుదేరనున్నారు.గుండె సంబంధితన సమస్యతో బాధపడుతోన్న మాజీ మంత్రి, వైఎస్ఆర్సీపీ ముఖ్య నేత కొడాలి నాని త్వరలో అమెరికా వెళ్లనున్నట్టు తెలుస్తోంది. గత నెల మొదటివారంలో కొడాలి నాని గుండెకు ముంబయిలో శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. మెరుగైన చికిత్స కోసం వైద్యుల సలహా మేరకు అమెరికా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కానీ, ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని పార్టీ నేతలు తెలిపారు.సర్జరీ అనంతరం కొడాలి నాని హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి.. ముంబయిలోనే నెల రోజుల పాటు ఉన్నారు. నుంచి ఇటీవల హైదరాబాద్‌కు వచ్చిన తరువాత ఆయన పూర్తిగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ముఖ్యమైన వాళ్లను మాత్రమే కలుస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత జగన్ ఆయనకు ఫోన్ చేసి పరామర్శించారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో ఉన్నారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అమెరికా వెళ్లడానికి సిద్ధమయ్యారు.మార్చిలో అనారోగ్యానికి గురైన ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చేరారు. కొడాలికి ముందు గ్యాస్టిక్ సమస్య అని చెప్పగా.. ఆ తర్వాత గుండెకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నట్టు నిర్ధారించారు. వైద్య పరీక్షల్లో ఆయన గుండెలో మూడు రక్తనాళాలు మూసుకుపోయినట్లు వైద్యులు గుర్తించారు. వెంటనే బైపాస్ సర్జరీ చేయాలని నిర్ణయించారు. దీంతో ఏప్రిల్ 2న ప్రత్యేక విమానంలో కొడాలి నానిని ముంబైకి తరలించారు.ఏప్రిల్ 4న ముంబయిలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో డాక్టర్ రమాకాంత్ పాండే ఆధ్వర్యంలో దాదాపు 8 గంటల పాటు బైపాస్ సర్జరీ జరిగింది. ఆపరేషన్ తర్వాత మూడు రోజుల పాటు ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. కోలుకున్న తర్వాత ఆయన హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. కొడాలి నాని ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పార్టీ నేతలు తెలిపారు.వైద్యుల సూచన మేరకు ఎవరినీ కలవడం లేదు. మెరుగైన చికిత్స కోసం ఆయన అమెరికా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. గతంలోనే ఈ ఆలోచన చేసినప్పటికీ, ఆపరేషన్ తర్వాత కొంతకాలం ఆగి వెళ్లాలని వైద్యులు సూచించారు. అందుకే ఇప్పుడు అమెరికా వెళ్లడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. పార్టీ నేతలు ఆయన ఆరోగ్యం గురించి మాట్లాడుతూ, 'నాని ఆరోగ్యం నిలకడగా ఉంది. ఎలాంటి ఆందోళన అవసరం లేదు" అని స్పష్టం చేశారు అయితే, అమెరికాకు వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందనే అనుమానం ఆయన అభిమానులు వ్యక్తం చేస్తునారు.

# మిర్చి మాటున గంజాయి...

ఒంగోలు, మే 19, (న్యూస్ పల్స్)

ప్రకాశం జిల్లాలో మిర్చి పంటల మాటున గంజాయి సాగు చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. పుల్లలచెరువు మండలం అయ్యవారిపల్లెలో ఓ వ్యక్తి తన మిరప తోటలో గంజాయి సాగు చేస్తున్నాడు. ఈ విషయం తెలిసి పోలీసులు దాడులు చేయగా.. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అయితే అదే గ్రామంలో మరో వ్యక్తి వద్ద కూడా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు త్రిపురాంతకం మండలం మేడిపిలో గంజాయి విక్రయిస్తున్న కొందరిని అరెస్ట్ చేసి 1.5 కిలోలకు పైగా గంజాయి, 2 వాహనాలు, ఫోన్లు పట్టుకున్నారుఅది ఒక మిర్చి తోట. పైకి చూడగానే అలాగే కనిపిస్తుంది. కానీ ఆ మిర్చి తోట లోపలికి వెళ్తేనే అసలు సంగతి తెలుస్తుంది. ఎందుకంటే ఆ మిర్చి తోటను పండించే వ్యక్తి రైతు ముసుగులో ఉన్న ఓ గంజాయి వ్యాపారి. మిర్చి పంటను పండించే నెపంతో.. ఎవరికీ తెలియకుండా చెట్ల మధ్యలో గంజాయి మొక్కలను కూడా పెంచుతున్నాడు. అయితే ఈ విషయం కాస్తా ఎక్సైజ్ పోలీసుల వరకు చేరింది. దీంతో రంగంలోకి దిగిన ఎక్సైజ్ పోలీసులు.. ఆ మిర్చి తోటలో గాలింపు చేపట్టి గంజాయి మొక్కలను గుర్తించారు. గంజాయి సాగు విషయం బయటికి రావడంతో దాన్ని పండిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారుప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలంలోని అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన పోలుబోయిన చిన్న సుబ్బారావు అనే రైతు మిరప తోట పెంచుతున్నాడు. అయితే అందులో ఎవరికీ తెలియకుండా 5 గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. అయితే ఈ గంజాయి సాగు బయటికి రావడానికి మరో సంఘటన జరిగింది. అదే అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన ఈపూరి గురవయ్య అనే వ్యక్తి వద్ద 150 గ్రాముల గంజాయి ఉండగా.. స్వయంగా ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు దాడి చేసి అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని విచారణ జరిపిన ఎక్సైజ్ పోలీసులు.. ఆ గంజాయి ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించగా.. అసలు విషయం చెప్పేశాడు. పోలుబోయిన చిన్న



సుబ్బారావు తన మిరప తోటలో గంజాయి సాగు చేస్తున్నాడని సమాచారం ఇవ్వడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.మరో సంఘటనలో త్రిపురాంతకం మండలం మేడిపి గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న కొందరిని ఎక్సైజ్ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. మలై పోగు సాగర్ బాబు వద్ద నుంచి 450 గ్రాముల గంజాయిని.. మాట చిన్న చంద్రయ్య వద్ద నుంచి 750 గ్రాముల గంజాయిని.. యద్దనపూడి హైజాక్ వద్ద నుంచి 350 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మొత్తం గంజాయి 1.50 కిలోలకు పైగానే ఉంటుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.మరోవైపు.. ఈ గంజాయి దాడుల్లో నిందితులకు చెందిన 2 ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్‌లను కూడా ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒంగోలు, ఎర్రగొండపాలెం ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఈ గంజాయి నిందితులను పట్టుకునేందుకు చేసిన దాడుల్లో పాల్గొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులు వివరించారు. తాజాగా మిర్చి పంటలో గంజాయి సాగు చేస్తున్న నిందితులు దొరకడంతో.. ఎక్సైజ్ శాఖ నిఘా పెంచి.. అన్ని పంటల్లో తనిఖీలు చేయనుంది.

## మూడు రైల్వే స్టేషన్ లు ప్రారంభానికి శ్రీకారం...

వరంగల్, మే 19,

తెలంగాణ రాష్ట్రంలోని మూడు ప్రధాన రైల్వే స్టేషన్లు సరికొత్త రూపు సంతరించుకున్నాయి. హైదరాబాద్‌లోని బేగంపేట, వరంగల్, కరీంనగర్ రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు పూర్తయ్యాయి. ఈ స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 22న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఈ స్టేషన్ల చిత్రాలను సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో పంచుకున్నారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ఏబీఎస్ఎస్) నిధుల ద్వారా చేపట్టిన పనులతో ఈ స్టేషన్లు విమానాశ్రయాల తరహాలో అత్యాధునిక హంగులతో ప్రకాశిస్తున్నాయి. స్టేషన్ల వెలుపలి, లోపలి భాగాలలో ప్రయాణికుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశారుకరీంనగర్ రైల్వే స్టేషన్‌లో దాదాపు రూ. 26.64 కోట్ల వ్యయంతో రెండేళ్ల క్రితం ప్రారంభమైన ఆధునీకరణ పనులు దాదాపుగా పూర్తయ్యాయి. ఈ స్టేషన్‌ను పూర్తిగా మెరుగుపరిచారు. ప్రయాణికులు ఒక ప్లాట్‌ఫారమ్ నుండి మరొక ప్లాట్‌ఫారమ్‌కు వెళ్లేందుకు మెట్లు ఎక్కే శ్రమను తగ్గించేందుకు ఎస్కలేటర్లు, లిఫ్టులు ఏర్పాటు చేశారు. విశాలమైన వేచి ఉండే ప్రాంతాలు, పరిశుభ్రమైన ప్లాట్‌ఫారమ్‌లు, ఆధునిక మరుగుదొడ్లు, మెరుగైన లైటింగ్, టికెట్ కౌంటర్లు, లాకర్ గదులు, తాగునీటి సౌకర్యం, ఏటీఎంలు, డిజిటల్ డిస్‌ప్లేలు, సీసీటీవీ కెమెరాలు వంటి అనేక సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ రైల్వే స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా 102 రైల్వే స్టేషన్లను ఒకేసారి ప్రారంభిస్తారని తెలిపారు. తెలంగాణలో ఎంపికైన మూడు స్టేషన్లలో కరీంనగర్ ఉండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కరీంనగర్ స్టేషన్ అద్భుతంగా మారిందని.. త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను కూడా ఆధునీకరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.తీగలగుట్ట ఆర్వోబీ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. బడ్జెట్ కంటే అదనంగా మరో రూ.2 కోట్లు వెచ్చించి రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నామని, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామని చెప్పారు. అలాగే.. ఉప్పల్ ఆర్వోబీ పనుల్లో జాప్యంపై కాంట్రాక్టర్ మరియు అధికారులను మందలించామని ఆయన పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. ఈ పథకం కింద ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, స్టేషన్లను ఆధునీకరించడం వంటి పనులు చేపడుతున్నారు.ప్రయాణికులకు సౌకర్యవంతమైన వేచి ఉండే ప్రాంతాలు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, ఉచిత వై-ఫై సదుపాయం కల్పించడం. దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేయడం.స్టేషన్లలో ప్రయాణికుల సమాచార వ్యవస్థను మెరుగుపరచడం, పర్యావరణ అనుకూలమైన పద్ధతులను అవలంబించడం, నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేయడం వంటివి వీటిలో భాగంగా ఉంటాయి. తెలంగాణలో అమృత్ భారత్ పథకం కింద ఎంపికైన రైల్వే స్టేషన్లలో ముఖ్యంగా.. సికింద్రాబాద్, బేగంపేట్, కాచిగూడ, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, రామగుండం, నల్గొండ, మిర్యాలగూడ, జనగాం, భువనగిరి, మధిర, యాదాద్రి వంటి స్టేషన్లు ఉన్నాయి. అయితే వీటిలో వరంగల్, కరీంనగర్, బేగంపేట్ రైల్వే స్టేషన్ల పనులు పూర్తయ్యాయి. అమృత్ భారత్ పథకం కింద దేశవ్యాప్తంగా 1309 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయడానికి ఎంపిక చేశారు.

## ఓ అండ్ ఎం పనులపై మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష

అమరావతి

ఓ అండ్ ఎం పనుల పై ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో, మంత్రి నిమ్మల రామానాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, కడా కమిషనర్ రాంసుందర్ రెడ్డి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఈ లు, ఎస్ఈ లు మరియు ఇతర ఉన్నత్తాధికారులు హాజరయ్యారు.

మంత్రి మాట్లాడుతూ వందల,వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువలు, డ్రైన్స్, నిర్మిస్తే గత ప్రభుత్వం మెయింటెన్స్ కూడా లేకుండా గాలికొదిలేసింది. ఇరిగేషన్ పనులు, నిర్వహణ మరియు మరమ్మత్తుల కోసం చంద్రబాబు విడుదల చేసిన రూ.344కోట్లు సద్వినియోగం చేసుకునేలా ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించాం. తూడు, గుర్రపుడెక్క, పూడికతీత వంటి అత్యవసర పనులు కోసం 10లక్షలు దాటితే, కాలయాపన లేకుండా, 7 రోజుల్లోనే పూర్తయ్యేలా, షార్ట్ టెండర్లు పిలవాలని ఆదేశించాం. రూ.10లక్షల లోపు ఉన్న పనులను, సాగు నీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టుకోవచ్చు. గత ప్రభుత్వంలో కనీసం కాలువల్లో తట్ట మట్టి తీయకపోగా, షట్టర్లు,డోర్లు, గేట్లకు మరమ్మత్తులు చేయకపోగా, గ్రీజు కూడా పెట్టలేదు. గత ప్రభుత్వం తప్పిదాలను సరిచేసుకుంటూ, ఇరిగేషన్ రంగాన్ని గాడిలో పెడుతున్నాం. 2025 ఖరీఫ్ ప్రారంభానికి ముందు మే నెలాఖరుకు పూర్తయ్యే లక్ష్యంగా నిర్వహణ మరియు మరమ్మత్తు పనులను చేపట్టాలని అన్నారు. పనులను సకాలంలో పూర్తిచేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరిండెంట్ ఇంజనీర్లు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలని అన్నారు.

## ఇంజనీరింగ్ ఫీజులు పెంచొద్దు

హైదరాబాద్:ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను పెంచొద్దని తెలంగాణ ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్ట రెడ్డి కి ఏబీవీపీ బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా హైదరాబాద్ సిటీ సెక్రటరీ పృథ్వి తేజ రాష్ట్రంలో మూడేళ్లకు ఒకసారి పెరిగే ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను ఇష్టారీతిన పెంచడానికి ప్రతిపాదనలు పంపిన ఎంఈఖీఅ నిర్ణయాన్ని ఎబివిపి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది . కళాశాలలు తప్పుడు అడిట్ లెక్కలు చూపిస్తూ ఫీజులు పెంచుకొని పేద విద్యార్థుల దగ్గర లక్షలకు లక్షలు డబ్బులు వసూలు చేయడానికి సిద్ధం అవుతున్నాయి.

# మెగా డీఎస్సీ వేళ ఏపీపీఎస్సీ కీలక నిర్ణయం..

## పలు ఉద్యోగ నియామక పరీక్షలు వాయిదా!

విజయవాడ, మే 19,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెగా డీఎస్సీ ఆన్‌లైన్ దరఖాస్తులు గత గురువారం అర్ధరాత్రితో ముగిసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3,35,401 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అన్ని పోస్టులకు కలిపి 5,77,417 దరఖాస్తులు వచ్చినట్లు విద్యాశాఖ వెల్లడించింది. అత్యధికంగా దరఖాస్తులు ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి వచ్చాయి. ఈ జిల్లాలో 39,997 మంది దరఖాస్తు చేశారు. ఇక అత్యల్పంగా కడప జిల్లా నుంచి వచ్చాయి. కేవలం 15,812 మంది మాత్రమే ఈ జిల్లాలో దరఖాస్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 7,159 మంది దరఖాస్తు చేసుకున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది.ఇక మెగా డీఎస్సీకి సంబంధించిన రాత పరీక్షలు జూన్ 6 నుంచి జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పలు పరీక్షల తేదీలు వాయిదా పడ్డాయి. జూన్ 6 నుంచి 26 మధ్య వేర్వేరు తేదీల్లో రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు శాఖాపరమైన పరీక్షలు, ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్ల నియామక పరీక్షలు జరగాల్సి ఉన్నాయి. అయితే ఈ పరీక్షలు రాసే వారిలో కూడా కొందరు డీఎస్సీకి సన్నద్ధమవుతున్నారు. అంతేకాకుండా అన్ని పరీక్షల నిర్వహణకు పరీక్షా కేంద్రాల ఎంపిక పరంగానూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వీటన్నింటి దృష్ట్యా ఏపీపీఎస్సీ ఆయా పరీక్షలను వాయిదా వేసింది. తదుపరి తేదీలు త్వరలో ప్రకటిస్తామని ఏపీపీఎస్సీ కార్యదర్శి పి రాజా బాబు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ మెగా డీఎస్సీలో మొత్తం 16,347 పోస్టులు భర్తీ చేయనున్నారు. డీఎస్సీ పరీక్షలకు మే 30 నుంచి హాల్‌టికెట్లను జారీ చేయనుంది. కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ రాత పరీక్షలు జూన్ 6 నుంచి జులై 6 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ త్వరలోనే విడుదలకానుంది.

నాన్ లోకల్ కోటా కింద భారీగా దరఖాస్తులు

ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. 16, 347 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. అయితే.. ఈ పోస్టుల కోసం ఇతర రాష్ట్రాల అభ్యర్థులు కూడా పోటీ పడుతున్నారు. ముఖ్యంగా తెలంగాణ నుంచి వేలాది మంది అప్లై చేసుకున్నారు. నాన్ లోకల్ కోటా కింద వీరు దరఖాస్తు చేసుకున్నారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.టీచర్ జాబ్ సాధించేందుకు.. ఏపీ డీఎస్సీకి తెలంగాణ అభ్యర్థులు కూడా పోటీపడుతున్నారు. కూటమి ప్రభుత్వం 16 వేల 347 పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనికి 3.35 లక్షల మంది అప్లై చేసుకున్నారు. వారిలో ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు 7 వేల 159 మంది ఉన్నారు. ఇందులో తెలంగాణ అభ్యర్థులే దాదాపు 7 వేల వరకు ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ మెగా డీఎస్సీకి సంబంధించి నాన్ లోకల్ కోటా కింద 20 శాతం పోస్టులను కేటాయించారు. వాటికి ఏపీతోపాటు.. ఏ రాష్ట్రం వారైనా పోటీపడవచ్చు. అయితే.. టెన్త్‌లో సెకెండ్ లాంగ్వేజ్ తెలుగు తప్పనిసరిగా ఉండాలి. నాన్ లోకల్ కోటా పోస్టుల కోసం.. ఏపీ సరిహద్దు జిల్లాలైన ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, గద్వాల, నారాయణపేట నుంచి ఎక్కువమంది దరఖాస్తు చేసుకున్నారు.సరిహద్దు జిల్లాలే కాకుండా.. రంగారెడ్డి, వికారాబాద్, ఆదిలాబాద్, సిద్ధిపేట, నిర్మల్, వరంగల్ జిల్లాలకు చెందిన అభ్యర్థులు కూడా అప్లై చేసుకున్నట్టు తెలుస్తోంది. తెలంగాణలో డీఎస్సీలో కొన్ని మార్కుల తేడాతో జాబ్ రానివారు.. ఏపీ డీఎస్సీ కోసం ప్రిపేర్ అవుతున్నారు. ఈ డీఎస్సీ పరీక్షలను జూన్ 6వ తేదీ నుంచి జులై 6వ తేదీ వరకు నెల రోజుల పాటు నిర్వహించనున్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జరగనున్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. మెగా డీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణను అందించడం ద్వారా.. వారి విజయావకాశాలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ శిక్షణలో భాగంగా.. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, సబ్జెక్టు నిపుణులతో తరగతులు నిర్వహిస్తున్నారు. అభ్యర్థులకు స్టడీ మెటీరియల్స్, మాక్ టెస్టులు, ఇతర అవసరమైన వనరులను ఉచితంగా అందిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

## ప్రమాదంలో పాలిటిక్స్....

హైదరాబాద్, మే 19, (న్యూస్ పల్స్)

ప్రమాదం అనేది తెలియకుండానే జరుగుతుంది. కానీ ప్రమాదంలోనూ రాజకీయాన్ని వెతుక్కునే వారు నేతలు. ఏ ప్రభుత్వం ఉన్నా ప్రమాదాలను ఎవరూ ఆపలేరు. పాలకులు ఎన్ని సమీక్షలు నిర్వహించినా, ఎన్ని చర్యలు చేపట్టినా అనుకోకుండా జరిగే ప్రమాదాలను ఆపడం ఎవరి తరమూ కాదు. కానీ మన రాజకీయ నేతలున్నారే.. వారికి పొలిటికల్ ఫుడ్డు కావాలి. ప్రమాదాన్ని ప్రమాదంలా చూడరు. అందులోనూ అధికార పార్టీ తప్పులను వెదికే ప్రయత్నాలు చేస్తుంటారు. వారి హయాంలో జరిగిన ప్రమాదాల సంగతిని మాత్రం గుర్తుకు రావు. ప్రమాద స్థలిని సందర్శించి ప్రభుత్వ వైఫల్యం అంటూ గొంతెత్తి అరవడం రాజకీయ నేతలకు ఒక ఫ్యాషన్ గా మారింది. ప్రమాదం జరిగినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు బాధితులకు అండగా నిలవాలి. అవసరమైతే వారి పార్టీ నుంచి సాయాన్ని అందించాలి. అంతే తప్పించి ప్రమాద ఘటనను ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్ పాతబస్తీలో అగ్ని ప్రమాదం జరిగి దాదాపు పదిహేడు మంది నాలుగు కుటుంబాలకు చెందిన వారు మరణించారు. ఉమ్మడి కుటుంబం. వీరు వ్యాపారులుగా వచ్చి ఇక్కడ స్థిరపడి జీవనం సాగిస్తున్నారు. ప్రమాదం జరిగి బాధితులు ఒకవైపు రోదిస్తుంటే అది ప్రభుత్వ వైఫల్యమేనని అంటూ రాజకీయ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ఎందుకంటే ప్రభుత్వం కావాలని ఆ ప్రమాదం చేసినట్లే మాట్లాడటం విచిత్రంగా ఉంది. హైదరాబాద్ పాతబస్తీలో ఘటన జరిగినను సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా ఒకరకంగా రాజకీయంగా వ్యాఖ్యానించడం ఆశ్చర్యం కలిగించింది. కిషన్ రెడ్డి సాధారణంగా ఎప్పుడూ నోరు జారరు. చాలా ఆచితూచి మాట్లాడతారు. అలాంటి కిషన్ రెడ్డి సహాయ కార్యక్రమాలను అందించడంలో అగ్నిమాపక సిబ్బంది వెంటనే రాలేదన్నారు. అలాగే వారు వచ్చినా నీరు కూడా లేవని, ఆక్సిజన్ కొరత కూడా అగ్నిమాపక సిబ్బంది వద్ద లేవంటూ కిషన్ రెడ్డి అనడం కొంత ఇబ్బందికరంగా అనిపించింది. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అనొచ్చు.అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని కోరవచ్చు. అంతేకాని ప్రభుత్వ సంస్థల ఆలస్యమే ప్రమాద తీవ్రతకు కారణమని అనడం సరికాదంటున్నారు. ఇక నిత్యం ప్రభుత్వంపై ఒంటికాలు మీద లేచే బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఒక అడుగు ముందుకేసి ఈ ప్రమాదానికి బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రభుత్వం అగ్నిప్రమాద శాఖపై సమీక్షచేయకపోవడం, ప్రభుత్వం అలసత్వమే ఇన్నిప్రాణాలు పోవడానికి కారణమని అంటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వరసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయన్న హరీశ్ రావుకు తమ ప్రభుత్వం అధికారంలో ఉండగా జరిగిన ప్రమాదాల గురించి మర్చిపోయినట్లుంది. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఇరవై ఐదు లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో అనేక చోట్ల అగ్నిప్రమాదాలు జరిగి పదులసంఖ్యలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలోనూ మరణించారు. కానీ నాటి ప్రమాదాలను మర్చిపోయి నేడు ప్రభుత్వవైఫల్యమంటూ నిందించడం ఎంత వరకూ సబబని ప్రశ్నిస్తున్నారు.మరో వైపు కాంగ్రెస్ మాత్రం ప్రమాదంపై రాజకీయాలు చేయవద్దని కోరుతుంది.

## షాద్ నగర్ మున్సిపాలిటీ లో 3,4,19, 20,21 వార్డులలో ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన

షాద్ నగ

. పేద ప్రజల గూడు కోసం గొప్పలు చెప్పి ఏది మిగిల్చకుండా గత పాలకులు అన్యాయం చేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కంకణబద్ధులై ఉన్నామని అందులో భాగంగానే నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలోగల 3, 4, 19, 20, 21 వార్డులలో మున్సిపల్ కమిషనర్ సునీత మరియు స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో అనేకమంది లబ్ధిదారుల ఇళ్ల స్థలాల వద్దకు వెళ్లి భూమి పూజ నిర్వహించారు. పలుగు పారా పట్టిమట్టిని తీశారు. అనంతరం ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ..గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు పేదల గుడు కోసం ఎన్నో గొప్పలు చెప్పి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నియోజకవర్గంలో ఇవ్వలేదని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేరిచేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికి 3500 ఇల్లు ప్రభుత్వం కేటాయిస్తుందని ఆయా గ్రామాల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ గృహాల శంకుస్థాపనకు శ్రీకారం చుట్టమన్నారు. ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవడానికి తాము ముందుకు వస్తున్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద రైతు కుటుంబం నుండి వచ్చారని నిరుపేదల బడుగు బలహీన వర్గాల సబ్బండ వర్గాల కష్టనష్టాలు తెలిసిన ఒక సామాన్య వ్యక్తిగా వారు కలలుగన్న కలల సౌధం ఇందిరమ్మ గృహం అని భావించినిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేశారని గుర్తు చేశారు. తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పచేసి ఆగం చేశారని ఘాటుగా విమర్శించారు. అప్పులను అధిగమించి కష్టనష్టాలను ఓర్చుకొని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే కోలుకొని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ఓర్చుకొని ముందుకు సాగుతుంటే కొందరు అవాకులు చావాకులు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు ఎన్నో గొప్పలు చెప్పి గూడు లేకుండా పేదలకు గూడు మిగిల్చారని విమర్శించారు. గత పది ఏళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా పేదలకు పంచలేదని అన్నారు. నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు కిటికీలు, తలుపులు లేవని విద్యుత్ సౌకర్యం మంచినీటి సౌకర్యం కూడా లేదని అన్ని అసంపూర్తిగా చేసి పోయారని పేదలకు 10 ఏళ్ల నుండి గొప్పలు చెప్పుకొని కేవలం వారిని ఓటు బ్యాంకుగా మార్చుకున్నారే తప్ప వారికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.

## బీజేపీకి దగ్గర అయ్యేపనిలో జగన్

గుంటూరు, మే 19

వై నాట్ 175 అన్న భారీ ధీమాతో బరిలోకి దిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. కనీసం ప్రతిపక్ష హోదా రాలేదు. కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. భారీ విజయాన్ని ఊహించుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మైండ్ బ్లాక్ అయ్యింది. ఓటమి తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు నైరాశ్యంలోకి వెళ్లిపోయారు. ఓటమి నుంచి బయటపడలేక పోతున్నారు. ఈ క్రమంలో అధినేత వైఫల్యాలను, నిర్ణయాలను సైతం తప్పుపడుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో పరాజయంపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఒకరు చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ తప్పు చేసి ఉండకపోతే ఈరోజు అధికారంలో కొనసాగే వాళ్లమని చెప్పుకొచ్చారు. ఇదే విషయం అధినేత జగన్మోహన్ రెడ్డికి సైతం చెబుతాం అంటున్నారు.వైసీపీ ఆవిర్భావం నుంచి పనిచేసిన చాలామంది నేతలు సైలెంట్ అయిపోయారు. అటువంటి నేతల్లో మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఒకరు. ఆయన మీడియా ముందుకు వచ్చి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజెపితో కలిసి వెళ్లకుండా తప్పు చేసినట్లు చెప్పుకొచ్చారు. బిజెపితో ఎందుకు వెళ్ళకూడదు అని ఆయన ప్రశ్నించారు. ఇదే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి దృష్టికి త్వరలో తీసుకెళ్తామన్నారు. బిజెపితో కలిసి ముందుకెళ్లకుండా తాము చేసింది తప్పేనన్నారు. గత ఐదేళ్లుగా పాము రాజకీయంగా సహకరించిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. రాజ్యసభలో అన్ని బిల్లులకు ఆమోదం తెలిపిన విషయాన్ని ప్రస్తావించారు. అటువంటి వారితో స్నేహం చేయవచ్చని కూడా చెప్పుకున్నారు ప్రసన్నకుమార్ రెడ్డి. చంద్రబాబుపై కేంద్ర పెద్దలకు నమ్మకం లేదని కూడా తేల్చేశారు.అయితే బిజెపి విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టాండ్ మారడానికి రకరకాల కారణాలు ఉన్నాయి. ప్రస్తుతం మద్యం కుంభకోణంలో కీలక అరెస్టులు జరుగుతున్నాయి. తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దాదాపు 3500 కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగిందన్నది ప్రధాన ఆరోపణ. దీని నుంచి



బయటపడేందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజెపి జపం అందుకుందన్న అనుమానాలు ఉన్నాయి. మరోవైపు రాజకీయంగా తెలుగుదేశం పార్టీ స్ట్రాంగ్ అవుతోంది. కేంద్రంలో టిడిపికి ఎనలేని ప్రాధాన్యం దక్కుతోంది. దానికి చెక్ చెప్పాలంటే టిడిపికి ప్రత్యామ్నాయంగా తాము రెడీగా ఉన్నామన్న సంకేతాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పంపించినట్లు తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కాకపోయినా భవిష్యత్తులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజెపి కోసం ఎదురు చూస్తూనే ఉంటుందని ఒక సంకేతం పంపించారు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి. అయితే ఇదంతా స్క్రిప్ట్ ప్రకారం ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడారని ప్రచారం జరుగుతోంది.ఇటీవల జరిగిన జాతీయ పరిణామాల దృష్ట్యా మోదీ వేవ్ పెరిగింది. పాకిస్తాన్తో భారత్ యుద్ధం నేపథ్యంలో.. మోదీ నాయకత్వంపై దేశ ప్రజలు అత్యంత విశ్వాసంతో ఉన్నారు. మోడీకి వ్యతిరేకంగా జాతీయస్థాయిలో ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాధించలేదు. కాంగ్రెస్ పార్టీ సైతం బలం పెంచుకునే పరిస్థితిలో లేదు. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన స్టాండ్ మార్చుకున్నట్లు తెలుస్తోంది. మోడీ తప్పించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బతికించే వారు లేరని ఆ పార్టీ నాయకత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు స్పష్టం అవుతోంది. ఇప్పటికిప్పుడు స్నేహం కుదరకపోయినా.. భవిష్యత్తులో మాత్రం తాము ఒకరు ఉన్నామని చెప్పేందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ కొత్త ఎత్తుగడ వేసింది అన్న అనుమానాలు ఉన్నాయి. మరి అందులో ఎంత నిజం ఉందో చూడాలి. =

## ఆరంగర్ దగ్గర ట్రాఫిక్ మళ్లింపులు

రంగారెడ్డిరాజేంద్రనగర్ సర్కిల్ ఆరంగర్ వద్ద రైల్వే వంతెన కింద దుర్గా నగర్ నుండి ఆరంఘర్ వైపు వెళ్లే దారిలో సిసి రోడ్డు నిర్మాణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి... దీని కారణంగా ఎల్బీనగర్ నుంచి మెహదీపట్నం వెళ్లే దారిలో ప్రధానంగా దుర్గా నగర్ నుండి ఆరాంఘర్ వైపు వచ్చే వన్ వే ట్రాఫిక్ ను 15 రోజులపాటు కాటేదాన్ ఓల్డ్ కర్నూల్ రోడ్డు, కాలేజీ గేట్ మీదుగా ద్వారా ట్రాఫిక్ మళ్ళించారు..

సాధారణ ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకొని ట్రాఫిక్ సజావుగా సాగేలా ట్రాఫిక్ పోలీసులతో సహకరించాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ తెలిపారు...

## మేడ్చల్ లో దారుణ హత్య ఐదు రోజులలో రెండవ దారుణం

మేడ్చల్మేడ్చల్ పట్టణంలో ఐదు రోజులు గడవకు ముందే మరో దారుణ హత్య జరిగింది. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్న మోతిలాల్ (45)ను తన మేనత్త కొడుకు అయిన శంకర్ (35) సోమవారం ఉదయం కత్తితో దారుణంగా పొడిచి చంపాడు. ఆదివారం రాత్రి శంకర్ మద్యం తాగి వచ్చి తాము నివాసం ఉండే సరస్వతి నగర్ పక్కనే ఉన్న రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ మీద పడుకుంటే రైలు కింద పడి చనిపోతావని మోతిలాల్ హెచ్చరిస్తూ తన గృహానికి తెచ్చి విడిచిపెట్టాడు. ఈ విషయమై వారి మధ్య వాగ్వాదం జరిగింది. సోమవారం ఉదయం పని మీద బయటకు వచ్చిన మోతిలాల్ ను తిడుతూ వెనుక నుంచి వచ్చిన శంకర్ నడిరోడ్డు పైన పొడిచి చంపాడు. వెంటనే అక్కడి నుంచి పారిపోయాడు. ఘటనా సటానికి చేరుకున్న సీఐ సత్యనారాయణ, పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## డ్రైవింగ్ నేర్చుకుంటూ కారు ఢీ చిన్నారి మృతి

సంగారెడ్డిఅమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధి నర్రిగూడెం గ్రామంలో విషాదం నెలకొంది. నర్రిగూడెం గ్రామం ఒక మైదానంలో భర్త భార్యకు డ్రైవింగ్ నేర్పుతున్న క్రమంలో కారు అదుపుతప్పి అక్కడే ఆడుకుంటున్న ఇద్దరు పిల్లలను కారు ఢీ కొట్టింది. ఘటనలో మణి వర్మ అక్కడి కక్కడే మృతి చెందాడు.

# బెంగళూరు లాయర్లతో జగన్ వరుస మీటింగ్స్

అనంతపురం, మే 19,

వచ్చే నాలుగేళ్ల తర్వాత మన ప్రభుత్వమే వస్తుందని జగన్మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వచ్చే నాలుగేళ్ల తర్వాత పరిస్థితి ఏమో కానీ.. ఇప్పుడు మాత్రం పార్టీ పరిస్థితి తీవ్ర సంకట స్థితిలో పడిపోయింది. ముఖ్యంగా మద్యం కుంభకోణం పార్టీ మొత్తాన్ని చుట్టేస్తుంది.వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నారా? వరుస అరెస్టులతో కలవరపాడుకు గురవుతున్నారా? బెంగళూరులో న్యాయ నిపుణులతో సమావేశం అవుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ప్రధాన నేతలంతా అరెస్టులు అవుతున్నారు. సీనియర్ నేతలు సైడ్ అయిపోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏం చేయాలో తెలియక జగన్మోహన్ రెడ్డి సతమతమవుతున్నట్లు తెలుస్తోంది. వచ్చే నాలుగేళ్ల తర్వాత మన ప్రభుత్వమే వస్తుందని జగన్మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వచ్చే నాలుగేళ్ల తర్వాత పరిస్థితి ఏమో కానీ.. ఇప్పుడు మాత్రం పార్టీ పరిస్థితి తీవ్ర సంకట స్థితిలో పడిపోయింది. ముఖ్యంగా మద్యం కుంభకోణం పార్టీ మొత్తాన్ని చుట్టేస్తుంది.అయితే పార్టీకి ఈ పరిస్థితి వస్తుందని ముందే తెలుసు అని జగన్మోహన్ రెడ్డిచాలా సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు ఆయన ఊహించని విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల పై ఫోకస్ పెడుతోంది కూటమి. ముఖ్యంగా అప్పటి అధికారులను సైతం వదలడం లేదు. అధికారులే సూత్రధారులు కావడంతో జగన్మోహన్ రెడ్డి కలవర పడుతున్నారు. రాజకీయ నేతల వద్ద ఏ సమాచారం ఉండదు. వారి నుంచి సేకరించినా ఏం జరగదు. కానీ అప్పటి ప్రభుత్వంలో కీలకంగా ఉన్న అధికారుల వాంగ్మూలం చాలా ఇబ్బందుల్లో పెడుతుంది. జగన్మోహన్ రెడ్డికి అది తెలియంది కాదు. మద్యం కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలంతా కటకటాల పాలయ్యారు. తాజాగా ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి సైతం జైలుకు వెళ్లారు.అయితే జైలు పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఎవరు తాడేపల్లి ప్యాలెస్ వైపు చూడడం లేదు. ఒకరిద్దరు నాయకులు వస్తున్నా వారు తమకెందుకులే అన్నట్టు ఇన్వాల్వ్ కావడం లేదు. ముఖ్యంగా రాయలసీమలోని జగన్మోహన్ రెడ్డి సన్నిహితులు, సొంత సామాజిక వర్గ నేతలు మాత్రమే ఆయన వెంట ఉన్నారు. అంతెందుకు తాజా మాజీ మంత్రులు కూడా జగన్మోహన్ రెడ్డి ముఖం చూడడం లేదు. ప్రస్తుతానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుదాం. అలాగని యాక్టివ్ గా ఉండొద్దు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఒక నిర్ణయం తీసుకుందాం. అన్న నిర్ణయానికి వచ్చారు చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. అయితే పార్టీలో ఈ పరిస్థితి చూస్తున్న జగన్మోహన్ రెడ్డి కలవరపాటుకు గురవుతున్నారు. ఇబ్బంది ఉంటుందని గుర్తించామని.. కానీ అంచనాలకు మించి ఇబ్బందులు ఉన్నాయని చెబుతున్నారు జగన్మోహన్ రెడ్డి.ప్రస్తుతం బెంగళూరులోనేఎక్కువగా గడుపుతున్నారు జగన్మోహన్ రెడ్డి. అక్కడే పార్టీ ముఖ్య నేతలతో పాటు న్యాయవాదులతో భేటీ అవుతున్నారు. కేసులకు గురవుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను బయటకు ఎలా తెచ్చేది అన్న వ్యూహరచన చేస్తున్నారు. మరోవైపు మద్యం కుంభకోణం లో నిందితులంతా జైల్లోనే ఉన్నారు. అందులో ఏ ఒక్కరు అప్రూవర్ గా మారిన ఇబ్బందులు వస్తాయని తెలుసు. అందుకే ముందు జాగ్రత్త చర్యగా న్యాయ నిపుణులతో వరుసగా భేటీలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.

## హైదర్ నగర్ లో హైడ్రా కూల్చివేతలు

హైదరాబాద్

సోమవారం ఉదయం కూకట్ పల్లి హైదర్ నగర్ వద్ద హైడ్రా కూల్చేవేతలు జరిగాయి. ఈ నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు. సర్వేనెంబర్ 145/3 లో అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్లు ,బారికేడ్లు తొలగించారు. అధికారులు, పోలీసులు మీడియాను అనుమతించలేదు

## నైరుతి రుతుపవనాల ప్రభావం

హైదరాబాద్దేశవ్యప్తంగా నైరుతి రుతుపవనాల ప్రభావం కనిపించింది. ఈశాన్య రాష్ట్రాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం వుందని ఐఎండి ప్రకటించింది. కేరళ, కర్నాటక, గోవా, మహారాష్ట్రలో భారీ వర్షాలు, మిళనాడు, పుదుచ్చేరి, ఏపీ, తెలంగాణకు వర్ష సూచన, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, యూపీలో ధూళి తుఫాన్లు వుంటాయిని ఐఎండి తెలిపింది.మరోవైపు, నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. అంచనా వేసిన సమయానికంటే ముందుగానే కేరళను తాకే అవకాశం వుంది. అండమాన్ నికోబార్ దీవుల్లో నైరుతి రుతుపవనాలు వస్తరించాయి. ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి నైరుతి రుతుపవనాల తాకిడి వుండే ఆవకాశం వుంది.

==============================

# దర్శనం కోసం మహబూబ్‌నగర్ భక్తుల న్యాయపోరాటం? వినియోగదారుల కమిషన్ తీర్పుతో దిగొచ్చిన టీటీడీ

మహబూబ్ నగర్, మే 19,

కోవిడ్ కారణంగా శ్రీవారి సేవల్లో పాల్గొన లేకపోయిన భక్తులకు వినియోగదారుల కమిషన్ తీర్పుతో న్యాయం జరిగింది. మేల్‌చాట్ వస్త్ర సేవకు బదులు బ్రేక్ దర్శనంలో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తామన్న టీటీడీపై భక్తులు న్యాయపోరాటం చేశారు. చివరకు కమిషన్ హెచ్చరికతో తప్పు దిద్దుకున్నారు. తిరుమల శ్రీవారి సన్నిధిలో నిర్వహించే తిరుప్పావడ, మేల్‌ఛాట్ వస్త్ర సేవల్లో పాల్గొనడానికి తీవ్రమైన పోటీ ఉంటుంది. ఈ క్రమంలో 2021లో సేవల్లో పాల్గొనేందుకు 2008లో ఓ భక్తుడు దరఖాస్తు చేసుకున్నాడు. టీటీడీ లక్కీ డ్రాలో అతనికి అవకాశం దక్కింది. కోవిడ్ కారణంగా తిరుమలలో సేవల్ని రద్దు చేయడంతో ఆ భక్తుడికి మేల్‌ఛాట్ వస్త్ర సేవల్లో పాల్గొనే అవకాశం దక్కలేదు. కోవిడ్ ఆంక్షల కారణంగా ఆర్జిత సేవల్ని రద్దు చేయడంతో ఆ తర్వాతి కాలంలో తిరుప్పావడం, మేల్‌ఛాట్ సేవల్లో పాల్గొనేందుకు అనుమతించలేమని టీటీడీ తేల్చేసింది. టీటీడీ తీరుపై మహబూబ్‌నగర్‌కు చెందిన భక్తుడు విని యోగదారుల కమిషన్‌ను ఆశ్రయించి విజయం సాధిం చారు. తెలంగాణలోని మహబూబ్‌నగర్‌కు చెందిన వ్యాపారవేత్త శెట్టి చంద్రశేఖర్ దంపతులతో పాటు, వారి కుమా రుడు, కోడలు తిరుమల శ్రీవారికి ప్రతి గురువారం నిర్వహించే తిరుప్పావడ, శుక్రవారం నిర్వహించే మేల్ చాట్ వస్త్ర సేవల్లో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకున్నారు. 2008 నవంబరు 26న రూ.21,250తో టీటీడీ పేరిట డీడీ తీసి లేఖతో సహా తిరుమల పేష్కార్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. స్లాట్ బుకింగ్ ప్రకారం 2021 సెప్టెంబరు 10న సేవల్లో పాల్గొనేందుకు వారికి సేవల్ని కేటాయించారు. 2021లో వారికి కేటాయించిన స్లాట్ బుకింగ్ కోవిడ్ కారణంగా రద్దు చేశామని, దాని స్థానంలో వారికి బ్రేక్ దర్శనానికి అవకాశం కల్పిస్తామని టీటీడీ అధికారులు తెలిపారు. తిరుప్పావడ, మేల్‌చాట్ వస్త్ర సేవల కోసం దాదాపు 12ఏళ్లు ఎదురు చూశామని టీటీడీ ప్రతిపాదన సహేతుకంగా లేదంటూ చంద్రశేఖర్ మహబూబ్ నగర్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. భక్తుల దరఖాస్తు మేరకు శ్రీవారి సేవల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని, అలా కాకుంటే రెండు జంటలకు రూ.10 లక్షల చొప్పున చెల్లించాలని కమిషన్ న్యాయమూర్తి ఎం. అనూరాధ 2024 మే 8న తీర్పునిచ్చారు. జిల్లా కమిషన్ తీర్పును టీటీడీ సవాల్ చేసింది. రాష్ట్ర వినియోగ దారుల కమిషన్‌ను ఆశ్రయించడంతో వివాదాన్ని జిల్లా కమిషన్‌లోనే తేల్చుకోవాలని సూచించింది. మే 15న జరిగిన విచారణలో గతంలో ఇచ్చిన తీర్పునకు కట్టుబడి ఉంటారో, తీర్పులో 50% డిపాజిట్ చేస్తారో తేల్చుకోవాలని న్యాయమూర్తి ఆదేశించారు. కమిషన్ ఆదేశాలతో చంద్రశేఖర్ దంపతులతో పాటు అతని కొడుకు, కోడలికి ఆగస్టు 14, 15 తేదీల్లో శ్రీవారి సేవల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తూ టికెట్లను పంపారు.

# మహిళ హత్య కేసులో నిందితుడు అరెస్టు

మేడ్చల్

ఓ మహిళా హత్య కేసును మేడ్చల్ పోలీసులు 72 గంటల్లోనే చేధించారు. ఈ నెల 16న మేడ్చల్ మున్సిపల్ అత్వెల్లి గ్రామంలో జరిగిన మహిళ హత్య కేసుపై మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.

దాసరి లక్ష్మి (50) అనే మహిళ ను దిల్ సుఖ్ నగర్ కు చెందిన నిందితుడు కటికే రాకేష్ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. వంటరిగా ఉంటున్న మృతురాలు రాకేష్ ను చూసి ఈ నెల 15న కిష్టాపూర్ లోని ఓ వైన్స్ షాప్ వద్ద గల తన కార్యాలయంలో ఆహ్వానించి సహాయం చేసిందని తెలిపారు. మృతురాలు నగలు ధరించి ఉండడాన్ని గమనించిన రాకేష్ నగలు దోచుకోవాలని పథకం పన్నాడు. మృతి రాలితో కలిసి రాకేష్ కల్లు తాగాడు అనంతరం అత్వెల్లి లోని మృతురాలు అద్దె తీసుకున్న గదిలో మృతురాలిని రాకేష్ మరింత కల్లు తాగమని బలవంతం చేశాడు. మృతురాలు నిద్రలోకి జారుకోగానే ఆమె నగలు దోచుకోవడానికి యత్నించాడని ఆమె ప్రతిఘటించడంతో వంట చేసే కత్తితో ఆమె గొంతు హత్య చేశాడు. ఆమె వద్ద ఉన్న నాగలకోసం మృతురాలి నాగలకోసం ముక్కు, చెవులులను కోసి శరీరాన్ని చిద్రం చేశాడు. అనంతరం మృతదేహానికి నిపంటించి ఆభరణాలతో పరారయ్యాడు. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరాల ద్వారా నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడి నుండి సుమారు 53 వేల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శంకర్ రెడ్డి, సిఐ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సంజీవరెడ్డి వర్గం దాడి చేసింది

హైదరాబాద్

తనపై చేసిన ఆరోపణలను ఖండించేందుకు ప్రెస్ మీట్ పెడితే ఐఎన్టీయూసీ సంజీవరెడ్డి వర్గం సభ్యులు తనపై దాడి చేశారని ఐఎన్టీయూసీ(ఆర్) జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా తాను వ్యవహరిస్తుంటే , సంజీవరెడ్డి వర్గం మాత్రం ఆటవికంగా దాడులు పాల్పడుతున్నారని తెలిపారు. ఐఎన్టీయూసీ పేరుపై అనేక సంఘాలు ఉన్నాయని... 2010 నుండి ఐఎన్టీయూసీ(ఆర్) ఏర్పడిందని పేర్కొన్నారు. సమస్యలను చెప్పుకునేందుకు ప్రెస్ క్లబ్ కు వస్తే ఇలా దాడులు చేయడం సరికాదన్నారు. దాడికి పాల్పడిన సంజీవరెడ్డి వర్గం పై అబిడ్స్ పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు అంబటి కృష్ణమూర్తి తెలిపారు.

==========================

# నక్సల్స్ మూలాలపై దెబ్బ..

## మావోయిస్టుల రిక్రూట్‌మెంట్, సమాచారం, రవాణా, వనరులపై వేటు

## 10 ఏళ్లలో తగ్గిన నక్సలిజం

## నక్సల్స్ స్థావరాల్లో కేంద్ర బలగాల పాగా

## ప్రజలపై ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం

## 126 నుంచి 6 జిల్లాలకు పరిమితమైన నక్సలిజం

## నక్సల్స్ హింస 81శాతం తగ్గు ముఖం

గడిచిన పదేళ్లలో దేశంలో నక్సలిజం చాలా వరకు తగ్గిపోయిందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజాన్ని తుడిచిపెట్టాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు గుర్తుచేసింది. 'నేషనల్ పాలసీ అండ్ యాక్షన్ ప్లాన్' పేరుతో ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలతో నక్సల్స్ హింస 81?మేర తగ్గడమే కాకుండా.. మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య 126 నుంచి 6కు చేరినట్లు వెల్లడించింది. ఒకప్పుడు మావోయిస్టులకు కంచుకోటలుగా ఉన్న ప్రాంతాల్లో కేంద్ర బలగాలు క్యాంపులను ఏర్పాటు చేశాయని, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో చిన్నారులకు విద్య, యువతకు వృత్తి నైపుణ్యతలో శిక్షణ, రోడ్ల నిర్మాణం, 4జీ నెట్‌వర్క్‌తో సెల్‌ఫోన్ సౌకర్యం, పోలీస్‌స్టేషన్ల ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

గత నెల 21నుంచి ఈ నెల 11వరకు తెలంగాణ–ఛత్తీస్‌గఢ్–మహారాష్ట్ర సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో చేపట్టిన ఆపరేషన్‌లో 16మంది మహిళా నక్సల్స్ సహా.. 31 మంది మావోయిస్టులు హతమయ్యారని, ఆ ప్రాంతంలో కేంద్ర బలగాలు క్యాంపులను ఏర్పాటు చేసినట్లు వివరించింది. అదే సమయంలో మావోయిస్టుల రిక్రూట్‌మెంట్లు, కమ్యూనికేషన్, రవాణా, వనరులపై దెబ్బ కొట్టినట్లు పేర్కొంది. ఆయా వివరాలను 'బ్రేకింగ్ రెడ్ గ్రిప్'పేరుతో శనివారం ఓ నివేదికను విడుదల చేసింది.

అందులోని కీలకాంశాలు..

2014లో 126 జిల్లాలు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా ఉండగా.. వాటి సంఖ్య 2018లో 90కి, 2021లో 70కి, 2024లో 38కి.. ప్రస్తుతం 12కి తగ్గింది. ఈ 12 జిల్లాల్లో ఆరింటిలో మాత్రం మావోయిజం తీవ్రంగా ఉంది. అవి.. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకేర్, నారాయణపూర్, సుకుమా, ఝార్ఖండ్‌లోని వెస్ట్ సింగ్‌భూమ్, మహారాష్ట్రలోని గడ్చిరోలి

గడిచిన పదేళ్లలో 8 వేల మంది

మావోయిస్టులు హింసా మార్గాన్ని విడిచిపెట్టారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం 18 వేల చ.కి.మీ. నుంచి 4,200 చ.కి.మీ.కు తగ్గింది. 2010–24 మధ్య నక్సల్స్ హింస 81?, నక్సల్స్ హింసలో మరణాలు 85?మేర తగ్గాయి

2014లో 330 పోలీ?సస్టేషన్ల పరిధిలో మావోయిస్టుల హింసపై కేసులు నమోదవ్వగా.. 2024లో ఆ సంఖ్య 104కు తగ్గింది. 2004–14 మధ్యకాలంలో 16,463 మావోయిస్టుల

హింస సంఘటనలు నమోదవ్వగా.. 2014–24 మధ్యకాలంలో 53? మేర తగ్గి.. 7,744కు చేరుకున్నాయి. మావోయిస్టుల కాల్పులు, మందుపాతరల కారణంగా 2004–14లో భద్రతాబలగాలకు చెందిన

1,851 మంది మరణించగా.. 2014–24లో ఆ సంఖ్య 509కి చేరింది.

నక్సల్స్ ప్రాంతాల్లో చేపట్టిన పథకాలు

భద్రత ఖర్చుల(ఎ?సఆర్ఈ) పథకం ద్వారా రూ.3,260 కోట్ల ఖర్చు

ప్రత్యేక కేంద్ర

సహాయం(ఎ?ససీఏ)కు రూ.3,563 కోట్ల కేటాయింపు

ప్రత్యేక మౌలిక వసతుల(ఎ?సఐఎస్) పథకం ద్వారా రూ.1741 కోట్లతో 221 పటిష్ఠ పోలీసు స్టేషన్ల నిర్మాణం. గడిచిన 10 ఏళ్లలో మొత్తం 612 పోలీ?సస్టేషన్ల ఏర్పాటు. అంతకు ముందు వీటి సంఖ్య 59

నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 17,589 కి.మీ.రహదారుల నిర్మాణం లక్ష్యంలో.. 14,618 కి.మీ. పూర్తి

4జీ సేవల కోసం 10,505 సెల్ టవర్ల ఏర్పాటు లక్ష్యంలో..

7,768 పూర్తి

35 జిల్లాల్లో 1,007 బ్యాంకులు, 937 ఏటీఎంలు, 5,731 పోస్టాఫీసుల ఏర్పాటు. ఈ జిల్లాల్లో 178 ఏకలవ్య మోడల్ స్కూళు,, 48 ఐటీఐలు, 61 నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు

ఆదివాసీ యువతకు ప్రత్యేక శిక్షణనివ్వడం ద్వారా.. 1,143 మంది భద్రతా బలగాల్లో నియమితులయ్యారు

మావోయిస్టు ప్రాంతాల్లో 302 క్యాంపుల ఏర్పాటు.

20 మంది నక్సల్స్ అరెస్ట్ 8 లొంగిపోయిన 8 మంది ఆపరేషన్ కగార్ నేపథ్యంలో సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన 20 మంది నక్సల్స్ పారిపోతూ వేర్వేరు చోట్ల చిక్కగా.. మరో 8 మంది పోలీసుల ఎదుట లొంగిపోయారు. ములుగు ఎస్పీ శబరీష్ వివరాలు వెల్లడించారు. 'కర్రెగుట్టల్లో ఆపరేషన్ కగార్ నేపథ్యంలో కొందరు మావోయిస్టులు వివిధ ప్రాంతాలకు తరలివెళ్తున్నట్లు సమాచారం అందింది. దీంతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టాం. శుక్రవారం వెంకటాపురం పోలీ?సస్టేషన్ పరిధిలోని పాలెం ప్రాజెక్ట్ వద్ద ఆరుగురు మావోయిస్టులు, శనివారం ఉదయం వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతం వద్ద ఏడుగురు మావోయిస్టులు, కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన పెట్రోలింగ్‌లో మరో ఏడుగురు పట్టుబడ్డారు. వీరి నుంచి తుపాకులు, గ్రనేడ్లు, మందుగుండు సామగ్రి, విప్లవ

సాహిత్యం పుస్తకాలు, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నాం. అలాగే సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన 8 మంది సభ్యులు లొంగిపోయారు. ప్రస్తుతం వీరికి రూ.25 వేల చొప్పున ఇస్తున్నాం.' అని ఎస్పీ వివరించారు..×

# గుఢచర్యానికి ట్రావెల్ విత్ జో

హైదరాబాద్, మే 19

హర్యానాలో పుట్టి పెరిగిన జ్యోతి మల్హోత్రా, సామాన్య కుటుంబంలో పుట్టింది. 2018లో 'ట్రావెల్ విత్ జో' యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించి, హర్యానా, పంజాబ్, ఢిల్లీ ప్రాంతాల సంస్కృతి, ఆహారం, ప్రయాణ

అనుభవాలను అద్భుతంగా తన ఫాలోవర్స్‌కు అందించింది. ఆమె మాటలతో మనసు కట్టివేసే గుణం, సరళమైన వీడియోలు లక్షలాది ప్రేక్షకులను ఆకర్షించాయి. అయితే, ఎప్పుడైతే 2023లో పాకిస్తాన్‌లో

అడుగుపెట్టిందో..అప్పట్నుంచి ఆమె బుద్ధి గతి తప్పింది. అక్కడ ఐఎస్ఐ ఏజెంట్ ఎహ్సాన్–ఉర్–రహీం అలియాస్ డానిష్‌తో పరిచయం పెంచుకుంది. అది కాస్తా శారీరక సంబంధం దాకా వెళ్లింది. వాడి మాయమాటల్లో పడి దేశద్రోహానికి ఒడిగట్టింది. వాట్సప్, ఎన్‌క్రిప్టెడ్ మెస్సేజ్‌ల ద్వారా ద్వారా భారత సైనిక స్థావరాల సమీప రహదారులు, ఆయుధ నిల్వల వివరాలను డానిష్‌కు పంపిందీ దేశద్రోహి. ప్రస్తుతం 5 రోజుల పోలీసు కస్టడీలో ఉంది.

జ్యోతి మల్హోత్రా. ఆమెకు చెందిన యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వీడియోలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఓ వీడియోలో ఢిల్లీలోని పాక్ ఎంబసీలో డానిష్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో జ్యోతి మల్హోత్రా పాల్గొన్నట్టు ఉంది. ఈవెంట్‌లోనే పాకిస్థాన్ జాతీయ దినోత్సవం గురించి జ్యోతి మల్హోత్రా, డానిష్ మాట్లాడుకుంటున్నట్టు ఉంది. గతంలో పహల్గామ్‌లో కూడా జ్యోతి మల్హోత్రా పర్యటించింది.. అయితే.. పహల్గామ్ ఉగ్ర దాడి వెనుక జ్యోతి మల్హోత్రా పాత్రపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. యూట్యూబర్ ముసుగులో దేశ రహస్యాలను జ్యోతి ఎలా చేరవేసింది..? ఈ నెట్ వర్క్‌లో ఎవరెవరు ఉన్నారు అన్న దానిపై పోలీసులు.. మొత్తం ఆరాతీస్తున్నారుజ్యోతి తన యూట్యూబ్ వీడియోలను గూఢచర్యకు ఉపయోగించిన తీరు చూస్తే షాక్ తినాల్సిందే. అంత పగడ్బందీగా మనదేశ రహస్యాలను శత్రువులకు అందించింది. సైనిక స్థావరాల దగ్గరి ప్రాంతాలను షూట్ చేసింది. లోకల్ వ్యక్తులకు ఆర్థికంగా లోబరుచుకుని.. ఫోటోలు, వీడియోలు సేకరించింది. ఈ వివరాలను కోడ్ భాషలో ఐఎస్ఐకి చేరవేసేది. ఆమె వీడియోలలోని కొన్ని వివరాలు, స్థలాల పేర్లు సైనిక స్థానాలను తెలియజేసేవిగా ఉన్నాయని దర్యాప్తులో తేలింది. 2024 చివరలో హర్యానా–పంజాబ్ సరిహద్దు వెంబడి సైనిక కదలికల గురించి సమాచారాన్ని జ్యోతి ఐఎస్‌కు పంపింది. ఇక్కడే జ్యోతి కదలికలపై మన నిఘా ఏజెన్సీలకు డౌటు వచ్చింది. భారత ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఆమె ఫోన్ సంభాషణలు, ఎన్‌క్రిప్టెడ్ సందేశాలను పసిగట్టాయి. జ్యోతి వీడియోలలో సైనిక స్థావరాల దగ్గర రికార్డైన దృశ్యాలు ఉద్దేశపూర్వకమైనవేనని నిర్ధారించారు. ఈ స్పై నెట్‌వర్క్‌లో సంబంధమున్న మరో ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జ్యోతి ఫోన్, ల్యాప్‌టాప్‌లలో ఐఎస్ఐ ఏజెంట్లతో సంభాషణలు, సైనిక స్థావరాల చిత్రాలు లభ్యమయ్యాయి. ఈ ఆధారాలతో ఆమెపై అధికార రహస్యాల చట్టం, జాతీయ భద్రతా చట్టం కింద కేసులు నమోదయ్యాయి.

# చర్లపల్లి కష్టాలు ఇంతింత కాదయా

హైదరాబాద్, మే 19,

సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లలో రద్దీని తగ్గించడానికి చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక్కడి నుంచి పలు బయల్దేరి చివరగా ఇక్కడే ఆగుతున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. ప్రయాణికులు మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తృతమైన కనెక్టివిటీని అందించేలా చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను అభివృద్ధి చేశారు. ప్రధానంగా సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడలో రద్దీని తగ్గించడానికి దీన్ని అత్యాధునికంగా తీర్చిద్దారు. దాదాపు రూ.430 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. అలాగే ఇక్కడి నుంచి కొన్ని రైళ్లను నడుపుతున్నారు.

కానీ.. ప్రయాణికులు మాత్రం అసౌకర్యానికి గురవుతున్నారు. అందుకు కారణాలు ఇలా ఉన్నాయి. చర్లపల్లి రైల్వే స్టేషన్ సిటీకి దూరంగా ఉంది. స్టేషన్ నగరం వెలుపల ఉండటంతో చేరుకోవడం కష్టంగా ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. బస్సులు, ఆటోలు తగినంత సంఖ్యలో అందుబాటులో ఉండటం లేదని అంటున్నారు. చర్లపల్లికి మెట్రో స్టేషన్లు కూడా చాలా దూరంలో ఉన్నాయి. దీంతో మెట్రోలో రావడం కూడా కష్టంగా ఉందని ప్రయాణికులు అంటున్నారు. అటు కేవలం కొన్ని ఎంఎంటీఎస్ రైళ్లు మాత్రమే నడుస్తున్నాయి. ప్రైవేట్ క్యాబ్‌లు, ఆటోలు అందుబాటులో ఉండటం లేదు. ఉన్నా.. ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు చెబుతున్నారు. చర్లపల్లికి ఏ రైలు ఎప్పుడు వస్తుందో తెలియక ఇబ్బంది పడుతున్నామని.. ప్రయాణికులు చెబుతున్నారు. స్టేషన్‌కు వెళ్లే రోడ్లు సరిగా లేకపోవడంతో.. ప్రయాణం కష్టంగా ఉందని అంటున్నారు. రాత్రి వేళల్లో స్టేషన్ పరిసరాలు అంతగా సురక్షితంగా ఉండటం లేదు అనే భావన ప్రయాణికుల్లో ఉంది. వెస్టర్న్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, రాయదుర్గం వంటి ప్రాంతాల నుంచి చర్లపల్లికి చేరాలంటే గంటన్నర.. రెండు గంటలు పడుతోందని ప్రయాణికులు చెబుతున్నారు. ఆటో, క్యాబ్ ఖర్చు ట్రెన్ టికెట్ల కంటే ఎక్కువ అవుతోందని అంటున్నారు. చర్లపల్లి నుంచి బయల్దేరే రైళ్లు భువనగిరి, వరంగల్ వైపు వెళుతున్నాయి. దాదాపు 18 రైళ్లు బయల్దేరి.. వివిధ ప్రాంతాలకు వెళుతున్నాయి. కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో ఆదిలాబాద్ నుంచి చర్లపల్లికి రైలు టికెట్ సెకండ్ సిటింగ్ రూ.175, స్లీపర్ రూ.295 ఉంది. ఆ రైలులో చర్లపల్లిలో దిగాక ఆటో, క్యాబ్‌లో తక్కువ దూరం వెళ్లాలన్నా.. రూ.300 దాకా ఖర్చు పెట్టాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. రాత్రి అయితే.. ఈ ఛార్జీలు మరీ ఎక్కువ ఉంటున్నాయని చెబుతున్నారు. వరంగల్, ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లే రైళ్లకు బదులుగా.. ముంబయి, పుణే, బెంగళూరు వైపు వెళ్లే రైళ్లను.. చర్లపల్లి నుంచి నడిపిస్తే ప్రయోజనం ఉంటుందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. పలు రైళ్లను చర్లపల్లి నుంచి నడపడం వల్ల సమస్యలు వస్తున్నాయని.. కొందరు ఎంపీలు సౌత్ సెంట్రల్ రైల్వే దృష్టికి తీసుకెళ్లారు. కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను గతంలో మాదిరి సికింద్రాబాద్ స్టేషన్ మీదుగా నడిపించాలని ఆదిలాబాద్ ఎంపీ కోరారు. సికింద్రాబాద్‌కు వెళ్లకపోవడం వల్ల ఆదిలాబాద్ నుంచి వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారని వివరించారు.

# సిబిల్ స్కోరు నిబంధనలపై యువత ఫైర్

హైదరాబాద్, మే 19, (

రాజీవ్ యువ వికాసం స్కీమ్ దరఖాస్తుదారులకు 'సిబిల్ స్కోర్ టెన్షన్ పట్టుకుంది. దీని ఆధారంగానే బ్యాంకర్లు రుణాలు మంజూరు చేస్తే? తమ పరిస్థితేంటన్న భావనలో చాలా మంది ఉన్నారు. మరోవైపు సిబిల్ స్కోర్ ఆధారంగా ఎంపిక ఉండదని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన చేసినప్పటికీ? దరఖాస్తుదారుల్లో అనుమానాలు తొలగిపోవటం లేదు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు రాయితీలపై రుణ సదుపాయం అందించేందుకు ప్రభుత్వం? రాజీవ్ యువ వికాసం స్కీమ్ అమలు చేస్తోంది. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకానికి అన్ని జిల్లాల నుంచి భారీగా అప్లికేషన్లు అందాయి. ఏకంగా 15 లక్షలకుపైగా అప్లికేషన్లు వచ్చాయి. అర్హతలకు తగ్గటుగా? అందుబాటులో ఉన్న యూనిట్లకు దరఖాస్తు చేసుకున్నారు. మరోవైపు రాజీవ్ యువ వికాసం స్కీమ్ అర్హుల ఎంపిక ప్రక్రియపై తెలంగాణ సర్కార్ కసరత్తు కొనసాగుతోంది. ప్రస్తుతం మండల స్థాయిలో వెరిఫికేషన్ జరుగుతుండగా? ఆపై జిల్లా కమిటీలకు సిఫార్సు చేస్తున్నారు. ఆ తర్వాత అర్హుల జాబితాలను వెల్లడిస్తారు. ఇదిలా ఉంటే అర్హుల ఎంపికలో బ్యాంకర్లు సిబిల్ స్కోర్ ను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటున్నారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. సిబిల్ స్కోర్ బాగుంటేనే స్కీమ్ కు అర్హత లభించే అవకాశం ఉంటుందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తలతో చాలా మంది దరఖాస్తుదారులు ఆందోళనకు గురయ్యారు. సిబిల్ స్కోర్ నిబంధన వార్తల నేపథ్యంలో ఇటీవలనే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క స్పందించారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక సిబిల్ స్కోర్ ఆధారంగా జరుగుతుందని చేస్తున్న ప్రచారం అవాస్తవమని కొట్టిపారేశారు. ఇలాంటి వార్తలను నమ్మవద్దని కోరారు. జూన్ 2వ తేదీ నుంచి నియోజకవర్గాల వారీగా శాంక్షన్ లెటర్ల పంపిణీ జరుగుతుందన్నారు. ఉముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటన చేసినప్పటికీ సిబిల్ స్కోర్ నిబంధన అంశంపై ప్రచారం ఆగటం లేదు. సిబిల్ స్కోర్ 700 పైగా ఉండాలని? అలాంటి వారికే ప్రాధాన్యత ఉంటుందనే వార్తలు తెరపైకి రావడంతో నిరాశకు లోనవుతున్నారు. దరఖాస్తుదారుల బ్యాంక్ లావాదేవీల పరిశీలనతో పాటు పాన్ కార్డు ద్వారా వివరాలను సేకరిస్తున్నారు. గతంలో ఏమైనా రుణాలు తీసుకున్నారా..? తీసుకుంటే ఏ విధంగా రుణాల చెల్లింపు ప్రక్రియ జరిగింది..? వంటి అంశాలను కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. బ్యాంకర్లు వైపు నుంచి పకడ్బందీగా ధ్రువపత్రాల పరిశీలన కొనసాగుతుండగా? సిబిల్ స్కోర్ ను కూడా ప్రమాణికంగా తీసుకుంటున్నారా..? అనే చర్చ జోరుగా జరుగుతోంది. సిబిల్ స్కోర్ అనేది ప్రతి ఒక్కరికి ఉండకపోవచ్చు. దీంతో చాలా మంది దరఖాస్తులు అయోమయానికి గరువుతున్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటన చేసినప్పటికీ? ఈ ప్రచారం మాత్రం ఆగటం లేదు. మరోవైపు లబ్ధిదారుల జాబితాల వెల్లడికి సమయం దగ్గరపడుతోంది. జూన్ 2న మంజూరు పత్రాలను అందజేస్తారు. సమయం దగ్గరపడుతున్న వేళ?. సిబిల్ స్కోర్ విషయంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని పలువురు దరఖాస్తుదారులు కోరుతున్నారు?! సిబిల్ స్కోర్ వార్తలు ప్రచారమవుతున్న వేళ తెలంగాణ ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన ఉంటుందా..? దరఖాస్తుదారుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుంటుందా..? అనేది ఉత్కంఠగా మారింది?!

======================

# ఆ ఆరు ఎవరికి

హైదరాబాద్, మే 19,

తెలంగాణ కేబినెట్ విస్తరణ అంశంపై మళ్లీ తెరపైకి వచ్చింది. గత కొంత కాలంగా వాయిదా పడుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ నెలాఖారు లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని తెలుస్తోంది. ఇదే విషయంపై రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణ అప్పుడు.. ఇప్పుడూ అంటూ చాలా రోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్న దాటినా ఇంకా పూర్తిస్థాయి మంత్రివర్గం కొలువుదీరలేదు. ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి విస్తరణపై ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నప్పటికీ? ఖరారు మాత్రం కావటం లేదు. ఈ ఏడాది ఉగాది వేళ తప్పకుండా విస్తరణ ఉంటుందని భావించినప్పటికీ? జరగలేదు. అయితే తాజాగా మంత్రివర్గ విస్తరణ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది.ఈ నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చని తెలుస్తోంది. ఇదే విషయాన్ని రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సూచనప్రాయంగా ధ్రువీకరించారు. శనివారం నిజామాబాద్ లో మాట్లాడిన ఆయన? పీసీసీ చీఫ్‌గా తనను కేవలం సలహాలు, సూచనలు మాత్రమే అడుగుతారని?. తుది నిర్ణయం మాత్రం పార్టీ హైకమాండ్ దే అంటూ ఓ ప్రశ్నకు జవాబునిచ్చారు. పీపీసీ చీఫ్ ప్రకటన ద్వారా?. మంత్రివర్గ విస్తరణ ఈసారి తప్పకుండా ఉండొచ్చన్న అభిప్రాయాలు బలంగా వ్యక్తమవుతాయి2024, డిసెంబర్ 7వ తేదీకి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. అయినా ఇంకా 6 మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. దీనిపై విమర్శలు వస్తున్నాయి. ఆశావాహులు కూడా అలక పూనుతున్నారనే ప్రచారం జరుగుతోంది. పూర్తిస్థాయి కేబినెట్ ను ఏర్పాటు చేయాలని పార్టీలోని నేతలంతా కోరుతున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత? కీలక నేతలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. ఆ తర్వాత ఖాళీలను కూడా భర్తీ చేయాలని భావించినప్పటికీ లోక్ సభ ఎన్నికల కోడ్ వచ్చేసింది. దీంతో కాంగ్రెస్ అధినాయకత్వం?. ఎన్నికలపై ఫోకస్ పెట్టాల్సి వచ్చింది. ఎన్నికల ఫలితాలు రావటంతో మళ్లీ పాలనపై ఫోకస్ పెట్టింది ప్రభుత్వం. ఇదే సమయంలో పూర్తిస్థాయి కేబినెట్ టీమ్ తో ముందుకెళ్లాలని భావించినప్పటికీ? పలు కారణాల రీత్యా వాయిదా పడుతూ వచ్చింది.మంత్రివర్గ విస్తరణ చోటు కోసం చాలా మంది ఎమ్మెల్యేలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆరు స్థానాలు మాత్రమే ఖాళీ ఉండగా? వీటి కోసం చాలా మంది నేతలు రేసులో ఉన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యేలు కూడా వీటిని ఆశిస్తున్నారు. దీంతో కేబినెట్ లో ఎవరికి చోటు దక్కబోతుందనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుత కేబినెట్ లో నాలుగు ఉమ్మడి జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించలేదు. విస్తరణలో ఆ నాలుగు జిల్లాలకు కచ్చితంగా చోటు కల్పించాల్సి ఉంటుందన్న చర్చ గట్టిగా వినిపిస్తోంది.ప్రస్తుత కేబినెట్ లో ఉమ్మడి నిజామాబాద్ నుంచి ఎవరూ లేరు. ఇక్కడ్నుంచి పార్టీ సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి పేరు ప్రధానంగా వినిపిస్తోంది.కేబినెట్ లో చోటు కోసం ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేబినెట్ లో కొనసాగుతున్నారు. ఒకే ఇంట్లో ఇద్దరికి మంత్రి పదవులు ఇస్తారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి జి. వివేక్, ప్రేమ్ సాగర్ రావు రేసులో ఉన్నారు. వీరిద్దరిలో ఒకరికి మాత్రమే ఛాన్స్ దక్కే అవకాశం ఉంది.ఇక గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఒకరికి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తోంది. అయితే ఇక్కడ పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు లేరు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో గెలిచి మాత్రమే ఖాతా తెరిచింది. ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్ పార్టీలో చేరారు. ఆయన సిటీ నుంచి కేబినెట్ బెర్త్ ను కోరుతున్నారు. ఆయనే కాకుండా పలువురు నేతలు కూడా మంత్రి పదవిని ఆశిస్తున్నారు.మంత్రివర్గ విస్తరణలో ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేకు కేబినెట్ బెర్త్ దక్కే అవకాశం ఉందన్న వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ కోణంలో మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి పేరును పరిశీలనలో ఉంది. దాదాపు ఆయనకు ఖరారయ్యే అవకాశం ఉందంటున్నారు. ఇక ఎస్టీ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో చోటు కల్పించే ఛాన్స్ ఉంది. ఈ కోణంలో ఒక్కరిద్దరి పేర్లు బలంగా తెరపైకి వస్తున్నాయి.ఇక ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యేతో పాటు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. సీనియర్ నేతలు కావటంతో?. వీరిలో ఒకరికి ఛాన్స్ దక్కవచ్చున్న టాక్ కూడా వినిపిస్తోంది. ప్రస్తుత కేబినెట్ లో మైనారీవర్గాలకు చెందిన మంత్రి లేరు. దీంతో విస్తరణలో తప్పకుండా మైనార్టీ కోటా నుంచి ఒకరికి ఛాన్స్ దక్కటం ఖాయంగా కనిపిస్తోంది.ఆరు ఖాళీలు మాత్రమే ఉండి? ఆశావాహులు ఎక్కువగా ఉండటంతో ఎవరికి ఛాన్స్ ఇవ్వాలనే దానిపై పార్టీ అధినాయకత్వం లోతుగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే పలుమార్లు పరిశీలించిన హైకమాండ్?. త్వరలోనే పలువురి పేర్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. అవసరమైతే నాలుగు ఖాళీలను మాత్రమే భర్తీ చేసి? మరో రెండు ఖాళీలను తర్వాత భర్తీ చేసే అవకాశం ఉందన్న వాదన కూడా వినిపిస్తోంది. వీటిపై ఈనెలాఖారులోపు క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## మంగళగిరి కోర్టుకు మాజీ ఎంపి నందిగం సురేష్

మంగళగిరి వైసిపి వివాదాస్పద మాజీ ఎంపీ నందిగం సురేష్ ను తుళ్లూరు పోలీసులు మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం కోర్టుకు తీసుకొని వచ్చారు. పటిష్ట బందోబస్తు మధ్య మాజీ ఎంపీ ని పోలీసులు అత్యంత పకడ్బందీ భద్రత మధ్య మంగళగిరి కోర్టులో హాజరుపరచారు. భద్రతా కారణాల దృష్ట్యా ఉదయాన్నే ఈ కార్యక్రమాన్ని పోలీసులు పూర్తి చేశారు. వైసీపీ శ్రేణులు గొడవలు సృష్టించే అవకాశం ఉందని భావించిన పోలీసులు పటిష్ట బద్రత ఏర్పాటు చేశారు. కోర్టు పరిసరాల్లోకి మీడియాను సైతం అనుమతించడం లేదు. నిన్న జరిగిన హత్యాయత్నం కేసులో నందిగం సురేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే

# దౌత్యయుద్ధానికి 32 దేశాలు..59 మంది ఎంపీలు

న్యూఢిల్లీ, మే 19,

పాకిస్థాన్ ఉగ్రవాదానికి ఎలా మద్దతు ఇస్తుందనే విషయాలు చెప్పి, అంతర్జాతీయంగా పాకిస్థాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు పలువురు పార్లమెంట్ సభ్యులు విదేశాలకు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ఆపరేషన్ సిందూర్ తర్వాత ఒక ప్రధాన దౌత్య చర్యలో భాగంగా ఉగ్రవాదం పట్ల జీరో టాలరెన్స్‌పై ఇండియా దృఢమైన వైఖరిని తెలియజేయనున్నారు. అలాగే గత నెలలో జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా మే 7న ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ వివరాలను ఆయా దేశాలకు వివరించనున్నారు.పార్టీలకు అతీతంగా 59 మంది రాజకీయ నాయకులు, ఎంపీలు, మాజీ మంత్రులు పాల్గొనే దౌత్య కార్యక్రమం బ్రస్సెల్స్‌లోని ఈయూ ప్రధాన కార్యాలయంతో సహా 32 దేశాలకు వెళ్లనున్నారు. ప్రతి ప్రతినిధి బృందంలో ఏడుగురు లేదా ఎనిమిది మంది నేతలు ఉన్నారు. వారికి మాజీ దౌత్యవేత్తలు సహాయం చేస్తారు. ఏడు ప్రతినిధి బృందాలలో కలిపి 59 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ నుండి 31 మంది, ఇతర పార్టీల నుండి 20 మంది ఉన్నారు. ఏడు ప్రతినిధి బృందాల్లోనూ కనీసం ఒక ముస్లిం వ్యక్తి ప్రాతినిధ్యం ఉంది. అయితే ఎవరు ఏ దేశాలకు వెళ్తున్నారు? ఎవరు ఏ గ్రూప్‌లో ఉన్నారో పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

గ్రూప్-1

ప్రతినిధి బృందం నాయకుడు: బిజెపి ఎంపి బైజయంత్ పాండా

సభ్యులు: నిషికాంత్ దూబే (బిజెపి), ఫాంగ్నాన్ కొన్యాక్ (బిజెపి), రేఖా శర్మ (బిజెపి), అసదుద్దీన్ ఒవైసీ (ఎఐఎంఐఎం), సత్నామ్ సింగ్ సంధు, గులాం నబీ ఆజాద్, హర్ష్ ష్రింగ్లా

పర్యటించే దేశాలు: సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్, అల్జీరియా

గ్రూప్-2

ప్రతినిధి బృందం నాయకుడు: బిజెపి ఎంపి రవిశంకర్ ప్రసాద్

సభ్యులు: దగ్గుబాటి పురందేశ్వరి (బిజెపి), ప్రియాంక చతుర్వేది (శివసేన (యుబిటి), గులాం అలీ ఖతానా, అమర్ సింగ్ (కాంగ్రెస్), సమిక్ భట్టాచార్య (బిజెపి), ఎంజె అక్బర్, పంకజ్ సరన్

పర్యటించే దేశాలు: జఐ, ఫ్రాన్స్, జర్మనీ, ఇజ, ఇటలీ, డెన్మార్క్

గ్రూప్-3

ప్రతినిధి బృందం నాయకుడు: ఏఆజఐ ఎంపీ సంజయ్ కుమార్ ఝా

సభ్యులు: అపరాజిత సారంగి (బిజెపి), యూసుఫ్ పఠాన్ (తృణమూల్ కాంగ్రెస్), బ్రిజ్ లాలా (బిజెపి), జాన్ బ్రిట్టాస్ (సిపిఎం), ప్రదాన్ బారుహ్ (బిజెపి), హేమంగ్ జోషి (బిజెపి), సల్మాన్ ఖుర్షీద్, మోహన్ కుమార్

పర్యటించే దేశాలు: ఇండోనేషియా, మలేషియా, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, జపాన్, సింగపూర్

గ్రూప్-4

ప్రతినిధి బృందం నాయకుడు: శివసేన ఎంపీ శ్రీకాంత్ ఏక్నాథ్ షిండే

సభ్యులు: బన్సూరి స్వరాజ్ (ఃఏఖ), ఇ మహమ్మద్ బషీర్ (ఎజఓఒ), అతుల్ గార్గ్ (ఃఏఖ), సస్మిత్ పాత్ర (ఃఏఆ), మనన్ కుమార్ మిశ్రా (ఃఏఖ), ూూ అహ్లువాలియా, సుజన్ చినోయ్

పర్యటించే దేశాలు: యుఎఇ, లైబీరియా, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సియెర్రా లియోన్

గ్రూప్-5

ప్రతినిధి బృందం నాయకుడు: కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్

సభ్యులు: శాంభవి (ఒఏఖ (రామ్ విలాస్)), సర్ఫరాజ్ అహ్మద్ (ఏఓఓ), ఉఓ హరీష్ బాలయోగి (ుఆఖ), శశాంక్ మణి త్రిపాఠి (ఃఏఖ), భువనేశ్వర్ కలిత (ఃఏఖ), మిలింద్ మురళీ దేవరా (శివసేన), తరంజిత్ సింగ్ సంధు, తేజస్వి సూర్య (ఃఏఖ)

పర్యటించే దేశాలు: జూం, పనామా, గయానా, బ్రెజిల్, కొలంబియా

గ్రూప్-6

ప్రతినిధి బృందం నాయకురాలు: డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధి

సభ్యులు: రాజీవ్ రాయ్ (ూఖ), మియాన్ అల్తాఫ్ అహ్మద్ (ఔఅ), బ్రిజేష్ చౌతా (ఃఏఖ), ప్రేమ్ చంద్ గుప్తా (ఖీఏఆ), అశోక్ కుమార్ మిట్టల్ (ంంఖ), మంజీవ్ ూ పూరి, జావేద్ అష్రఫ్

పర్యటించే దేశాలు: స్పెయిన్, గ్రీస్, స్లోవేనియా, లాట్వియా, రష్యా

గ్రూప్ ? 7

ప్రతినిధి బృందం నాయకుడు: ఔఅఖ (శరద్ పవార్ వర్గం) ఎంపీ సుప్రియా సులే

సభ్యులు: రాజీవ్ ప్రతాప్ రూడీ (బిజెపి), విక్రమజీత్ సింగ్ సాహ్నీ (ఆప్), మనీష్ తివారీ (కాంగ్రెస్), అనురాగ్ సింగ్ ఠాకూర్ (బిజెపి), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టిడిపి), ఆనంద్ శర్మ, వి మురళీధరన్, సయ్యద్ అక్బరుద్దీన్

పర్యటించే దేశాలు: ఈజిప్ట్, ఖతార్, ఇథియోపియా, దక్షిణాఫ్రికా

# హైదరాబాద్ పేలుళ్లకు విజయనగరం లింక్

హైదరాబాద్, మే 19

హైదరాబాద్ నగరంలో పేలుళ్లకు కుట్ర జరిగింది. ఈ విషయం తెలిసి.. తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ టీమ్ అలర్ట్ అయ్యింది. కుట్ర చేసిన వారిని కట్టడిచేసి పట్టుకుంది. నిందితులు విజయనగరానికి చెందిన వారిగా గుర్తించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారతెలంగాణ పోలీసుల స్పెషల్ ఆపరేషన్ సక్సెస్ అయ్యింది. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో పేలుళ్లకు కుట్ర పన్నిన వారికి.. బిగ్ ట్విస్ట్ ఇచ్చారు మన పోలీసులు. పక్కా ప్లానింగ్‌తో బ్లాస్ట్ చేద్దామనుకున్న విజయనగరానికి చెందిన సిరాజ్, సమీర్ అనే ఇద్దరు నిందితుల్ని.. స్పెషల్ ఆపరేషన్ నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు.తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు ఈ ఆపరేషన్ నిర్వహించారు. సిరాజ్-సమీర్ కలసి హైదరాబాద్‌లో బ్లాస్ట్‌లకు ప్లాన్ చేసినట్లు పోలీసులు తేల్చారు. విజయనగరంలో పేలుడు పదార్థాలు కొనుగోలు చేసి.. హైదరాబాద్‌లో డమ్మీ బ్లాస్ట్‌కు ప్లాన్ చేశారని బయటపడింది. సౌదీ అరేబియా నుంచి ఐసిస్ మాడ్యూల్ సమీర్-సిరాజ్‌కు ఆదేశాలు ఇచ్చింది. బ్లాస్ట్‌లకు ప్లాన్ చేసిన ఇద్దరు నిందితుల్ని అదుపులోకి తీసుకొని ముప్పును తప్పించారు.ఇప్పుడే కాదు.. గతంలోనూ హైదరాబాద్ నగరంలో పేలుళ్లకు కుట్రలు జరిగాయి. ఇటీవల ఆపరేషన్ సింధూర్ జరిగిన నేపథ్యంలోనూ.. బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు బెదిరింపు కాల్స్ రాగా.. పోలీసులు అలర్ట్ అయ్యి.. తనిఖీలు నిర్వహించారు. కానీ.. ఏం లభ్యం కాలేదు. ఆ తర్వాత ఓ స్కూలుకు బెదిరింపు కాల్ వచ్చింది.పహల్గామ్‌లో పర్యాటకులను టెర్రరిస్టులు చంపిన తర్వాత.. దేశ వ్యాప్తంగా అలర్ట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో.. హైదరాబాద్ నగరంలో నిఘా పెంచారు. ముఖ్యంగా రద్దీగా ఉండే ప్రదేశాల్లో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేశారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కోఠీ షాపింగ్ జోన్, మెట్రో స్టేషన్లలో భద్రతను కట్టుదిట్టం చేశారు.భాగ్యనగరంలో ఉగ్రదాడులు జరగొచ్చని కేంద్రం హెచ్చరించింది. దీంతో తెలంగాణలోని అన్ని పోలీస్ విభాగాలు అలర్ట్ అయ్యాయి. ఈ క్రమంలోనే బాంబ్ బ్లాస్ట్‌కు ప్లాన్ చేస్తున్నారని సమాచారం కౌంటర్ ఇంటెలిజెన్స్ టీమ్‌కు సమాచారం అందింది. దీనిపై సీక్రెట్ ఆపరేషన్ చేపట్టారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి.. నిందితులను పట్టుకున్నారు. నిందితుల్లో ఒకరి తండ్రి పోలీస్ అధికారిగా తెలుస్తోంది

# అప్పులు ఇస్తాం... ఐఎంఎఫ్ కండిషన్స్...

భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్, పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్‌పై కచ్చితమైన దాడులు జరపడంతో, భారత్?పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ పాకిస్తాన్‌పై కొత్త ఆర్థిక షరతులను విధించి, ఆ దేశ ఆర్థిక విధానాలపై తీవ్ర దృష్టి సారించింది. మొత్తం 50 షరతులతో, ఐఎంఎఫ్ కఠినమైన ఆర్థిక సంస్కరణ షరతులు పాకిస్తాన్ ప్రభుత్వాన్ని ఒత్తిడిలోకి నెట్టాయి. ఈ కొత్త షరతులు, పాకిస్తాన్ రక్షణ బడ్జెట్ పెరుగుదల, ఆర్థిక అస్థిరతల నడుమ వచ్చాయి. దీనితో ఆ దేశం ఆర్థిక సంక్షోభం మరింత లోతవుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఐఎంఎఫ్ ఇటీవల పాకిస్తాన్‌కు 7బిలియన్ డాలర్ల ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద 1.023 బిలియన్ డాలర్లు రెండవ విడతను విడుదల చేసింది. అయితే ఈ నిధులతో పాటు 11 కొత్త షరతులను విధించింది. దీంతో మొత్తం షరతుల సంఖ్య 50కి చేరింది. ఈ షరతులు పాకిస్తాన్ ఆర్థిక విధానాలను కఠినంగా నియంత్రించడమే కాకుండా, దేశ బడ్జెట్, పన్ను సంస్కరణలు, మరియు రక్షణ ఖర్చులపై ప్రభావం చూపుతాయి. ఎఓఈ సిబ్బంది నివేదికలో,భారత్?పాకిస్తాన్ ఉద్రిక్తతలు ఈ సంస్కరణ లక్ష్యాలను ప్రమాదంలోకి నెట్టవచ్చని హెచ్చరించింది, ఇది పాకిస్తాన్ ఆర్థిక స్థిరత్వానికి కొత్త సవాళ్లను తెచ్చిపెడుతుంది.పాకిస్తాన్ 2025?26 ఆర్థిక సంవత్సరానికి రక్షణ బడ్జెట్‌ను రూ.2.414 ట్రిలియన్లుగా నిర్ణయించింది. ఇది గత సంవత్సరం కంటే 12% (రూ.252 బిలియన్లు) అధికం. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్?పాక్ ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో, పాకిస్తాన్ ప్రభుత్వం రక్షణ బడ్జెట్‌ను రూ.2.5 ట్రిలియన్లకుపైగా పెంచాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది 18% పెరుగుదలను సూచిస్తుంది. ఈ రక్షణ ఖర్చుల పెరుగుదల ఎఓఈ ఆర్థిక సంస్కరణ లక్ష్యాలకు విరుద్ధంగా ఉందని, ఇది ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.2026 బడ్జెట్ ఆమోదం: జూన్ 2025 నాటికి, పాకిస్తాన్ పార్లమెంట్ రూ.17.6 ట్రిలియన్ల బడ్జెట్‌ను, ఎఓఈ లక్ష్యాలకు అనుగుణంగా ఆమోదించాలి.

ఈ బడ్జెట్ 1.6% ఎఈ?క ప్రాథమిక బడ్జెట్ సర్ప్లస్‌ను సాధించాలి. దీనికి రూ.2 ట్రిలియన్ల అదనపు ఆదాయం అవసరం: జూన్ 2025 నాటికి, నాలుగు రాష్ట్రాలు కొత్త వ్యవసాయ ఆదాయపు పన్ను చట్టాలను అమలు చేయాలి. దీనికోసం రిజిస్ట్రేషన్, పన్ను వసూలు, ప్రచార కార్యక్రమాల కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ఈ చర్య వ్యవసాయరంగంలో పన్ను వసూళ్లను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది, ఇది చారిత్రాత్మకంగా పన్ను ఆదాయంలో తక్కువ వాటాను కలిగి ఉంది.: ఫిబ్రవరి 15, 2026 నాటికి గ్యాస్ చార్జీలను సవరించాలి, మే 2026 నాటికి ఈ ఆర్డినెన్స్‌ను శాశ్వత చట్టంగా మార్చాలి. ఇది ఇంధన రంగంలో సబ్సిడీలను తగ్గించి, ఆర్థిక భారాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.

విద్యుత్ సర్చార్జ్: విద్యుత్ బిల్లులపై అధిక రుణ సేవా సర్చార్జ్‌లను విధించాలి, దీనితో విద్యుత్ రంగంలో సర్క్యులర్ డెట్‌ను తగ్గించేందుకు ప్రయత్నించాలి.ఐఎంఎఫ్ మరియు ప్రపంచ బ్యాంక్ పాకిస్తాన్ యొక్క ఇంధన విధానాలను సర్క్యులర్ డెట్‌కు ప్రధాన కారణంగా గుర్తించాయి.

ఇతర సంస్కరణలు

ప్రత్యేక జోన్ రాయితీల తొలగింపు: 2035 నాటికి స్పెషల్ టెక్నాలజీ జోన్‌లు, ఇండస్ట్రియల్ పార్క్‌లకు ఇచ్చే రాయితీలను పూర్తిగా తొలగించాలి, దీనికోసం 2025 చివరి నాటికి ఒక రోడ్‌మ్యాప్ సమర్పించాలి.వాడిన కార్ల దిగుమతి: జూలై 2025 నాటికి, ఐదు సంవత్సరాలలోపు వాడిన కార్ల దిగుమతిని అనుమతించే చట్టాన్ని పార్లమెంట్‌కు సమర్పించాలి, ఇది ప్రస్తుత మూడు సంవత్సరాల పరిమితిని సడలించడం ద్వారా వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అందిస్తుంది.

గవర్నెన్స్ సంస్కరణలు: ఎఓఈ గవర్నెన్స్ డయాగ్నొస్టిక్ అసెస్‌మెంట్ ఆధారంగా, అవినీతి బహిర్గతాలను గుర్తించి, సంస్కరణల కోసం ఒక గవర్నెన్స్ యాక్షన్ ప్లాన్‌ను ప్రచురించాలి. అదనంగా, 2027 తర్వాత ఆర్థిక రంగ నియంత్రణ కోసం ఒక ప్రణాళిక రూపొందించి, 2028 నుంచి సంస్థాగత వాతావరణాన్ని బలోపేతం చేయాలి.

రక్షణ ఖర్చులు, ఆర్థిక అస్థిరత

పాకిస్తాన్ ఉఆఖ కేవలం 236 బిలియన్ డాలర్లు?ల కాగా, రక్షణ రంగానికి 7 బిలియన్ డాలర్లకుపైఠ కేటాయించడం ఆర్థిక సంక్షోభాన్ని మరింత పెంచుతోంది. ఐఎంఎఫ్ నిధులు ఆర్థిక స్థిరత్వం కోసం ఉద్దేశించినప్పటికీ,వీటిని రక్షణ ఖర్చులకు మళ్లించే అవకాశం ఉందని విమర్శకులు హెచ్చరిస్తున్నారు. భారత్, ఎఓఈ బోర్డ్ సమావేశంలో ఈ నిధుల విడుదలకు వ్యతిరేకంగా ఓటు వేయకుండా నిష్క్రియంగా ఉండటం, పాకిస్తాన్ గత రికార్డు, ఉగ్రవాదానికి నిధుల సాధ్యతపై ఆందోళనలను వ్యక్తం చేసిందిపాకిస్తాన్ వేగంగా పెరుగుతున్న జనాభా విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలపై భారీ ఒత్తిడిని కలిగిస్తోంది, దీనితో ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రమవుతోంది. షరతులు, ముఖ్యంగా ఇంధన సబ్సిడీల తొలగింపు, పన్ను వసూళ్ల పెంపు, ద్రవ్యోల్బణాన్ని పెంచి, ప్రజలలో అసంతృప్తిని కలిగించే అవకాశం ఉంది. ఈ షరతులను అమలు చేయడంలో విఫలమైతే,ఎఓఈ నిధుల విడుదల ఆగిపోవచ్చు, దీనితో పాకిస్తాన్ ఆర్థిక పతనం అంచులకు చేరుకునే ప్రమాదం ఉంది.మే 7, 2025న భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో 26 మంది మరణించిన ఉగ్రదాడికి ప్రతీకారంగా జరిగింది. ఈ దాడుల తర్వాత, భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఎఓఈ నిధులు పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలకు పరోక్షంగా సహాయపడతాయని హెచ్చరించారు.

ఎఓఈ సిబ్బ ? భారత్?పాకిస్తాన్ ఉద్రిక్తతలు ఆర్థిక సంస్కరణలను దెబ్బతీస్తాయని, ఈ ఉద్రిక్తతలు కొనసాగితే పాకిస్తాన్ ఆర్థిక లక్ష్యాలు ప్రమాదంలో పడతాయని తన నివేదికలో పేర్కొంది.ఐఎంఎఫ్ నిధులు పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి, 2025 చివరి నాటికి 2.1% ఉఆఖ లక్ష్యాన్ని సాధించేందుకు దోహదపడుతున్నాయి. అయితే, కొత్త షరతులు, ముఖ్యంగా ఇంధన సబ్సిడీల తొలగింపు, పన్ను పెంపు, ద్రవ్యోల్బణాన్ని పెంచి, ప్రజల జీవన వ్యయాన్ని పెంచుతాయి. ఈ షరతులను అమలు చేయడంలో విఫలమైతే, ఎఓఈ నిధులు నిలిపివేయబడవచ్చు, దీనితో పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రమవుతుంది.

# జూన్ ఫస్ట్ నుంచి థియేటర్స్ బంద్

## ఎగ్జిబిటర్స్ వర్సెస్ డిస్ట్రిబ్యూటర్స్

హైదరాబాద్, మే 19,

మూవీ లవర్స్‌కు ఇది నిజంగా షాకింగ్ న్యూస్. తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి థియేటర్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు మూవీ ఎగ్జిబిటర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అద్దె ప్రాతిపదికన సినిమాలు ప్రదర్శించలేకపోవడంతో థియేటర్స్ బంద్ చేయాలని నిర్ణయించారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, సురేశ్ బాబు సహా 60 మంది ఎగ్జిబిటర్స్ హాజరయ్యారు.ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్స్ మధ్య చాలాకాలంగా పర్సంటేజీలపై చర్చ సాగుతోంది. రెంటల్ విధానంలో మూవీస్ ప్రదర్శించడం సాధ్యం కాదని ఎగ్జిబిటర్స్ వాదిస్తుంటే.. వారికి పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్ట్రిబ్యూటర్స్ తేల్చిచెప్పారు. దీంతో ఇరువురి మధ్య ఆ సమస్య అలాగే ఉండిపోయింది. ఈ వ్యవహారం నిర్మాతలకు సైతం ఇబ్బందిగా మారుతోంది. ఈ క్రమంలో ఏర్పాటైన ఎగ్జిబిటర్ల సంయుక్త సమావేశంలో పర్సంటేజీలు, గవర్నమెంట్ పాలసీలపై చర్చించారు. నిర్మాతలకు లేఖ రాయాలని నిర్ణయించారు.పర్సంటైల్ విధానాన్ని గతంలో 3 భాగాలుగా డివైడ్ చేస్తూ తెలంగాణ ఎగ్జిబిటర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వాటిని ఓసారి పరిశీలిస్తే..

రూ.30 కోట్ల కంటే ఎక్కువగా నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 75 శాతం డిస్ట్రిబ్యూటర్, 25 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 55 శాతం డిస్ట్రిబ్యూటర్, 45 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. నాలుగో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్ పర్సంటైల్‌గా ఉండేది.

రూ.10 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకూ నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 60 శాతం డిస్ట్రిబ్యూటర్, 40 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 50 శాతం డిస్ట్రిబ్యూటర్, 50 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. నాలుగో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్ పర్సంటైల్‌గా ఉండాలి.

రూ.10 కోట్ల లోపు నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 50 శాతం డిస్ట్రిబ్యూటర్, 50 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్‌కు ఉండేది.

అలాగే.. పెద్ద, మీడియం సినిమాలకు 73 శాతం డిస్ట్రిబ్యూటర్, 27 శాతం ఎగ్జిబిటర్ తీసుకునేలా నిర్ణయించారు. తాజాగా.. ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ మధ్య సమస్య తేలకపోవడంతో థియేటర్స్ బంద్ చేయాలని నిర్ణయించారు.

# శతాబ్దాల అనంతరం శ్రీవారికి అఖండాలు విరాళం

## -రంగనాయకుల మండపంలో విరాళాన్ని అందించిన మైసూరు రాజమాత

తిరుపతి జిల్లా ప్రతినిధి, మే 19, భారత శక్తి: తిరుమల శ్రీవారికి మైసూరు రాజమాత శ్రీ ప్రమోదా దేవి రెండు భారీ వెండి అఖండాల(అఖండ దీపాలు)ను సోమవారం విరాళంగా అందించారు. ఈ అఖండాలు గర్భగుడిలో వెలిగించే సంప్రదాయ దీపాలు. సుమారు 300 సంవత్సరాల క్రితం అప్పటి మైసూరు మహా రాజు ఇలాంటి దీపాలను ఆలయానికి విరాళంగా అందించినట్లు చరిత్రలో ఉంది. ఇప్పుడు మళ్లీ మైసూరు రాజమాత వాటిని సమర్పించడం విశేషం.ఒక్కో వెండి అఖండం సుమారు 50 కిలోల బరువుంటుంది. తిరుమలలోని రంగనాయకుల మండపంలో ఆమె ఈ భారీ వెండి అఖండాలను అందించారు.టీటీడీ ఛైర్మన్ శ్రీ బి.ఆర్. నాయుడు, అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి: జిల్లా అదనపు కలెక్టర్



ములుగు జిల్లా ప్రతినిధి, మే 19 (భారత శక్తి) : ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ జి. సంపత్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు స్వీకరించి అనంతరం మాట్లాడారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిని ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని,ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 37 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 10, గృహ నిర్మాణ శాఖకు 09, పెన్షన్ 02, ఉ ద్యోగం కోసం 01,ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తులను స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు సమావేశంలోనే బదిలీచేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారితుల రవి, సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డి ఎస్ సి ఓ అధికారి లక్ష్మణ్ నాయక్, డి సి ఓ అధికారి సర్దార్ సింగ్, బి డబ్ల్యు ఓ అధికారిని శిరీష, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ జయప్రకాష్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.

రాజన్న సిరిసిల్ల,మే 19(భారత శక్తి) : జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ పై సోమవారం సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించుటకు కట్టుదిటమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.జిల్లాలో మే, 22 నుంచి మే 29, 2025 వరకు ఇంటర్ తియరీ పరీక్షలు,జూన్ 03 నుండి 12 వరకు ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తామని, దీనికి తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ఉ. 9.00 నుండి మ.12.00 వరకు రెండవ సంవత్సరం మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు పరీక్షలు జరుగుతాయని, మొదటి సం.2385 రెండవ సం.1478 మొత్తం 3863 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు, 13 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వం పరీక్షల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ద వహిస్తుందని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పరిక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నపత్రాలను నిల్వ జేయుటకు పోలిస్ స్టేషనలో తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నపత్రాలకు పోలిసు బందోబస్తు కల్పించాలని ఆదేశించారు.



పరీక్షలకు విద్యార్థులకు ఒత్తిడి లేకుండా తల్లిదండ్రులు, ఉ పాధ్యాయలు వారికి ధైర్యం చెప్పాలని అన్నారు.

రెవెన్యూ శాఖ నుండి పరీక్షా కేంద్రాలకు ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసి పరీక్ష జరుగుతున్న తీరు పై నిఘా వుంచాలని 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య ,ఆర్డీవోలు రాధాబాయి వెంకటేశ్వరావు,జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్ ,విద్యా, వైద్య,ఫైర్, ఆర్.టి.సి, పోస్టల్ శాఖల అధికారులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే19: ప్రజావాణి లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై అర్జీలు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (96) అర్జీలు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి ఆయా శాఖల అధికారులు సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి రాత పూర్వకంగా సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సింహా గర్జన సభను విజయవంతం చేయాలి

వెంకటాపూర్ /ములుగు జిల్లా ప్రతినిధి, మే 19 (భారత శక్తి) : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్పలో సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ అధ్యక్షతన ఈనెల మే 25 ఆదివారం వెంకటాపూర్ లో జరుగబోయే ముదిరాజుల సింహా గర్జన సభ సందర్భంగా సోమవారం పాలంపేటలోని రామప్ప సరస్సు కట్టపై సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరంమెపా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ , మెపా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చైతన్య ర్యాలీ నిర్వహించి రామప్పలోని శ్రీరామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి ముదిరాజ్ ల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కమిటీ సభ్యులు,ములుగు జిల్లాలో ఉన్న ఎఫ్ సి ఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు, వెంకటాపూర్ గ్రామాల ముదిరాజ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు: డిఆర్వో విశ్వేశ్వర నాయుడు



కడప, మే,19(భారత శక్తి): ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని కడప నగరం రామచంద్రపురం కు చెందిన షేక్ హుస్సేన్ పీరాన్ తనకు 60 సంవత్సరాలు వచ్చాయని వృధ్యాప్య పింఛను మంజూరు చేసి ఇవ్వాలని అభ్యర్తించారు. చెన్నూరు మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ సలాం తన భూమికి హద్దులు చూపి ఆక్రమణ నుండి కాపాడాలని విన్నవించారు.వల్లూరు మండలం అంబవరం కు చెందిన సి. ఆదినారాయణ రెడ్డి తన భూమిని ఆన్లైన్ లో నమోదు చేయాలని అభ్యర్తించారు.కడప చెమ్ముమియా పేటకు చెందిన కె. గోవిందయ్య తనకు టిటిసి శిక్షణ కు అర్హత ఉన్న తరగతుల కు హాజరు కావడానికి అనుమతి ఇవ్వడం లేదని టిటిసి ట్రైనింగ్ సెంటర్ వారి ఈ విచారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో ఓబులమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, సర్వే ల్యాండ్ అధికారి మురళి కృష్ణ, ఎస్డీసీలు శ్రీనివాసులు, వెంకటపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సత్వర న్యాయం గ్రీవెన్స్ డే లక్ష్యం :జిల్లా ఎస్పీ మహేష్ బి గితే.

## ఎగ్రీవెన్స్ డే కార్యక్రమంలో 33 ఫిర్యాదులు స్వీకరణ.

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి,మే 19 (భారత శక్తి ) : సత్వర న్యాయం గ్రీవెన్స్ డే లక్ష్యమని, ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 33 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి



పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# డెంగ్యూ ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి:జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా.

## ఎసిరిసిల్ల,వేములవాడలోని వార్డుల్లో డ్రైయిన్లు శుభ్రం చేయాలి.





ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో సయ్యద్ అలీ,రాజన్న సిరిసిల్ల, మే 19 (భారత శక్తి) : జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో డెంగ్యూ ప్రబలకుండా జాగ్రత్తలు పాటించి ముందస్తుగా పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.డెంగ్యూ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కార్యాలయంలోని సమావేశ మందిరంలో పిపిటి ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో డెంగ్యూ రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సన్నద్ధం కావాలని అన్నారు. ప్రతి మున్సిపల్ వార్డులో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించాలని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

జ్వరాలు వచ్చాక ఇబ్బంది పడే కన్నా ముందుగా నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇండ్లలో ఉన్న నీటి నిల్వలను గుర్తించి మాపింగ్ చేయాలని, నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని, ప్రతి మంగళ,శుక్ర వారాలలో డ్రైడే కార్యక్రమంలో వాటర్ లాగిన్ పాయింట్ల మరమ్మత్తు పనులు చేపట్టాలని పేర్కొన్నారు.నీరు అధికంగా నిలువ ఉన్న ప్రాంతాల్లో కీటక నాశన యాంటీ లార్వా స్ప్రే చేయాలని, ఆయిల్ బాల్స్ వేయాలని ఆదేశించారు. డ్రైయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కలెక్టర్ సూచించారు. అధికారులు తమ పరిధిలోని వార్డుల్లో ప్రజలకు ఆరోగ్యం, పరిశుభ్రత , దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై వార్డు సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని, వైద్య సేవలు అందించాలని, అనుమానితుల నుండి రక్త నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పంపించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత, మున్సిపల్ కమిషనర్లు జి.అన్వేష్, వాణి,సంబంధిత వైద్య అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు శ్రద్ధ చూపాలి:జిల్లా కలెక్టర్ క్రాంతి

సంగారెడ్డి, భారత ప్రతినిధి, మే 19: :సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో 44 దరఖాస్తులు రాగా రెవెన్యూ సమస్యలతో పాటు హౌసింగ్, డిపిఓ, ఎలక్ట్రిసిటి , డీఆర్ డిఓ శాఖల కు చెందిన అర్జీలు ఉన్నాయి.ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి, డిఆర్ఓ పద్మజ రాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ,ఆర్ డి ఓ లు పాల్గొన్నారు.



# పోలీసు, రెవిన్యూ, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే19: వర్షాకాలంలో వచ్చే విపత్తులు, వరదలు వలన ప్రజలను అప్రమత్తం చేయడానికి ఎన్డిఆర్ఎఫ్ చే మాక్ డ్రిల్ లో సంబంధిత యంత్రాంగం పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పోలీసు, రెవిన్యూ, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత అనుభవాలు, సంఘటనల ఆధారంగా జిల్లాలో వరదల నేపథ్యంలో ప్రజలను సురక్షత ప్రాంతాలకు తరలించడం, అప్రమత్తం చేయడం వంటి కార్యక్రమాలను ప్రత్యక్షంగా మాక్ డ్రిల్ ద్వారా మంగళవారం స్థానిక పట్టణంలోని జీ.ఆర్.కాలనీ, జీవధాన్ ప్రాంతాలలో ఎన్.డి.ఆర్.ఎఫ్. వారిచే నిర్వహించే కార్యక్రమానికి సంబంధిత అధికారులు పాల్గొనాలని తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ మాట్లాడుతూ, ప్రమాదాలు, వరదలు సంభవించినపుడు ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. రేపు జరిగే మాక్ డ్రిల్ లో పాల్గొనాలని తెలిపారు.

అదనపు ఎస్పీ నరసింహారెడ్డి మాట్లాడుతూ, శాఖల అధికారుల సమన్వయంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయ కార్యక్రమాలు నిర్వహించడం జరగాలని తెలిపారు. ఈ





సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, రోడ్లు భవనాల శాఖ ఈ ఈ రవిశంకర్, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, జిల్లా ఫైర్ అధికారి సుధాకర్, మున్సిపల్ కమిషనర్ లు రాజేందర్, శ్రీహరి, మహేష్, పలు శాఖల అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

# ముదిరాజ్ సింహా గర్జన సభ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క



ములుగు జిల్లా ప్రతినిధి, మే 19 (భారత శక్తి): మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృది మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ను కలిసి ఈ నెల 25 న వెంకటాపూర్ (రామప్పలో) జరిగే ముదిరాజ్ సింహా గర్జన సభకు హాజరు కావాలని కోరారు. మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారని, అన్ని రకాలుగా సహరిస్తానని హామీ ఇచ్చారని కొత్తగట్టు శ్రీనివాస్ తెలిపారు. అనంతరం సీతక్క ముదిరాజ్ సింహా గర్జన పోస్టర్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమం లో మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీస రమేష్ ముదిరాజ్,మెపా రాష్ట్ర కోశాధికారి పెండెం మధుసూదన్ ముదిరాజ్, రాష్ట్ర సాంస్కృతిక శాఖ అధ్యక్షుడు మల్లిక్ ఎం వి . కె ముదిరాజ్,మెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భయ్యా అశోక్ ముదిరాజ్ , అల్లం వేణుమాధవ్ ముదిరాజ్, మెపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొత్తగట్టు కృష్ణస్వామి ముదిరాజ్,మెపా రాష్ట్ర కార్యదర్శులు బుర్రి సంపత్ ముదిరాజు, పోలు పరమేశ్వర్ ముదిరాజ్ , పోతిరెడ్డి సత్యన్న ముదిరాజ్ తాళ్ల రవి ముదిరాజ్ కొండబోయిన రవి ముదిరాజ్, మెపా జిల్లా అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్,రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్,ములుగు జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు, నాయకులు కోళ్ల వెంకన్న ముదిరాజ్, డాక్టర్ సంతోష్ ముదిరాజ్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యసమారయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి వేడుకలు : సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే19: భిక్నూర్ మండలంలో పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు ప్రజలు భూ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సుందరయ్య జీవితం దేశ ప్రజలకు ఆదర్శమన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు ఎంపీగా గెలిచి పార్లమెంటుకు సైకిల్ మీద వెళ్లిన ఒకే ఒక్క వ్యక్తి అని ఆయన అన్నారు. సుందర్ రాంరెడ్డిగా ఉన్న ఆయన పేరును సుందరయ్యగా మార్చుకుని హనుమంతుకు వచ్చిన 200 ఎకరాల భూమిని పేద ప్రజలకు ఇచ్చిన మహనీయుడు అన్నారు. స్వాతంత్ర పోరాటం నుంచి భూ పంపిణీ జరిగిన పోరాటాల్లో ఆయన పాల్గొని అనేక నిర్బంధాలను ఎదుర్కొని నిలబడ్డ ప్రజా నాయకుడని అన్నారు. ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాత అయినటువంటి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య పోరాట స్ఫూర్తితో ఈ జిల్లాలో అనే ప్రాంతమైన అసైన్మెంట్ భూములు వాటిని పేద ప్రజలకు అర్హులకు ఇచ్చేంతవరకు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు మండల్ నాయకులు మాడుగుల ప్రవీణ్ పేరం నర్సవ్వ బాబ్జాన్ శ్యామల హనుమాన్లు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం అందుకోవడం కాదు..! ఉద్యోగాలు అందించే స్థాయికి ఎదగాలి: జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి ఎస్. సవిత






కడప, మే 19(భారత శక్తి) : నేటి యువత ఉద్యోగం అందుకునే స్థాయి నుండి ఉద్యోగాలు అందించే స్థాయికి ఎదగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు.సోమవారం కడప ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో ఏర్పాటు కానున్న "స్టార్టప్ కడప ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెంటర్" నిర్మాణానికి జిల్లా ఇంచార్జి మంత్రి సవిత భూమి పూజ, శంఖుస్థాపన చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులు రెడ్డి, జేసీ అదితిసింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ... అభివృద్ధి అంటేనే ప్రతి ఒక్కరికీ గుర్తొచ్చేది చంద్రబాబు నాయుడు అన్నారు. ఆశించే స్థాయి నుండి శాశించే స్థాయికి ఎదగాలంటే ప్రతిఇంటి నుండి ఒక స్టార్ట్ అప్ ఎదగాలనే ఆయన ఆలోచన ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అన్నారు. ఇలాంటి స్టార్ట్ ఆప్ కడప కార్యక్రమాన్ని మన జిల్లాలో ప్రప్రథమంగా ఏర్పాటు కావడం మన అదృష్టం అన్నారు. అధునాతన సదుపాయాలతో అన్ని రకాల మౌలిక వసతులతో రూపుదిద్దుకోనున్న కడప స్టార్ట్ అప్ కేంద్రం.. యువ స్టార్టప్ వ్యవస్థాపకులు, ఫ్రీలాన్సర్లు, చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థల అభివృద్ధికి పునాది వేస్తూ, కడపను వ్యాపార అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దేశగా కీలక పాత్ర పోషించనుందన్నారు. దేశ, విదేశాల్లో స్థిరపడిన కడప జిల్లా వాసుల సహకారంతో, వారిని అనుసంధానం చేసుకుని ఈ స్టార్ట్ అప్ హబ్ ను ముందుకు తీసుకువెళ్తామన్నారు. 25,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో %+%ం3 అంతస్తులతో, పిఈబి టెక్నాలజీ ఆధారంగా ఈ స్టార్ట్ అప్ కేంద్ర భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. స్టార్టప్ కడప కేంద్రం యువతలో నైపుణ్యాలను పెంపొందిస్తూ, నూతన ఆవిష్కరణను ప్రోత్సహించడమే కాక, ఆలోచనలను అభివృద్ధి చెందిన వ్యాపారాల వరకు అన్ని దశల్లో స్టార్టప్‌లకు మద్దతు అందించే లక్ష్యంతో ముందుకెళ్తుందన్నారు. ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, వృత్తిపరమైన వర్క్‌స్పేస్‌లు, సహకార వాతావరణం వంటి అంశాలతో యువతకు అవసరమైన అన్ని వనరులు ఈ కేంద్రం అందించనుందన్నారు. రాయలసీమ జిల్లాల్లోని యువత స్టార్ట్ అప్ కడప సెంటర్ ద్వారా రాష్ట్ర.ప్రభుత్వం అందించే సేవలను సద్వినియోగం చేసుకుని.. వారి కుటుంబాల ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడాలన్నారు.జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. అత్యాధునిక వసతులతో రూ. 10 కోట్లు అంచనా వ్యయంతో ఈ స్టార్ట్ అప్ సెంటర్ నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందుకు గాను స్థానిక షిర్డీసాయి ఏక్ట్రికల్స్ రూ.4 కోట్లు విరాళం అందించిందన్నారు. "స్టార్టప్ కడప" కేవలం ఒక భవనం మాత్రమే కాదని.. ఇది యువత కలలకు రూపురేఖలు ఇచ్చే వేదిక అన్నారు. ఆవిష్కరణ, ఆధునికత, అభివృద్ధికి దిక్సూచిగా ఇది నిలవనుందన్నారు. కడపను పారిశ్రామిక, సాంకేతిక దిశలో ముందుకు నడిపించేందుకు ఇది ఒక మంచి విజ్ఞాన, ఉద్యోగ, ఉపాధి వనరుగా ఉపయోగపడనుందన్నారు. కడప జిల్లా ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరిచే దిశగా.. ఈ పీ-4 స్టార్ట్ అప్ ఎంటర్ప్రెన్యూషిప్ పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన.. నిర్మాణ ప్రాజెక్ట్ కు సంబంధించిన వివరాలను బిల్డింగ్ నమూనా మ్యాపు ద్వారా క్షుణ్ణంగా మంత్రికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి మాట్లాడుతూ... రాయలసీమ ప్రాంత నడిబొడ్డున ఉన్న కడప నగరంలో రూపుదిద్దుకుంటున్న పీ-4 స్టార్ట్ అప్ కడప భవన నిర్మాణం భవిష్యత్తులో యువతకు గొప్ప ఉపాధి వనరుగా మరనుందన్నారు. సాంకేతిక విద్యా నైపుణ్యం ఉన్న ప్రతి విద్యార్థి, యువతకు ఎంతో ఉపయోగకరం అన్నారు. ప్రతి ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఇంటి నుండి ఒక ఎంటర్ప్రెన్యూషిప్ ను తీసుకురావాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలు.. నేటి యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేయనుందన్నారు. ఎంటర్ప్రెన్యూషిప్ ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయడం అభినందనీయం అన్నారు.జేసీ అదితిసింగ్ మాట్లాడుతూ... పారిశ్రామిక ప్రగతికి, యువతలో నూతన ఆవిష్కృత పటిమను, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించబడిన "స్టార్టప్ కడప ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెంటర్" మన జిల్లా యువతకు చేరువలో రూపుదిద్దుకోవడం అదృష్టకరమైన, ఆనందదాయకమైన విషయం అన్నారు.తెదేపా.పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ... కడపలో స్టార్ట్ అప్ సెంటర్ ద్వారా.. స్థానిక యువతలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి.. వారి ఆలోచనలకు సరికొత్త రూపం కల్పిస్తూ ఎంటర్ప్రెన్యూషిప్ అవకాశాలు కల్పించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సరికొత్త ఆలోచనలకు కడప నగరం వేదిక కావడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, పీఆర్, బీసీ సంక్షేమ శాఖ, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో 63 ధరఖాస్తులు ప్రతి ఆర్జీని క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన సమాధానం తెలపాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) మే 19:ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన సమాధానం ఆర్జిదారులకి తెలపాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తుల పై అధికారులు ఒక కార్యాచరణ రూపొందించుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.ప్రభుత్వ కార్యాలయాలకి సంబంధించిన భూముల వివరాలను రెవిన్యూ రికార్డులలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారులకి సూచించారు.మే 22 నుండి 29 వరకు ప్రతి రోజు ఉదయం 9 :00 గంటల నుండి 12:00 గంటల వరకు ఇంటర్ మిడియేట్ మొదటి సంవత్సరం సప్లమెంటరీ పరీక్షలు అలాగే ప్రతి రోజు మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండవ సంవత్సరం సప్లమెంటరి పరీక్షలను అధికారులు సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.

సూర్యాపేట మండలంలో 8 పరీక్ష కేంద్రాలు,కోదాడ మండలంలో 5,హుజూర్ నగర్ లో 1,తిరుమలగిరి మండలం 1, నడిగూడెం మండలం లో 1 , తుంగతుర్తి లో 1,నేరేడు చర్ల మండలం లో 1,మఠంపల్లిలో 1,ఆత్మకూరు (ఎస్ ) లో 1 మొత్తం జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలలో 8758 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు.పరీక్షలు జరిగే ప్రదేశంలో తహసీల్దార్ 144 సెక్షన్ విధించాలని, పరీక్ష కేంద్రాలకి దగ్గర్లో జిరాక్స్ సెంటర్ లు మూసి వేపించాలని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులకి సూచించారు.

ఆర్ టి సీ అధికారులు పరీక్ష కేంద్రాలకి ఒక గంట ముందుగానే విద్యార్థులు చేరుకునేలా బస్సులు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రతి సెంటర్ లో హెల్త్ క్యాంపు




నిర్వహించాలని, విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేయాలని సూచించారు.విద్య సంస్థలకి వేసవి సెలవులు ఉన్నందున పాఠశాల ఆవరణ, టాయిలెట్స్ పరిశుభ్రం చేపించాలని, త్రాగునీటి వసతి ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ చేయకుండా పటిష్టంగా నిర్వహించాలని విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాక్షించారు.

ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య లకి సంబంధించి 27 ధరఖాస్తులు జిల్లా సంక్షేమ అధికారికి 3 ధరఖాస్తులు,జిల్లా పౌర సరఫరాల అధికారికి 3 దరఖాస్తులు, మిగిలిన 30 అర్జీలు వివిధ శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 63 ధరఖాస్తులు వచ్చాయని ఆర్జిలను సంబంధిత అధికారులకి పరిష్కరించుట కొరకు పంపటం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ వివి అప్పారావు,డి ఐ ఈ ఓ భాను నాయక్, డి ఈ ఓ ఆశోక్,డి యం హెచ్ ఓ కోటాచలం, సిపిఓ కిషన్, సంక్షేమ అధికారులు శంకర్, దయానంద రాణి,శ్రీనివాస్ నాయక్, జగదీశ్వర్ రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సుపారీటిడెంట్లు సాయి గౌడ్, శ్రీలత రెడ్డి, వినోద్ కుమార్,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాసన్ ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలు.

హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)మే19:హనుమకొండలోని వాసన్ ఐ కేర్ ఆసుపత్రిలో అత్యధిక సౌకర్యాలు ఉన్నాయని చీఫ్ సర్జన్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రతన్ కుమార్ అన్నారు. హనుమకొండ లోని వాసన్ ఐ కేర్ హాస్పిటల్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అందుబాటులో వైద్య సేవలను అందివ్వడమే లక్ష్యంగా ఆసుపత్రి పని చేస్తుందన్నారు.తెలంగాణల వ్యాప్తంగా అధునాతన



సౌకర్యవంతమైన కంటి సేవలను విస్తరించడానికి దృఢ సంకల్పంతో ఉన్నామన్నారు. గ్లాకోమ, లాసిక్, డయాబెటిక్ రిటినో పతి,అక్యుప్లాస్టిక్ సమస్యలు కార్నియల్, అలర్స్ స్టిట్ న్యూరో, అప్తాల్ మాలజీ వంటి రోగాలను గుర్తించి నయం చేయడంలో శిక్షణ పొందిన వైద్యులు ఉన్నారన్నారు. వాసనకి హాస్పిటల్ మే 25న బ్లూ డే ని పురస్కరించుకొని రూ 5000 రూపాయలు కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. సమావేశంలో డాక్టర్ సర్దార్ ఎం డీ ఖాన్, డాక్టర్ వెంకట్రామ నరసయ్య, డాక్టర్ ఖలీద్ లతీఫ్, డాక్టర్ ప్రమీల, డాక్టర్ రత్నాకర్, డాక్టర్ రాజకుమార్, నవీన్, శ్రావణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.వాసన్ ఐ కేర్ ఆసుపత్రిని పున ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని. హనుమకొండలో ఏర్పాటుచేసిన వాసన ఐ కేర్ ఆసుపత్రిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు.



# సర్కారు దవఖానలో మహిళ న్యాయమూర్తి ప్రసవం.. పండంటి మగ శిశువు జననం

### మహిళలోకానికి ఆదర్శంగా నిలిచిన న్యాయమూర్తి జ్యోతిర్మయి.

### నార్మల్ డెలివరీలతో సర్కార్ దవాఖానాలపై నమ్మకం పెంచిన వైద్య అధికారులు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో సయ్యద్ అలీ,వేములవాడ మే 19 (భారత శక్తి): సర్కారు దవాఖానాల్లో సరైన వైద్యం అందదు..సరిగ్గా పట్టించుకోరు అనే అపోహ చాలా మందిలో ఉంటుంది. సర్కార్ ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య చాలా ఎక్కువగా ఉండటం వల్ల సరైన శ్రద్ధ లభించడం లేదనే భావన చాలా మందికి కలుగుతుంది..సర్కారు దవాఖానాలతో పోలిస్తే.. ప్రైవేట్ ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు, తక్కువ రద్దీ, ఎక్కువ వ్యక్తిగత శ్రద్ధ ఉంటుందని అటువైపే మొగ్గుచూపేవారు.అయితే ఈ అపోహలో పూర్తిగా నిజం లేదని చెప్పాలి.సర్కారు దవాఖానాల్లోనూ చాలా మంది అంకితభావంతో పనిచేసే, నైపుణ్యం కలిగిన వైద్యులు, సిబ్బంది ఉన్నారు.తాజాగా వేములవాడ పట్టణంలోని సర్కారు దవాఖానాలోనే రెండవసారి నార్మల్ డెలివరీ ద్వారా కుమారుడుకి జన్మనిచ్చి మహిళ లోకానికి ఆదర్శంగా నిలిచారు. వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి.తమ మొదటి కాన్పు కూడా వేములవాడ సర్కారు దవాఖాన లో కూతురికి నార్మల్ డెలివరీ ద్వారా జన్మించారు.మళ్ళీ అదే ప్రభుత్వ సర్కారు దవాఖానరు రెండవవ సారి కుమారుడికి జన్మనిచ్చారు న్యాయమూర్తి జ్యోతిర్మయి.ఈ సందర్భంగా వేములవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# పంజాబ్ రూపురేఖల్నే మార్చి.. 11 ఏళ్ల తర్వాత ప్లేఆఫ్స్‌నకు చేర్చి.. ఒకేఒక్కడు శ్రేయస్

ఎలాంటి అంచనాలు లేని జట్టు అది. నిలకడలేమికి మారు పేరుగా ఉండేది. ఎప్పుడూ పేలవ ప్రదర్శనతో కనీసం ప్లేఆఫ్స్ వరకు రాకుండానే వెనుదిరుగుతుండేది. అలాంటి జట్టు అద్భుత ప్రదర్శనతో 11 ఏళ్ల తర్వాత ప్లేఆఫ్స్‌లోకి సగర్వంగా అడుగుపెట్టింది. అందుకు కారణం ఒకే



ఒక్కడు.. అతడే శ్రేయస్ అయ్యర్ (. ఆ జట్టే పంజాబ్ కింగ్స్

%తరచూ కెప్టెన్లు మారుతుండే జట్టు పంజాబ్. అలాంటి జట్టులోకి వచ్చాడు శ్రేయస్ అయ్యర్. సారథ్య బాధ్యతలు చేపట్టి.. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఆ జట్టు రూపురేఖలనే మార్చివేశాడు. అటు బ్యాట్‌తో, ఇటు కెప్టెన్సీతో ఆకట్టుకుంటూ.. తన జట్టును అద్భుతంగా ముందుకు నడిపిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలను నమోదు చేసింది ఆ జట్టు.

సారథిగా ఒకేఒక్కడు..

ఇక ఏ జట్టుకు సారథ్య బాధ్యతలు వహించినా.. తనదైన వ్యూహాలతో అద్భుతంగా ముందుకునడిపిస్తాడు శ్రేయస్. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకూ మూడు వేర్వేరు జట్లకు సారథ్యం వహించి వాటిని ప్లేఆఫ్స్‌నకు చేర్చిన ఏకైక కెప్టెన్ శ్రేయస్ అయ్యరే. గతంలో దిల్లీని కూడా తన సారథ్యంలోనే ప్లేఆఫ్స్‌నకు చేర్చాడు. అతడి సత్తాను చెప్పేవి ఈ గణాంకాలే. గత సీజన్‌లో కోల్‌కతాకు సారథ్యం వహించి.. ఆ జట్టుకు టైటిల్ కూడా అందించాడు. అయినప్పటికీ ఆ జట్టు వదులుకోవడంతో.. మెగా వేలంలో పంజాబ్ రూ.26.75 కోట్లకు దక్కించుకుంది. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. జట్టును అద్భుత రీతిలో నడిపిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు.

బ్యాట్‌తోనూ..

సారథి అంటే జట్టును నడిపించడమే కాదు.. జట్టు విజయాల్లో తనవంతు పాత్ర కూడా ఉండాలి. ఈ విజయ సూత్రాన్ని నిరూపిస్తూ ముందుకుసాగుతున్నాడు శ్రేయస్. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అయ్యర్.. ఇప్పటివరకూ 435 పరుగులు చేశాడు. అందులో ఒక ఇన్నింగ్స్‌లో శతకానికి(97లి) చేరువగా వచ్చాడు. ఆ మ్యాచ్‌లో సెంచరీ చేసే అవకామున్నా.. జట్టు కోసమే నిలబడ్డాడు.

అనుకున్న గుర్తింపు దక్కిందా..?

కోల్‌కతాను విజేతగా నిలబెట్టినా శ్రేయస్‌కు రావాల్సిన గుర్తింపు రాలేదనే విమర్శలూ ఉన్నాయి. ఎందుకంటే.. ఆ జట్టు అతడిని ఆ తర్వాత వదిలేసుకుంది. కోల్‌కతా టైటిల్ విజయంలో అప్పటి మెంటార్ గౌతమ్ గంభీర్‌కే ఎక్కువ క్రెడిట్ దక్కిందనే వాదనలూ ఉన్నాయి. ఈ అంశం పైనే తాజాగా క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ స్పందించాడు. "గత సీజన్‌లో కోల్‌కతాను టైటిల్ విజేతగా నిలబెట్టినా.. శ్రేయస్‌కు తగిన గుర్తింపు లభించలేదు. ఆ ప్రశంసలు మరొకరికి దక్కాయి. జట్టు విజయాల్లో ప్రధాన పాత్ర పోషించేది కెప్టెనే. డగౌట్‌లో కూర్చున్న వ్యక్తి కాదు. ఈ ఏడాది చూడండి.. శ్రేయస్‌కు మంచి పేరు వస్తోంది. కోచ్ రిక్కీ పాంటింగ్‌కు ఎవరూ క్రెడిట్ ఇవ్వడం లేదు" అంటూ గావస్కర్ పరోక్షంగా అప్పటి కోల్‌కతా మెంటార్ గౌతమ్ గంభీర్‌పై వ్యాఖ్యలు చేశాడు.

ఛాంపియన్స్ ట్రోఫీలోనూ..

ఐపీఎల్‌లోనే కాదు.. గత ఛాంపియన్స్ ట్రోఫీలోనూ టీమ్ఇండియా తరఫున అద్భుత ప్రదర్శన చేశాడు శ్రేయస్. టీమ్ఇండియా టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. మరి శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలో పంజాబ్ తొలిసారి టైటిల్ గెలవాలని ఆ జట్టు అభిమానులు కోరుకుంటున్నారు.

# 'ఆపరేషన్ సిందూర్' సమయంలో మా అమ్మానాన్న పీఓకేలోనే: మొయిన్ అలీ



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలపై భారత్ మెరుపు దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. అయితే ఈ 'ఆపరేషన్ సిందూర్ ' సమయంలో తన తల్లిదండ్రులు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోనే ఉన్నారని ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్, కోల్‌కతా నైట్ రైడర్స్ ఆటగాడు మొయిల్ అలీ తెలిపాడు. ఆ క్షణాలు చాలా ఆందోళనకు గురి చేశాయని పేర్కొన్నాడు. ఈ మేరకు ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ఆ ం

"ఆ సమయంలో (ఆపరేషన్ సిందూర్) నా తల్లిదండ్రులు పీఓకేలోనే ఉన్నారు. వారున్న చోటు నుంచి గంట ప్రయాణ దూరంలో ఉండే ప్రాంతంలో దాడులు జరిగాయి. చూస్తుండగానే పరిస్థితులు తీవ్రంగా మారాయి. యుద్ధం మధ్యలో చిక్కుకున్నామని వారికి అర్థమైంది. అయితే, అదృష్టవశాత్తూ వారున్నచోట క్షిపణి దాడులు జరగలేదు. వెంటనే అందుబాటులో ఉన్న ఒక్క విమానం ఎక్కి వారు ఆ ప్రాంతాన్ని వీడారు. వారు క్షేమంగా బయటకు రావడంతో ఊపిరి పీల్చుకున్నా" అని మొయిన్ అలీ తెలిపాడు.

ఇక, ప్రస్తుతం మొయిన్ అలీ భారత్‌లో ఐపీఎల్‌లో భాగమైన సంగతి తెలిసిందే. భారత్-పాక్ ఉద్రిక్తతలతో ఈ టోర్నీ అర్ధంతరంగా ఆగిపోవడంతో అతడు స్వదేశానికి వెళ్లిపోయాడు. ఐపీఎల్ పునఃప్రారంభమైనప్పటికీ.. అతడు తిరిగి కోల్‌కతా జట్టులో చేరలేదు. మొయిన్ అలీ పూర్వీకులు ప్రస్తుతం పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న మీర్పూర్ ప్రాంతానికి చెందినవారు. అతడి తాత చిన్నతనంలోనే ఇంగ్లాండ్‌కు వలసవెళ్లి అక్కడే స్థిరపడ్డారు. అనంతరం బ్రిటన్ జాతీయురాలిని వివాహం చేసుకున్నారు. మొయిన్ అలీ బర్మింగ్హామ్‌లో జన్మించాడు.

# ఒక్క దెబ్బకు మూడు బెర్తులు



సాయి సుదర్శన్ (108 నాటౌట్)

శుభమన్ గిల్ (93 నాటౌట్)

దిల్లీ ఐపీఎల్-18లో ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగుతున్న సమయంలో.. గుజరాత్ టైటాన్స్ ఒక్క దెబ్బతో మూడు బెర్తులు ఖాయం చేసింది. ఆదివారం దిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 200 లక్ష్యాన్ని ఒక్క వికెట్టూ కోల్పోకుండా, ఒక ఓవర్ మిగిలుండగానే ఛేదించేసిన టైటాన్స్.. 18 పాయింట్లతో ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. నాలుగు జట్లకు మించి 17, అంతకంటే ఎక్కువ పాయింట్లు సాధించే అవకాశం లేకపోవడంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (17), పంజాబ్ కింగ్స్ (17) సైతం ముందంజ వేశాయి. ఇక చివరి బెర్తు కోసం ముంబయి, దిల్లీ, లఖ్‌నవూల మధ్య పోటీ నెలకొంది.

గుజరాత్ టైటాన్స్ అదరగొట్టింది. తొమ్మిదో విజయంతో ఐపీఎల్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ దిల్లీ క్యాపిటల్స్‌ను 10 వికెట్ల తేడాతో చిత్తు చేసిన ఆ జట్టు.. ప్లేఆఫ్స్‌లో అడుగుపెట్టింది. రాహుల్ (112 నాటౌట్‌బీ 65 బంతుల్లో 14ఐ4, 4ఐ6) మెరుపు శతకంతో మొదట దిల్లీ 3 వికెట్లకు 199 పరుగులు చేసింది. సాయి సుదర్శన్ (108 నాటౌట్‌బీ 61 బంతుల్లో 12ఐ4, 4ఐ6), శుభమన్ గిల్ (93 నాటౌట్‌బీ 53 బంతుల్లో 3ఐ4, 7ఐ6) చెలరేగడంతో లక్ష్యాన్ని గుజరాత్ 19 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా అలవోకగా ఛేదించింది.

ఛేదన అలవోకగా..: లక్ష్యం చిన్నదేమీ కాదు. కానీ సూపర్ ఫామ్‌లో ఉన్న గుజరాత్ ఓపెనర్లు సాయి సుదర్శన్, కెప్టెన్ గిల్ మరోసారి అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. వీళ్లిద్దరూ విపరీతంగా ఏమీ రెచ్చిపోలేదు.. అలవోకగా బౌండరీలు రాబడుతూ ప్రశాంతంగా పనిపూర్తి చేశారు. మొదట్లో సుదర్శన్ దూకుడు ప్రదర్శిస్తే.. ఆ తర్వాత గిల్ రెచ్చిపోయాడు. ఆటగాళ్లిద్దరూ చక్కని షాట్లతో అలరించారు. ఆరంభంలో దూకుడుగా ఆడి ఇన్నింగ్స్‌కు ఊపునిచ్చింది సుదర్శనే. గిల్ ఎక్కువగా సింగిల్స్ తీస్తూ అతడికి సహకరించాడు. ఇన్నింగ్స్ రెండో ఓవర్లో నటరాజన్ బౌలింగ్‌లో సుదర్శన్ వరుసగా 6, 4, 4 బాదేశాడు. ఆ తర్వాత కూడా చక్కగా బ్యాటింగ్ చేసిన అతడు.. ఎనిమిదో అక్షర్ బౌలింగ్‌లో ఫోర్ అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. క్రమంగా గిల్ గేర్ మార్చగా.. సుదర్శన్ అతడికి సహకరించాడు. కళ్లు చెదిరే షాట్లతో అలరించిన గిల్.. అక్షర్, కుల్‌దీప్, విప్రాజ్ ఓవర్లలో సిక్స్‌లు దంచేశాడు. 11 ఓవర్లు ముగిసే సరికి 104/0తో టైటాన్స్ లక్ష్యం దిశగా సాగింది. గిల్ మరింత జోరుగా పెంచడం, మరోవైపు సుదర్శన్ కూడా బ్యాటుకు పనిచెప్పడంతో 15 ఓవర్లు ముగిసే సరికి 154/0తో ఆ జట్టు తిరుగులేని స్థితిలో నిలిచింది. ఆఖరి 5 ఓవర్లలో 46 పరుగులు చేయాల్సిన స్థితిలో లక్ష్యం తేలికైపోయింది. ఆ తర్వాత కూడా దిల్లీ బౌలర్లు ఎలాంటి ప్రభావం చూపలేకపోయారు. అలవోకగా షాట్లు ఆడుకుంటూ పోయిన గిల్, సుదర్శన్ నాటకీయతకు అవకాశం లేకుండా పని పూర్తి చేశారు. సుదర్శన్ 56 బంతుల్లో శతకాన్నందుకున్నాడు.

మెరిసిన రాహుల్: అంతకుముందు దిల్లీ ఇన్నింగ్స్‌లో రాహుల్ ఆటే హైలైట్. నెమ్మదిగా మొదలెట్టినా.. క్రమంగా వేగాన్ని అందుకున్న అతడు, ఆ జట్టు గట్టి లక్ష్యాన్ని నిర్దేశించడంలో కీలక పాత్ర పోషించాడు. దిల్లీ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్‌గా వచ్చిన రాహుల్.. మొదట్లో షాట్లు ఆడేందుకు కష్టపడ్డాడు. గుజరాత్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో మరో ఓపెనర్ డుప్లెసిస్ (5) కూడా ఇబ్బందిపడ్డాడు. చివరికి నాలుగో ఓవర్లో అర్షద్ ఖాన్ బౌలింగ్‌లో అతడు వెనుదిరిగాడు. ఆ ఓవర్ ముగిసే సరికి దిల్లీ స్కోరు 19 పరుగులే. అయితే ఎదుర్కొన్న తొలి 18 బంతుల్లో 19 పరుగులే చేసిన రాహుల్.. ఆ తర్వాత జోరు పెంచాడు. ఆరో ఓవర్లో చెలరేగిపోయాడు. రబాడ బౌలింగ్‌లో రెండు సిక్స్‌లు, ఫోర్ దంచేశాడు. మరోవైపు ప్రసిద్ధ్ ఓవర్లో పోరెల్ (30బీ 19 బంతుల్లో 1ఐ4, 3ఐ6) ఫోర్, సిక్స్ కొట్టేశాడు. రషీద్ బంతిని బౌండరీకి తరలించి రాహుల్ అర్ధశతకం (35 బంతుల్లో) పూర్తి చేయగా.. 10 ఓవర్లు ముగిసే సరికి దిల్లీ 81/1తో నిలిచింది. ఆ తర్వాత రబాడ ఓవర్లో పోరెల్, సిక్స్ చెరో సిక్స్ దంచారు. సాయికిశోర్ ఓవర్లోనూ ఓ సిక్స్ కొట్టిన పోరెల్.. ఆ తర్వాతి బంతికే వెనుదిరగడంతో 90 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ దశలో అక్షర్ పటేల్ (25బీ 16 బంతుల్లో 2ఐ4, 1ఐ6)తో రాహుల్ మరో విలువైన భాగస్వామ్యాన్ని (26 బంతుల్లో 45) నమోదు చేశాడు. అతడు సాయికిశోర్ బౌలింగ్‌లో వరుసగా మూడు ఫోర్లు కొట్టాడు. అక్షర్ కూడా బ్యాట్ ఝుళిపించాడు. అక్షర్ 17వ ఓవర్లో ఔటైనా.. స్టబ్స్ (21 నాటౌట్)తో కలిసి రాహుల్ చెలరేగడంతో ఆఖరి 3 ఓవర్లలో దిల్లీ 41 పరుగులు రాబట్టింది. ప్రసిద్ధ్ వేసిన ఇన్నింగ్స్ 19వ ఓవర్లో సూపర్ సిక్స్‌తో 98కు చేరుకున్న రాహుల్.. ఫోర్‌తో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. రాహుల్-స్టబ్స్ జంట అభేద్యమైన 4వ వికెట్‌కు 22 బంతుల్లో 48 పరుగులు జోడించింది.

దిల్లీ ఇన్నింగ్స్: రాహుల్ నాటౌట్ 112బీ డుప్లెసిస్ (సి) సిరాజ్ (బి) అర్షద్ 5బీ పోరెల్ (సి) బట్లర్ (బి) సాయికిశోర్ 30బీ అక్షర్ (సి) సాయికిశోర్ (బి) ప్రసిద్ధ్ 25బీ స్టబ్స్ నాటౌట్ 21బీ ఎక్స్‌ట్రాలు 6 మొత్తం: (20 ఓవర్లలో 3 వికెట్లకు) 199బీ వికెట్ల పతనం: 1-16, 2-106, 3-151బీ బౌలింగ్: సిరాజ్ 4-0-37-0బీ అర్షద్ ఖాన్ 2-0-7-1బీ రబాడ 2-0-34-0బీ ప్రసిద్ధ్‌కృష్ణ 4-0-40-1బీ రషీద్ ఖాన్ 4-0-32-0బీ సాయికిశోర్ 4-0-47-1

గుజరాత్ ఇన్నింగ్స్: సాయి సుదర్శన్ నాటౌట్ 108బీ గిల్ నాటౌట్ 93బీ ఎక్స్‌ట్రాలు 4 మొత్తం: (19 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా) 205బీ బౌలింగ్: అక్షర్ 3-0-35-0బీ నటరాజన్ 3-0-49-0బీ ముస్తాఫిజుర్ 3-0-24-0బీ చమీర 2-0-22-0బీ విప్రాజ్ నిగమ్ 4-0-37-0బీ కుల్‌దీప్ 4-0-37-0

# గిల్-సుదర్శన్ జంట తిరుగులేని ఆధిపత్యం.. ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించిన గుజరాత్



ఈ ఐపీఎల్ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ అదరగొడుతోంది. దిల్లీపై ఘన విజయాన్ని నమోదు చేసి ప్లేఆఫ్స్‌లోకి దూసుకెళ్లడమే కాకుండా.. గొప్ప రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. సాయి సుదర్శన్ (, శుభ్‌మన్ గిల్‌ఓపెనింగ్ భాగస్వామ్యంతో ప్రత్యర్థులపై తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న ఆ జట్టు.. ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించింది. వికెట్ కోల్పోకుండా 200 పరుగులు ఛేజ్ చేసిన జట్టుగా నిలిచింది.

దిల్లీతో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఓపెనర్లు సాయి సుదర్శన్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. మరో బ్యాటర్‌కు పని చెప్పకుండా.. దిల్లీ నిర్దేశించిన లక్ష్యాన్ని 19 ఓవర్లలోనే ఓపెనర్లు పూర్తి చేశారు. సాయి సుదర్శన్ (108) సెంచరీతో అలరించగా.. గిల్ (93) కూడా అద్భుత ప్రదర్శన చేశాడు. ఈ క్రమంలో గుజరాత్ పలు రికార్డులు నమోదు చేసింది.

ఐపీఎల్ చరిత్రలో వికెట్ నష్టపోకుండా 200 కంటే ఎక్కువ పరుగులు ఛేదించిన జట్టుగా గుజరాత్ నిలిచింది. అంతకుముందు ఈ రికార్డు కోల్‌కతా పేరిట ఉండేది. 2017 సీజన్‌లో గుజరాత్ లయన్స్‌పై వికెట్ నష్టపోకుండా కోల్‌కతా 184 పరుగులు ఛేదించింది.

ఐపీఎల్ చరిత్రలో ఎక్కువ పరుగులు నమోదు చేసిన భారతీయ జంట కూడా గిల్, సుదర్శన్ జోడీయే. వీరు ఈ సీజన్‌లో ఇప్పటివరకు 839 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఆ తర్వాత ఈ జాబితాలో శిఖర్ ధావన్, పృథ్వీ షా(744) జంట ఉంది.

అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం నమోదు చేసిన జాబితాలో గిల్-సుదర్శన్ జంట మరోసారి చేరింది. గత సీజన్‌లో ఓ మ్యాచ్‌లో 210 పరుగులు నమోదు చేసిన ఈ జంట రెండో స్థానంలో నిలవగా.. తాజాగా 205 పరుగులతో మూడో స్థానంలోనూ ఈ జంటే నిలిచింది. ఇక ఈ జాబితాలో 210 పరుగులతో కేఎల్ రాహుల్, డికాక్ (లఖ్‌నవూ-2022) జంట తొలి స్థానంలో ఉంది.

ఇక ఈ సీజన్‌లో 9 విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలోకి దూసుకెళ్లి ప్లేఆఫ్ బెర్త్ ఖరారు చేసుకున్న గుజరాత్.. మరోసారి టైటిల్ సాధించే దిశగా సాగుతోంది.

# హెడ్‌కు కరోనా



లఖ్‌నవూ: కరోనా.. ఈ మాట విని చాలా రోజులైంది. సింగపూర్ లాంటి దేశాల్లో మళ్లీ విజృంభిస్తున్న ఈ వైరస్.. ఐపీఎల్‌ను తాకింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ కరోనా బారిన పడ్డాడు. భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతల కారణంగా ఆస్ట్రేలియాకు వెళ్లిపోయిన హెడ్.. ఈ వైరస్ కారణంగా ప్రస్తుతం అక్కడే ఉండిపోయాడు. సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తిరిగి భారత్‌కు వచ్చేయగా.. అనారోగ్యంతో ఉన్న హెడ్ ఇంకా బయల్దేరలేదు. సోమవారం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో సన్‌రైజర్స్ తలపడాల్సి ఉంది. సోమవారం ఉదయం నాటికి అతడు భారత్‌కు వచ్చే అవకాశాలున్నాయి. "హెడ్ కాస్త ఆలస్యంగా భారత్‌కు వస్తున్నాడు. అతడు కరోనాతో బాధపడుతున్నాడు. అందుకే ప్రస్తుతం ప్రయాణించట్లేదు. అతడు వచ్చాక పరిస్థితిని బట్టి ఆడించాలో లేదో నిర్ణయం తీసుకుంటాం" అని సన్‌రైజర్స్ కోచ్ వెటోరి తెలిపాడు.

# సుప్రీంలో టెల్కోలకు షాక్.. వొడాఫోన్ ఐడియా షేర్లు డౌన్




టెలికాం సంస్థలకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. సర్దుబాటు చేసిన స్థూల రాబడి బకాయిల నుంచి ఊరట కల్పించాలంటూ టెలికాం కంపెనీలు దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. దీంతో వొడాఫోన్ ఐడియా షేర్లు కుప్పకూలాయి. సోమవారం ఇంట్రాడేలో వీఐ షేర్లు 10 శాతం క్షీణించాయి. మధ్యాహ్నం 1:50గంటల సమయంలో ఎన్ఎస్ఈలో షేర్లు 8.28 శాతం నష్టంతో కదలాడుతున్నాయి.

ఏజీఆర్ బకాయిలపై వడ్డీ, పెనాల్టీలు, పెనాల్టీలపై వడ్డీ నుంచి తమకు మినహాయింపు కల్పించాలని టెలికాం సంస్థలు వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్, టాటా టెలీ సర్వీసెస్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటీషన్‌ను కొట్టివేసింది. ఈ నిర్ణయంతో టెలికాం సంస్థలపై భారం పడనుందన్న భయంతో షేర్లు ఒత్తిడికి గురవుతున్నాయి. వీఐ షేర్లు నష్టాల్లో ట్రేడవుతుండగా.. భారతీ ఎయిర్‌టెల్ షేర్లు ఫ్లాట్‌గా కదలాడుతున్నాయి.

# కో-లివింగ్ ఆపరేటర్ల విస్తరణ జోరు



దిల్లీ: దేశంలో కో-లివింగ్ ఆపరేటర్ల విస్తరణ జోరు కొనసాగుతోంది. 2015 తర్వాత గత పదేళ్లలో ఈ సంస్థలు 980 మిలియన్ డాలర్లు(దాదాపు రూ.8,300 కోట్లు) సమీకరించాయని స్థిరాస్తి కన్సల్టెంట్ సంస్థ కొలియర్స్ ఇండియా వెల్లడించింది. అద్దె వసతులకు గిరాకీ పెరగడమే ఇందుకు కారణమని పేర్కొంది. భారత కో-లివింగ్ మార్కెట్ స్థిరమైన వృద్ధి సాధిస్తోందని, గత కొన్నేళ్లలో గిరాకీ బలంగా పుంజుకుందని తెలిపింది. ప్రథమ శ్రేణి, ఎంపిక చేసిన ద్వితీయ శ్రేణి నగరాల్లో విస్తరణ కోసం ఆపరేటర్లు సిద్ధమవుతున్నట్లు వివరించింది. 'భారత కో-లివింగ్ రంగం తదుపరి దశ వృద్ధిలోకి వెళ్తోంది. బలమైన భౌగోళిక మూలాలు, ఫ్లెక్సిబుల్, కమ్యూనిటీ కేంద్రీకృత జీవనానికి ప్రాధాన్యత పెరగడం ఇందుకు కలిసొస్తున్నాయి' అని కొలియర్స్ ఇండియా సీఈఓ బాదల్ యాగ్నిక్ వెల్లడించారు.

వ్యవస్థీకృత కో-లివింగ్ మార్కెట్‌లో దాదాపు 3 లక్షల పడకలు ఉన్నట్లు కొలియర్స్ అంచనా వేసింది. భారీగా నిధుల సమీకరణ ద్వారా పెట్టుబడిదార్ల విశ్వాసం, దీర్ఘకాలంలో వృద్ధి సత్తాను చూపుతున్నాయి. 2018, 2019లో కో-లివింగ్ రంగం 205 మి.డాలర్లు, 220 మి.డాలర్లు చొప్పున సమీకరించాయి. 2021లో ఇవి 142.1 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. సంప్రదాయ నివాస ఆస్తులపై 2-5 శాతం రాబడి వస్తుంటే, కో-లివింగ్ ద్వారా దాదాపు 10 శాతం ప్రతిఫలాన్ని సంస్థాగత మదుపర్లు పొందుతున్నారు.

# స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు భళా



దిల్లీ: గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో దేశం నుంచి ఎక్కువగా ఎగుమతి అయిన వస్తువుల్లో స్మార్ట్‌ఫోన్లు అగ్రస్థానంలో నిలిచాయి. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాల ఎగుమతుల బిల్లు కంటే అధిక విలువైన స్మార్ట్‌ఫోన్లే వివిధ దేశాలకు తరలి వెళ్లాయి. గత మూడేళ్ల వ్యవధిలో అమెరికాకు స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 5 రెట్లు అధికం కాగా, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. 2024-25లో భారత స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 55% వృద్ధితో 24.14 బిలియన్ డాలర్ల (రూ.2 లక్షల కోట్ల)కు చేరాయి. 2022-23లో ఇవి 10.96 బి.డాలర్లుగా, 2023-24లో 15.57 బి.డాలర్లుగా ఉన్నాయి. భారత్ నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు పెరిగిన దేశాల్లో అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్ ఉన్నాయి. అమెరికాకు స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2022-23లో 2.16 బి.డాలర్లు, 2023-24లో 5.57 బి.డాలర్లుగా ఉండగా.. 2024-25లో 10.6 బి.డాలర్లకు వృద్ధి చెందాయి. ప్రధానంగా ఐఫోన్ ఎగుమతులు గణనీయంగా పెరగడం ఇందుకు కారణం.

జపాన్‌కు స్మార్ట్‌ఫోన్ సరఫరాలు 2022-23లో 120 మి.డాలర్లుగా ఉండగా, 2024-25లో 520 మి.డాలర్లకు చేరాయి. ఇదే సమయంలో నెదర్లాండ్స్‌కు ఎగుమతులు 1.07 బి.డాలర్ల నుంచి 2.2 బి.డాలర్లకు, ఇటలీకి 720 మి.డాలర్ల నుంచి 1.26 బి.డాలర్లకు పెరిగాయి. చెక్ రిపబ్లిక్‌కు స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 650 మి.డాలర్ల నుంచి 1.17 బి.డాలర్లకు చేరినట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి.

ప్రభుత్వం చేపట్టిన ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాల (పీఎల్ఐ) పథకంతో స్మార్ట్‌ఫోన్ తయారీలోకి పెట్టుబడులు తరలి వచ్చాయి. ఫలితంగా దేశీయంగా తయారీ/అసెంబ్లింగ్ పెరగడంతో పాటు అంతర్జాతీయ సరఫరా వ్యవస్థల్లో మనదేశ స్థానం మరింత ఏకీకృతం కావడానికి దోహదపడింది.

2024-25లో కట్ అండ్ పాలిష్ట్ వజ్రాల ఎగుమతులు 13.29 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో మన దేశానికి నాలుగో స్థానం

దిల్లీ: సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో ప్రపంచంలోనే మనదేశం నాలుగో స్థానానికి చేరినట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ తెలిపింది. 2024-25లో మనదేశం నుంచి 130 దేశాలకు సముద్ర ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. 2014-15లో మన ఉత్పత్తులు తరలి వెళ్లిన దేశాల సంఖ్య 105గా ఉంది. 2014-15లో 10.51 లక్షల మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తులు ఎగుమతి కాగా.. 2024-25లో 16.85 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగాయి. అధునాతన ఆక్వా పద్ధతులు, శీతల గిడ్డంగులు - రవాణా మౌలిక సదుపాయాలు పెరగడం, సాగు-నిల్వలో అంతర్జాతీయ ప్రమాణాలను అనుసరించడం వంటివి ఇందుకు దోహదపడ్డాయి. 2014-15లో దేశ సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు 5.4 బి.డాలర్లు కాగా, 2024-25లో 7.2 బి.డాలర్లకు వృద్ధి చెందాయి. ప్రపంచ సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో 2014-15లో మన దేశం 8వ స్థానంలో ఉంది. ఈ సమయంలో భారత్ వార్షిక సమ్మిళిత వృద్ధి రేటు (సీఏజీఆర్) 3.15 శాతంగా ఉంది. ప్రపంచ సగటు వృద్ధి రేటు 2.7 శాతం కంటే ఇది ఎక్కువ.

# సైన్యం చేతిలో డ్రోనాయుధాలు



భారతదేశ రక్షణ రంగంలో డ్రోన్లు విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాయి. సరిహద్దు నిఘా, యుద్ధ వ్యూహాలు, సరిహద్దులోని బలగాలకు సామగ్రి సరఫరా, ఉగ్రవాదుల గుర్తింపు కార్యకలాపాల్లో సైనిక సామర్థ్యాన్ని డ్రోన్లు గణనీయంగా పెంచుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), అధునాతన సెన్సార్లు, శక్తిమంతమైన కెమేరాలతో కూడిన డ్రోన్లు ఇప్పుడు భారత సైన్యానికి నమ్మకమైన తోడుగా నిలుస్తున్నాయి. ఇటీవలి భారత-పాక్ ఉద్రిక్తతల సమయంలో శత్రు దేశంలోని కొన్ని కీలక స్థావరాలను దెబ్బతీయడంలో ఆత్మాహుతి డ్రోన్లు కీలక భూమిక పోషించిన సంగతి చూశాం. గతంతో పోలిస్తే భారత డ్రోన్ పరిశ్రమ గణనీయమైన పురోగతి సాధించింది. ఇది మరింత ముందుకు వెళ్లేందుకు ఆంక్షలు, సాంకేతిక పరిమితులు, సైబర్ సెక్యూరిటీల్లాంటి సవాళ్లు ఉన్నాయి.

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ) మానవ రహిత విమానం రుస్తుం సిరీస్ డ్రోన్‌లను అభివృద్ధి చేస్తోంది. మధ్యస్థ ఎత్తులో ఎక్కువ సమయం ప్రయాణించేలా దీన్ని రూపొందించారు.

అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ వంటి ప్రముఖ సంస్థలూ అధునాతన డ్రోన్ల తయారీని చేపడుతున్నాయి. వీటిని సరిహద్దులో నిఘా, యుద్ధం, సామగ్రి చేరవేత తదితరాల కోసం రూపొందిస్తున్నారు.

ఆపరేషన్ సిందూర్‌లో ఇజ్రాయెల్ సాంకేతికత సహాయంతో బెంగళూరు అంకురం తయారు చేసిన స్కైస్ట్రైకర్ ఆత్మాహుతి డ్రోన్లను సైన్యం వినియోగించింది.

హైదరాబాద్‌కు చెందిన మారుత్ డ్రోన్స్‌లాంటివీ సైన్యానికి అవసరమైన సరకులు, ఔషధాల సరఫరాలో కీలకంగా పనిచేశాయి.

సాంకేతిక ఆవిష్కరణలూ ఈ రంగాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. స్వార్మ్ డ్రోన్ సాంకేతికతతో ఒకే సమయంలో అనేక డ్రోన్‌లను సమన్వయం చేసే సామర్థ్యం ఉంటుంది. ఇది రక్షణ వ్యూహాలను మార్చేస్తుంది. హెచ్‌సీఎల్ టెక్‌తో కలిసి ఐఐటీ గువాహటి ఇందుకోసం ఏఐ ఆధారిత అల్గారిథమ్‌లను అభివృద్ధి చేస్తోంది. ఇవి డ్రోన్ల స్వయంప్రతిపత్తిని మెరుగుపరుస్తాయి. అంతేకాకుండా 5జీ కనెక్టివిటీ డ్రోన్లు.. చూస్తున్నదాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయగలవు.

ప్రోత్సాహకాలు ఇలా..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రోన్ రంగానికి తగిన ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. 2024లో ప్రవేశపెట్టిన డ్రోన్ శక్తి పథకం రక్షణ డ్రోన్ల అభివృద్ధికి నిధులను కేటాయించింది. అంకురాలకు రాయితీలు, పరిశోధనల కోసం గ్రాంట్లనూ అందిస్తోంది. బెంగళూరు, నోయిడాల్లో ఏర్పాటు చేసిన డ్రోన్ ఇన్నోవేషన్ హబ్‌లు, ఈ రంగంలోని డ్రోన్లకు, పరిశోధన సంస్థలకు సాంకేతిక మద్దతు అందిస్తున్నాయి.

సవాళ్ల సుడిలో..

డ్రోన్ల రంగంలో వృద్ధి కనిపిస్తున్నప్పటికీ పలు సవాళ్లనూ ఎదుర్కొంటోంది.

డ్రోన్ల వినియోగం, పరీక్ష, ఎగుమతులకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) వీటి గగన వినియోగంపై విధించిన కఠిన నిబంధనలు.

అనుమతుల ప్రక్రియలతో అంకురాలకు ఆర్థిక భారం.

అధునాతన డ్రోన్లకు అవసరమైన కీలక విడి భాగాలు, సెన్సార్లు, లిథియం-అయాన్ బ్యాటరీలు, సెమీకండక్టర్ చిప్‌ల కోసం చైనా, అమెరికా, ఐరోపాలపై ఆధారపడాల్సి రావడం.

సైబర్ సెక్యూరిటీ ఈ రంగంలో మరో ముఖ్యమైన సమస్య. ఏఐ-ఆధారిత డ్రోన్లు హ్యాక్ చేయడం, రిమోట్ హైజాకింగ్ లేదా సిగ్నల్ జామ్‌లాంటి వాటికి గురయ్యే ప్రమాదం.

అవకాశాలెన్నో...

భారత డ్రోన్ మార్కెట్ విలువ 2030 నాటికి 23 బిలియన్ డాలర్ల(సుమారు రూ.2లక్షల కోట్ల)కు చేరుకుంటుందని అంచనా. ఇందులో రక్షణ డ్రోన్లదే అధిక వాటా. వ్యవసాయం, లాజిస్టిక్స్, విపత్తు నిర్వహణ, మౌలిక వసతుల పర్యవేక్షణ విభాగాల్లోనూ డ్రోన్లకు గిరాకీ అధికంగా ఉంటోంది. ఈ గిరాకీని తీర్చేందుకు కేంద్రం డ్రోన్ల తయారీ కోసం ప్రత్యేక పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటు చేయాలని ప్రణాళికలను చేస్తోంది. పలు అంతర్జాతీయ సంస్థలూ ఇక్కడి సంస్థలతో ఒప్పందాలను కుదుర్చుకుంటున్నాయి. ఇవన్నీ భవిష్యత్తులో మన దేశాన్ని డ్రోన్ ఎగుమతి హబ్‌గా మార్చేందుకు దోహదం చేస్తాయని చెప్పొచ్చు. ఈ రంగంలో వేలాది కొత్త ఉద్యోగాలూ వస్తున్నాయి. ముఖ్యంగా ఇంజినీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, తయారీ రంగాల్లో నిపుణులకు గిరాకీ అధికంగా ఉంటోంది.

# అప్పర్ సర్క్యూట్ తాకిన జెన్ టెక్నాలజీస్ షేర్లు.. దివీస్ ల్యాబ్స్ షేర్లు 4% జంప్

రక్షణ రంగ ఉత్పత్తుల సంస్థ జెన్ టెక్నాలజీస్ షేర్లు నేడు ట్రేడింగ్ సెషన్‌లో రాణించాయి. ఎన్ఎస్ఈలో ఒక్కో షేరు 5 శాతం పెరిగి రూ.1,884.50 దగ్గర అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో మెరుగైన వృద్ధిని నమోదు చేసినట్లు కంపెనీ తాజా ఫలితాల్లో వెల్లడించింది. దీంతో కొనుగోళ్లు వెల్లువెత్తడంతో షేర్లు అప్పర్ సర్క్యూట్ తాకాయి.

గత ఆర్థిక సంవత్సరం జనవరి-మార్చి మధ్య కాలంలో రూ.349.74 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో నమోదైన రూ.144.04 కోట్లతో పోలిస్తే ఏకంగా 129.8 శాతం వృద్ధిని నమోదు చేసింది. నికర లాభం రూ.37.58 కోట్ల నుంచి రూ.113.74 కోట్లకు చేరింది. మొత్తం ఆర్థిక సంవత్సరం(2024-25)లో ఆదాయం రూ.1032.02 కోట్లు, నికర లాభం రూ.299.33 కోట్లుగా ఉన్నాయి.

దివీస్ ల్యాబ్స్ షేర్లు 5% జంప్

ప్రముఖ ఔషధ కంపెనీ దివీస్ లెబొరేటరీస్ నాలుగో త్రైమాసిక ఫలితాల్లో




మెరుగైన వృద్ధిని నమోదు చేసింది. దీంతో సోమవారం ట్రేడింగ్ సెషన్‌లో షేర్లు రాణిస్తున్నాయి. ఫలితాలకు తోడు బ్రోకరేజీ సంస్థలు మెరుగైన రేటింగ్‌ను అందిస్తుండటంలో షేర్లు కొనుగోలు చేసేందుకు మదుపర్లు ఆసక్తి చూపుతున్నారు. ఉదయం 11:30 గంటల సమయంలో ఎన్ఎస్ఈలో షేర్లు 5.72 శాతం లాభంతో రూ.6,635 వద్ద ట్రేడవుతోంది. గత వారంలో 6 శాతం రాణించిన షేర్లు నేడు ఏకంగా 5 శాతం మేర పుంజుకున్నాయి.

# విద్యుత్ ఆటోలకు మనదేశమే అతిపెద్ద విపణి



దిల్లీ: వరుసగా రెండో ఏడాదీ విద్యుత్ త్రిచక్ర వాహనాల (ఆటో)కు ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్‌గా మనదేశం నిలిచింది. 2024లో విద్యుత్ ఆటోల విక్రయాలు దాదాపు 20% పెరిగి 7 లక్షలకు చేరాయని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఈఏ) గ్లోబల్ ఈవీ ఔట్‌లుక్-2025 నివేదికలో వెల్లడించింది. అంతర్జాతీయ విద్యుత్ త్రిచక్ర వాహన విపణిలో ఎక్కువ భాగం వృద్ధి, భారత్ నుంచే వస్తోందని తెలిపింది. గతేడాది అంతర్జాతీయంగా ఆటో మార్కెట్ 5% తగ్గినా, విద్యుత్ ఆటోల విక్రయాలు మాత్రం 10% పెరిగి 10 లక్షలకు చేరాయి. మొత్తం ఆటోల విక్రయాల్లో విద్యుత్ విభాగ వాటా దాదాపు 25 శాతానికి చేరింది. 2023లో ఇది అయిదింట ఒకవంతుగా ఉంది. మొత్తం త్రిచక్రవాహన విక్రయాల్లో చైనా, భారత్ వాటా 90 శాతం కంటే అధికంగా ఉంది.

# సిరివెన్నెల పాటల్లో అలాంటివి 3 వేలు: త్రివిక్రమ్



సినిమాలో మాటలు రాయడం కంటే పాటలు రాయడమే కష్టమన్నారు దర్శకుడు త్రివిక్రమ్. 'నా ఉచ్ఛ్వాసం కవనం' చివరి ఎపిసోడ్‌కు అతిథిగా హాజరైన ఆయన సిరివెన్నెల సీతారామశాస్త్రితో తన అనుబంధాన్ని పంచుకున్నారు.

"దర్శక నిర్మాతలు ఆలోచించినట్లు కాకుండా సిరివెన్నెల అంతకు మించి ఆలోచిస్తారు. ఆయన రాసిన పాట ఎన్ని ఏళ్లు అయినా కూడా అందరికీ గుర్తుండాలి అని అనుకుంటారు. 'పట్టుదల'లోని 'ఎప్పుడూ ఒప్పుకోవద్దురా ఓటమి' అనే పాట.. ఇప్పటికీ సినిమాతో సంబంధం లేకుండా ఆదరణ పొందుతోంది. 'జల్సా'లోని 'చలోరే చలోరే..' పాట గురించి 20 రోజులకు పైగా చర్చించుకున్నాం. డిస్కర్షన్స్ అయిపోయిన వెంటనే రాసేశారు. ఎన్ని రోజులు చర్చించుకున్నామో అంత త్వరగా రాసిన పాట అది. ఆ పాటను 34 పేజీలు రాశారు. మేం రెండు పేజీలు కూడా వాడలేదు"

"ఎన్నో భక్తి పాటలు రాసిన అతిపెద్ద నాస్తికుడు సీతారామశాస్త్రి (%ంఱతీఱజవఅఅవశ్రీఖ ంవవ్ష్ట్ఞుతీఖుఋ ఖుర్‌తీఎ%). ఒకసారి నాకు, శాస్త్రి గారికి మధ్య దేవుడు ఉన్నాడా, లేడా అనే చర్చ జరిగింది. దేవుడు ఉంటే ఇన్ని అన్యాయాలు ఎందుకు జరుగుతున్నాయి అని అడిగాను. 'అనవసరమైన విషయాల్లోకి భగవంతుడిని లాగొద్దు' అని చెప్పారు. దేవుడిని బాగా నమ్మిన తర్వాత ఆయనతో స్నేహం చేసే స్థాయికి వెళ్తాం. ఆయన దేవుడితో అలానే స్నేహం చేశారు. ఆయన రాసిన ఎన్నో పాటల్లో లిరిక్స్ దేవుడితో గొడవ పెట్టుకున్నట్లు ఉంటాయి. మనమందరం గుడిలో క్యూలో ఉన్నాం. ఆయన లాంటి వారంతా గర్భగుడి దాకా వెళ్లారు. 'కృష్ణం వందే జగద్గురుమ్'లో జరుగుతున్నదీ జగన్నాటకం అనే గొప్ప పాట రాశారు. అది నాకు చాలా ఇష్టం"

"సిరివెన్నెల ఎలాంటి సన్నివేశాలకైనా పాటలు రాయగలరు. అలా రాయడం చాలా కష్టం. నేను ఆరు పాటలు రాశాను. నాకు తెలియకుండానే ఆరో పాటలో మొదటి దానిలో వాడిన పదాలు వచ్చేశాయి. దీన్నిబట్టి వేల పాటలు రాయడం ఎంత కష్టమో మీరే అర్థం చేసుకోవాలి. సిరివెన్నెల రాసిన పాటలు సినిమాల్లో వాడనివి కనీసం 2,3 వేలు ఉండి ఉంటాయి. వాటిని ఎలా బయటకు తీసుకురావాలా అని ఆలోచిస్తున్నాను. వాటిని బయటకు తీసుకువస్తే.. భవిష్యత్తులో పాటలు రాయాలనుకునే వారికి ఎంతో ఉపయోగపడతాయి. ఆయన ప్రతి పాటను రెండు విధాలుగా రాశారు. అది అందరూ తెలుసుకోవాలి" అని త్రివిక్రమ్ అన్నారు.

"భారతీయ సినిమాలో సంగీతానికి ఎక్కువ ప్రాధాన్యమిస్తాం. ఏది చెప్పాలన్నా సంగీతాన్నే ఉపయోగిస్తాం. శాస్త్రిగారు సిగరెట్స్ ఎందుకు తాగుతారు అని వాళ్ల భార్య నన్ను అడిగారు. 'మా అందరి మూర?త్వాన్ని భరించడం కోసమే' అని చెప్పాను. ఆయన పాటల ద్వారా మనకు సంతోషాన్నివ్వడం కోసం చాలా కష్టపడ్డారు. సినిమాలో మాటలు రాయడం కంటే పాటలు రాయడమే కష్టం. సిరివెన్నెల అందరికీ అందుబాటులో ఉండే శిఖరం. సాధారణంగా శిఖరాన్ని దూరం నుంచి చూస్తాం. కానీ.. సిరివెన్నెల అనే శిఖరం.. అందరికీ అందుబాటులో ఉంటూ ఎందరికో దారి చూపింది. ఆయన ఏం చేసినా పరిపూర్ణంగా చేశారు" అంటూ త్రివిక్రమ్ భావోద్వేగానికి గురయ్యారు.

తెలుగు సినిమా పాటకు కావ్య గౌరవాన్ని తీసుకువచ్చి, సరికొత్త పోకడ సృష్టించిన గీత రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి. ఆయన రాసిన పాట గొప్పతనాన్ని, సాహిత్యాన్ని భావితరాలకు అందించే కృషిలో భాగంగా నిర్వహించిన 'నా ఉచ్ఛ్వాసం కవనం..!' కార్యక్రమం ఈ ఎపిసోడ్‌తో ముగిసింది. త్వరలోనే మరో సిరీస్‌తో రానున్నట్లు వ్యాఖ్యత పార్థు నేమాని తెలిపారు. 52 ఆదివారాల పాటు సాగిన ఈ కార్యక్రమంలో నాగార్జున, ప్రభాస్, తనికెళ్ల భరణి, మణిరత్నం, రాజమౌళి, కృష్ణ వంశీ, క్రిష్ జాగర్లమూడి, రామజోగయ్య శాస్త్రి, చంద్రబోస్, ఆర్పీ పట్నాయక్, త్రివిక్రమ్ లాంటి ఎందరో సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

# శివయ్యా.. అంటే శివుడు రాడు..: మంచు మనోజ్



: తనకు సినిమా తప్ప ఏం తెలియదని.. 11 నెలల వయసు ఉన్నప్పటి నుంచి నటించడం ప్రారంభించానంటూ ఎమోషనల్ అయ్యారు నటుడు మంచు మనోజ్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నారా రోహిత్, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకుడు. ఈ మూవీ మే 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మనోజ్ మాట్లాడుతూ అభిమానులు తనపై కురిపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల తన కుటుంబంలో జరిగిన కొన్ని సంఘటనలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.

''తెరపై కనిపించి తొమ్మిదేళ్లు అయింది. ఎన్ని జన్మలు ఎత్తినా ఈ డైరెక్టర్ రుణం తీర్చుకోలేను. ఈ తొమ్మిదేళ్లలో కొన్ని సినిమాలు మొదలుపెట్టాను. లాక్‌డౌన్ వచ్చింది. వ్యక్తిగత కారణాల వల్ల కొన్ని సినిమాలు ఆపేశాను. నాకు సినిమా తప్ప ఏం తెలియదు. 11 నెలల వయసు ఉన్నప్పుడు 'గృహప్రవేశం'లో నటించాను. ఆ తర్వాత 19 ఏళ్లప్పుడు 'దొంగ దొంగది' చేశాను. ఈ వేదికపై ఎంతో మాట్లాడాలనుకున్నాను. కానీ, మీ అందరి ప్రేమ చూస్తుంటే నాకు మాటలు రావడం లేదు. 9 ఏళ్ల నుంచి మీకు దూరంగా ఉన్నాను. నేనేం మీకు డబ్బు ఇవ్వలేదు, మీకోసం ఏమీ చేయలేదు. అయినా నాపై ప్రేమ చూపుతున్నారు. సోషల్ మీడియాల్లో నాకోసం మెసేజ్‌లు పెడుతున్నారు"

''సొంతం వాళ్లే దూరం పెట్టే ఈ రోజుల్లో మీరు నన్ను దగ్గర చేసుకొని నాకు ఇంత ప్రేమను పంచుతున్నారు. ఈ గుండె ఇంత ధైర్యంగా ఉందంటే అది మీ వల్లే. నాకు భార్య, ఇద్దరు పిల్లలు తప్ప పెద్ద కుటుంబం లేదు. ఈరోజు వాళ్లు అడిగితే.. 'ఇదిగో మీ కుటుంబం' అని మిమ్మల్ని చూపిస్తాను. ఆ ధైర్యాన్ని మీరు ఇచ్చారు. ప్రతి ఒక్కరికీ పాదాభివందనం. ముఖ్యంగా మీడియాకు ధన్యవాదాలు చెప్పాలి. నేను కష్టాల్లో ఉన్నాను.. నావైపు నిలబడాలని మీడియా ఎన్నిటినో ఎదిరించింది. నా తల్లిదండ్రులు ఏం పుణ్యం చేసుకున్నారో తెలియదు ఈరోజు నాకింత ప్రేమ దొరికింది'' అంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

''భైరవం చాలా మంచి చిత్రం. అందులో నాకు అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. నేను గతంలో కూడా గొప్ప సినిమాలు చేయలేదు. ఈ డైరెక్టర్ అనుకుంటే బాలీవుడ్, కోలీవుడ్ నుంచి పెద్ద స్టార్స్‌ను తీసుకొచ్చేవారు. కానీ, వాళ్లందరినీ కాదని ఈ తిరుపతి వాడిని తీసుకున్నారు. ఆయనకు రుణపడి ఉంటాను. శివుడిని శివయ్యా.. అని పిలిస్తే రాడు.. ఆయన్ని మనసారా తలచుకుంటే మా దర్శకుడి రూపంలోనో.. మీ అందరి రూపంలో వస్తాడు. బెల్లంకొండ శ్రీనివాస్ నాకు తమ్ముడిగా ఎందుకు పుట్టలేదా అనుకుంటున్నా.. చిటికెస్తే నీ ముందు వాలేలా ఎప్పుడూ నీకు అన్నగా ఉంటాను. నారా రోహిత్ నాకు ప్రాణ స్నేహితుడు" అని మనోజ్ తెలిపారు.

నా కట్టె కాలేవరకు మోహన్‌బాబు కుమారుడినే..

"ఈ మధ్యకాలంలో ఎన్నో జరిగాయి. ఎన్నో చూశాను. కట్టుబట్టలతో రోడ్డు మీదకు తెచ్చారు. నేను ఊరు వెళ్లొచ్చేసరికి నా పిల్లల వస్తువులతో సహా అన్నీ రోడ్డు మీద పెట్టారు. బయటకు వెళ్లడానికి కార్లు లేకుండా తీసుకెళ్లిపోయారు. కానీ.. నాకు ఆ శివుడు ఫ్యాన్స్ రూపంలో వచ్చి.. ఇంటి బయట 20 కార్లు పెట్టించాడు. వాళ్లు ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. నాకు ఎవరి మీద కోపం రావడం లేదు. అది నా బలహీనతో.. వారి బలమో అర్థం కావట్లేదు. నా కట్టె కాలేవరకూ నేను మోహన్‌బాబు కుమారుడినే. చిన్నప్పటినుంచి నీతి, న్యాయం వైపు నిలబడాలని నూరిపోసి పెంచారు. ఇప్పుడు అదే పని చేస్తుంటే తప్పు అంటున్నారు" అని మనోజ్ ఎమోషనల్ అయ్యారు.

# 'ఆంజనేయస్వామి మా ఇంటికి వచ్చారు'.. కొత్త ఇంట్లో అనసూయ ఎమోషనల్



యాంకర్‌గా, నటిగా వైవిధ్యమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తున్న అనసూయ (%ూఅఖంబఎఖ దీష్ఠుతీఖుఎఖుయ%) కొత్త ఇంట్లోకి ఇటీవలే గృహ ప్రవేశం చేశారు. తన కుటుంబంతో కలిసి చేసుకున్న వేడుకకు సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టా వేదికగా పంచుకోగా, అవి వైరల్ అయ్యాయి. 'ఆ సీతారామాంజనేయ కృపతో మా తల్లిదండ్రుల ఆశీర్వాదంతో మీ అందరి ప్రేమతో మా జీవితంలో మరో అధ్యాయం. కొత్త ఇంటి పేరు 'శ్రీరామ సంజీవని' అంటూ అనసూయ ఫొటోలను షేర్ చేసుకున్నారు. తాజాగా మరో ఆసక్తికర పోస్ట్‌ను పంచుకున్నారు. తన ఇంటికి తమ దైవం ఆంజనేయస్వామి వచ్చారంటూ భావోద్వేగానికి గురవుతూ ఇన్‌స్టాలో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.

"ఈ ఫొటో వెనుక నేను మీ అందరితో పంచుకోవాలనుకుంటున్న విషయం ఇదే. ఈ నెల 3న మేము మా కొత్త ఇంట్లో కొన్ని హోమాలు, పూజలు, శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం, మరకత లింగ రుద్రాభిషేకం జరుపుకొన్నాం. చాలా పనులు ఉండటం వల్ల మొదట హోమం మొదలు పెట్టే ముందు మా గురువు గారిని కలిసి ఇంటికి 'సంజీవని అని పేరు పెట్టుకోవాలనుకుంటున్నాం' అని చెప్పాం. ఆయన ఓ 30 సెకన్లు కళ్లు మూసుకుని 'శ్రీరామ సంజీవని అని పెట్టు' అన్నారు. నేను మా ఆయన చాలా సంతోషంగా 'బాగుంది గురువుగారు' అని చెప్పాం. ఆ తర్వాత వాస్తు పురుషుడు, ఆయన ధర్మపత్ని పూజ చేయటానికి అటు పక్కకి వెళ్లాము. మరోవైపు గురువుగారు హోమం కొనసాగిస్తున్నారు. ఒక 20 నిమిషాలు దాటిన తర్వాత మా గురువుగారు వచ్చి తన ఫోన్ చూపిస్తూ 'ఆంజనేయుడు వచ్చాడు' అని అన్నారు"



"నాకు ఊహ తెలిసినప్పటి నుంచి మా నాన్నగారి నుంచి నేర్చుకున్న గొప్ప విషయం ఒకటి ఉంది. సంతోషం, దుఃఖం, భయాందోళన, అనారోగ్యం, ప్రేమ అన్నింటిలోనూ 'జై హనుమాన్' అని తలుచుకోకుండా నేనేమీ చేయను. నా కన్న తండ్రి తర్వాత ఆ హనుమంతుడినే నా తండ్రిగా భావిస్తానని నా ఆప్తులందరికీ తెలుసు. నా పెద్ద కొడుక్కి 'శౌర్య' అని ఆయన పేరు పెట్టుకున్నాం. అగ్ని దేవుడు ముక్కోటి దేవతలకు వార్తాహరుడు అని అంటారు. అందుకే ఏ దేవుడికి ఏమైనా గట్టిగా చెప్పుకోవాలన్నా హోమం ద్వారా చెప్పుకొంటాం. ఈ విధంగా ఆ రోజు హనుమాన్‌జీ మా ఇంటి పేరుని, మా ఇంటిని, మమ్మల్ని ఆశీర్వదించడానికి వచ్చాడు. అందరూ ఆధ్యాత్మికంగా ఉండరని నాకు తెలుసు. కానీ, నాకు ఎదురైనా సాక్షాత్కారాన్ని మీతో పంచుకోవాలనిపించింది. మీలో కొందరు నమ్మినా నమ్మక పోయినా ఆ ప్రహ్లాదుడు అప్పుడు చెప్పినట్లు.. 'అందుగలడు ఇందులేడని సందేహం వలదు. ఎందెందు చూసినా అందందే గలడు" అని అనసూయ భావోద్వేగానికి గురైన ఫొటోలను పంచుకున్నారు.

# ఘట్టమనేని కుటుంబం నుంచి మరో హీరో..?



ఘట్టమనేని కుటుంబం నుంచి మరో యువ నటుడు ఇండస్ట్రీలోకి రానున్నట్లు తెలుస్తోంది. సూపర్‌స్టార్ కృష్ణ పెద్ద కుమారుడు, మహేశ్ బాబు సోదరుడు, నటుడు రమేశ్ బాబు తనయుడు జయకృష్ణ ఎంట్రీకి రంగం సిద్ధమైనట్లు సమాచారం. త్వరలోనే అతడు హీరోగా కొత్త సినిమా పట్టాలెక్కనున్నట్లు తెలుస్తోంది. 'ఆర్ఎక్స్ 100' ఫేమ్ దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారని టాక్. వైజయంతి మూవీస్, ఆనంద్ ఆర్ట్స్ సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ నిర్మించే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి జయకృష్ణ ఇప్పటికే ఫొటోషూట్‌లో పాల్గొన్నారట. యాక్టింగ్ సహా పలు అంశాలపై ఆయన శిక్షణ తీసుకున్నారని సమాచారం.

రమేశ్‌బాబు 1974లో బాలనటుడిగా వెండితెరకు పరిచయమయ్యారు. 'అల్లూరి సీతారామరాజు', 'మోసగాళ్లకు మోసగాడు', 'దేవుడు చేసిన మనుషులు' చిత్రాల్లో బాలనటుడిగా నటించి తండ్రి వారసత్వాన్ని చాటారు. 'నా ఇల్లే నా స్వర్గం', 'అన్నా చెల్లెలు', 'పచ్చతోరణం', 'ముగ్గురు కొడుకులు', 'సామ్రాట్', 'చిన్ని కృష్ణుడు', 'కృష్ణగారి అబ్బాయి', 'బజార్ రౌడీ', 'కలియుగ కర్ణుడు', 'బ్లాక్ టైగర్', 'కలియుగ అభిమన్యుడు' ఇలా మొత్తం 17 చిత్రాల్లో నటించారు. తన సోదరుడు మహేశ్‌బాబు నటించిన 'అతిథి', 'అర్జున్' చిత్రాలను నిర్మించారు. అనారోగ్యంతో 2022లో రమేశ్‌బాబు కన్నుమూసిన విషయం తెలిసిందే.

గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

# పిల్లలకు పరోక్ష పొగ సెగ


%సిగరెట్లు, బీడీలు, చుట్టలు కాల్చటమే కాదు.. వీటి నుంచి వెలువడిన పొగలను పీల్చినా ప్రమాదమే. ఇది పొగతాగేవారిలో మాదిరిగానే పిల్లల్లోనూ జన్యు వ్యక్తీకరణ తీరును మార్చేస్తున్నట్టు బార్సిలోనా ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ అధ్యయనంలో బయటపడింది. ఫలితంగా పెద్దయ్యాక జబ్బుల ముప్పు పెరుగుతుండటం ఆందోళనకరం. "బాల్యంలో పరోక్ష సిగరెట్ పొగ ప్రభావం అణు స్థాయిలో ముద్ర వేస్తున్నట్టు, పెద్దయ్యాక జబ్బులకు దారితీసేలా జన్యు వ్యక్తీకరణను మార్చేస్తున్నట్టు తేలింది" అని పరిశోధకులు చెబుతున్నారు. మన డీఎన్‌ఏలోని జన్యువులు శరీరానికి ఎలా పనిచేయాలో సూచిస్తాయి. పొగాకు పొగ వంటి పర్యావరణ అంశాలు వీటి వ్యక్తీకరణ మీద ప్రభావం చూపుతాయి. జన్యువులను ఆన్, ఆఫ్ చేసే ప్రక్రియల్లో డీఎన్ఏ మెథిలేషన్ ఒకటి. కొన్నిసార్లు ఇది ఆయా జన్యువుల వ్యక్తీకరణ జరగకుండా చేసి, జబ్బులకు దారితీస్తుంది. ఇతరులు వదిలిన



సిగరెట్ పొగను పీల్చిన పిల్లల్లో జన్యుచక్రంలోని 11 భాగాల్లో డీఎన్ఏ మెథిలేషన్ ప్రక్రియ పెరిగినట్టు పరిశోధకులు గుర్తించారు. వీటిల్లో 6 జన్యువులు ఉబ్బసం, క్యాన్సర్ వంటి జబ్బులతో ముడివడినవి కావటం గమనార్హం. ఇంట్లో గానీ బయట గానీ పిల్లలను తక్షణం సిగరెట్ పొగ ప్రభావానికి గురికాకుండా చూసుకోవాలని ఈ అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయి.

# పాల పళ్లూ ముఖ్యమే

బాల్యంలో వచ్చే పాల పళ్ళు ఊడిపోయేవే అయినా వీటి పరిశుభ్రతా ముఖ్యమే. ఇవి నోట్లో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి నమలటానికి ఉపయోగపడటమే కాకుండా దవడ ఎముక వృద్ధి చెందటానికి మార్గం చూపిస్తాయి. శాశ్వత దంతాలకు అవసరమైన చోటును కల్పిస్తాయి కూడా. నిజానికి తొలి దంతం రావటానికి ముందు నుంచే శిశువుల నోటిని శుభ్రం చేయాలి. పరిశుభ్రమైన, మెత్తటి బట్టతో చిగుళ్లను తుడవాలి. పళ్లు వచ్చిన తర్వాత రోజుకు రెండు సార్లు బట్టతో లేదా మెత్తటి బ్రష్‌తో శుభ్రం చేయాలి. లేకపోతే గార పడతాయి. క్షీణించే అవకాశమూ ఉంది. పిల్లలను పడుకోబెట్టినప్పుడు నోట్లో పాలసీసా లేకుండా చూడటం ముఖ్యం. గేదె, ఆవు పాలైనా.. పాలపొడితో చేసేవైనా, పండ్ల రసాలైనా.. అన్నింటిలోనూ చక్కెర ఉంటుంది. ఇలాంటి ద్రవాలు పళ్ల మీద ఎక్కువసేపు ఉన్నట్టయితే పుచ్చిపోవచ్చు. ఒకవేళ



పడుకునేటప్పుడు లేదా పాలు పట్టే సమయాల మధ్యలో సీసా నోట్లో పెట్టాలనుకుంటే అందులో కేవలం నీరు నింపి ఇవ్వటం మంచిది. పుచ్చిపళ్లను ఆరంభంలోనే గుర్తించటమూ కీలకమే. కాబట్టి ఏడాది వయసులో ఒకసారి దంత నిపుణులకు చూపించాలి. పళ్లు సరిగా వస్తున్నాయా? పుచ్చిపోయే లక్షణాలున్నాయా? అనేవి చూస్తారు. పిల్లల దంత సంరక్షణకు పాటించాల్సిన జాగ్రత్తలు సూచిస్తారు.

# నిశ్శబ్ద ప్రశాంతత

ప్రస్తుతం నిశ్శబ్దం కరవైంది. ఇంటా బయటా ఎక్కడ చూసినా శబ్ద ప్రపంచమే రాజ్యమేలుతోంది. ఒక్కసారి కళ్లు మూసుకొని చుట్టుపక్కల శబ్దాలను విని చూడండి. ఏదో ఒక చప్పుడు వినిపిస్తూనే ఉంటుంది. సోషల్ మీడియా రాకతో ఇది మరింత ఎక్కువైంది కూడా. ఏమాత్రం సమయం దొరికినా మొబైల్ ఫోన్లలో తల దూర్చటమే. వీడియోలు చూడటమో, పాటలు వినటమో ఏదో ఒకటి చేస్తూనే ఉంటాం. కొన్నిసార్లు ఇవి రోజువారీ పనులకూ విఘాతం కలిగిస్తుంది. నిరంతరం రకరకాల చప్పుళ్లకు గురవుతూ వస్తుంటే ఒత్తిడి, మానసిక అలసట, ఇతరులతో కలవక పోవటం వంటి విపరీత పరిణామాలకూ దారితీస్తుంది. ఇక్కడే నిశ్శబ్దం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. దీంతో మనసును ప్రభావితం చేసే బాహ్య ప్రేరకాల నుంచి తప్పించుకోవచ్చు. కోల్పోయిన ఏకాగ్రతను తిరిగి పొందొచ్చు. లోతైన ఆలోచనలతో మమేకం కావొచ్చు. ఇది మానసిక ప్రశాంతతకే కాకుండా వ్యక్తిగతంగా ఎదగటానికీ తోడ్పడుతుంది.



మనసుంటే మార్గముంది

ప్రయత్నించాలే గానీ నిశ్శబ్దంగా, ప్రశాంతంగా ఉండటానికి చాలా మార్గాలే ఉన్నాయి.

ఉదయం లేవగానే కొద్దిసేపు ప్రశాంతంగా కూర్చొని గాఢంగా శ్వాస తీసుకోవాలి. ఆ రోజు ఉద్దేశాన్ని నిర్ణయించుకోవాలి.

నిశ్శబ్దంగా గడపటాన్నీ ముఖ్యమైన పనిగా భావించాలి. దీన్ని క్యాలెండర్‌లో సెట్ చేసుకోవచ్చు కూడా. కొద్ది నిమిషాలు నిశ్శబ్దంగా ఉన్నా పెద్ద మార్పే కనిపిస్తుంది. ఉదయం కాఫీ తాగేటప్పుడో, రాత్రి పడుకోబోయే ముందో.. వీలైన సమయాన్ని ఎంచుకొని కచ్చితంగా అప్పుడు నిశ్శబ్దంగా గడపటానికి ప్రయత్నించాలి.

ఇంట్లో ఒక ప్రత్యేక స్థలాన్ని ఎంచుకోవటమూ మేలే. కిటికీ పక్కనో లేదా ఏదో ఒక మూలనో కుర్చీ వేసుకొని నిశ్శబ్దాన్ని పాటించాలి. ఈ స్థలం ప్రశాంతంగా ఉండటానికే ప్రత్యేకమని మనసులో నిర్ణయించుకోవాలి.

ఇంట్లో వాళ్లకు తాము ఆయా సమయాల్లో మౌనాన్ని పాటిస్తున్నామనే సంగతిని తెలియజేయాలి. ఇది ఒంటరిగా ఉండటం కాదని, నిశ్శబ్దంగా ఉండటానికి విలువైన సమయాన్ని కేటాయించటమేనని స్పష్టంగా చెప్పాలి. దీంతో అనవసరంగా జోక్యం చేసుకోవటం తగ్గుతుంది. ప్రశాంతత అవసరాన్ని అర్థం చేసుకోవటానికి, గౌరవించటానికి తోడ్పడుతుంది.

ధ్యానం చేస్తున్నప్పుడు, యోగాసనాలు వేస్తున్నప్పుడు చుట్టుపక్కల చప్పుళ్లేవీ లేకుండా చూసుకోవాలి. శ్వాస మీద ధ్యాస పెట్టటం, శరీర అవయవాలను గమనించటం ద్వారా అప్పటి క్షణాలను ఆస్వాదించాలి.

ప్రశాంతంగా గడిపే సమయాన్ని వాస్తవిక దృష్టితో నిర్ణయించుకోవాలి. ఉరుకుల పరుగుల వ్యవహారాలతో గడిపేవారు తక్కువ సమయంతో ఆరంభించాలి. రోజును మొదలు పెట్టటానికి ముందు లేదా పని పూర్తయ్యాక ఒక్క నిమిషం ప్రశాంతంగా గడిపినా సానుకూల ప్రభావం చూపుతుంది.

# ఇలా చేస్తేనే... మన వెన్ను మనకు దన్ను



నిటారుగా నిలవలేం. తీరుగా కూర్చోలేం. నాలుగు అడుగులు నడవలేం. కనీసం హాయిగా నిద్ర కూడా పోలేం. అదీ... నడుము నొప్పి (%డుఒఒ ఖుఅూ%) అంటే! కుర్రకారు నుంచి వృద్ధుల వరకూ దాదాపు అందర్నీ వేధిస్తోంది. ఈ ఇబ్బందిని తప్పించుకోవడానికి వ్యాయామం ఒకటే మార్గం! ఎంత బిజీగా ఉన్నా నిత్యం వెన్నును మరింత ధృఢతరం చేసే కొన్ని తేలికపాటి వ్యాయామాలు (%ఞఆవతీఎఱంవ%) చెయ్యాలి! అప్పుడే మన వెన్ను మనకు దన్నుగా నిలుస్తుంది.

నడుము నొప్పి ఎన్నో కారణాలతో రావచ్చు. కానీ 90–95 శాతం మందిలో మాత్రం దీనికి తీవ్రమైన అనారోగ్య సమస్యలేం కారణం కాదు. చాలామందిలో అస్తవ్యస్తమైన జీవనశైలి కారణంగా నడుము మీద ఒత్తిడి పెరిగి వచ్చే నొప్పులే ఎక్కువ. దాదాపు 80–85 మంది జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు దీన్ని అనుభవిస్తున్నారని గణాంకాలు చెబుతున్నా నేటి మారుతున్న జీవనశైలి కారణంగా ఇప్పుడీ సమస్య చాలా చిన్నవయసులోనే వేధించటం మొదలుపెడుతోంది. ఇటువంటి వెన్నునొప్పి ఏమంత ప్రమాదకరం కాకపోయినా ఒకసారి మొదలైతే ఇంటి పనులు, ఆఫీసు పనులు, ప్రయాణాలు.. అన్నీ ఇబ్బందికరంగా పరిణమించి జీవితం దుర్భరంగా, నరకంగా మారుతుంది. అందుకే అంతా వెన్నును విస్మరించకుండా దాని మీద కాస్త శ్రద్ధ పెట్టటం అవసరం.

మన వెన్ను లేలేత కొమ్మలా వంగుతుంటుంది, కానీ అదే సమయంలో గట్టి కర్రలా ధృఢంగానూ ఉంటుంది. అందుకే ఇదో సంక్లిష్టమైన నిర్మాణం. దీనిలో దండ కట్టినట్టుండే ఎముక పూసలు, వాటి మధ్య మెత్తటి డిస్కులు, వాటిని కదిలించే కండరాలు, వాటికి ధృఢత్వాన్నిచ్చే టెండన్లు.. ఇలా రకరకాల భాగాలు అనుసంధానమై, కలిసికట్టుగా కదులుతుంటాయి. వీటిలో దేనిలో సమస్య తలెత్తినా పక్క భాగాలపై ప్రభావం పడుతుంది. అంతిమంగా అది వెన్నునొప్పికి దారి తీస్తుంది. వీటి మధ్య డిస్కులు జారినా, నాడులు నొక్కుకున్నా.. ఇలా చాలా కారణాల వల్ల రావచ్చుగానీ ఇటువంటి తీవ్ర సమస్యలు లేకుండా కేవలం దైనందిన జీవితంలో భంగిమలు సరిగా లేకపోవటం, దాని మూలంగా ఈ కండరాలు, టెండన్ల వంటి వాటి మీద ఒత్తిడి పెరగటం, అవి బలహీనపడటం వల్లే చాలామందిలో నొప్పులు వేధిస్తున్నాయి.

మొగ్గలోనే వంచాలి!

జీవనశైలి కారణంగా వచ్చే రకం నడుము నొప్పులు– సాధారణంగా ఒకేసారి హఠాత్తుగా రావు. ఆరంభ దశలో ఏదైనా పని చేస్తున్నప్పుడు కొద్దిపాటి అసౌకర్యంలా మొదలై క్రమేపీ రోజురోజుకూ పెరుగుతుంటాయి. చాలామంది ఇలా అసౌకర్యంగా ఉన్న దశలో నిర్లక్ష్యం చేసి తిరిగేస్తూ, ముదురుతున్న దశలో ఏవో నొప్పుల బిళ్లలు వేసుకుని నెట్టుకొద్దామని చూస్తుంటారు. ఈ ధోరణి వల్ల చివరికి ఏ కాస్త పని చేసినా కూడా తీవ్రమైన నొప్పి వేధించే స్థితికి చేరుకుంటారు. కాబట్టి నొప్పి ముదరక ముందే వెన్ను వ్యాయామాలను ఆశ్రయించటం ఒక్కటే సరైన పరిష్కారం!

భంగిమల మీద దృష్టి

మన రోజువారీ పనులు చూస్తే నిలబడటం, కూర్చోవటం, చాలాసేపు ఒకే భంగిమలో ఉండిపోయి పనిచేస్తుండే 'స్టాటిక్' భంగిమలు కొన్ని కనబడతాయి. వీటిల్లో వెన్నెముక కదలికలు అంతగా ఉండవు. ఇక నడక, పరుగులు, ఆటలు, బరువులెత్తటం, తొయ్యటం, లాగటం వంటి 'డైనమిక్' భంగిమలు మరో రకం. వీటిలో వెన్నెముక కదలికలు చాలా ఎక్కువగా ఉంటాయి. వెన్ను ఆరోగ్యంగా ఉండేందుకు రెండింటిలోనూ జాగ్రత్తగా ఉండటం అవసరం. బరువులు ఎత్తేప్పుడు, శ్రమతో కూడిన పనులు చేసేటప్పుడు వంగటం, లేవటం వంటివి సరైన విధంగా చెయ్యకపోతే కండరాలు పట్టేయొచ్చు. అలాగే కూర్చోవటం వంటి ఒకే భంగిమలో ఎక్కువసేపు ఉండిపోయినా వెన్నుపై ఒత్తిడి పెరుగుతుంది. ఉదాహరణకు కూచున్నప్పుడు మన నడుము పూసలపై ఏడు రెట్ల అధిక బరువు పడుతుంది.

మన వెన్నెముక మొత్తం.. కటి ఎముక మీద నిలబడి ఉంటుంది. ఇది నిటారుగా నిలబడేందుకు రకరకాల కండరాలు, కండర బంధనాలు తోడ్పడుతుంటాయి. చాలాసేపు కూర్చున్నప్పుడు, నిలబడ్డప్పుడు, పని చేస్తున్నప్పుడు సరైన భంగిమలో లేకపోతే వీటిలో కొన్ని కండరాలు వదులు కావటం, మరికొన్ని బిగునుకుపోవటం జరుగుతుంటుంది. ఇవన్నీ నొప్పికి దారితీసేవే. కాబట్టి ఈ భంగిమల్లో జాగ్రత్త అవసరం. చాలామంది కూర్చునేటప్పుడు, నిలబడేటప్పుడు వెన్నెముకని నిటారుగా ఉంచాలని చెబుతుంటారుగానీ వాస్తవానికి ఎక్కువసేపు అలా ఉండటం కష్టం. కాబట్టి ఎవరైనా– చూడటానికి ఎట్టెట్టుగా లేకుండా, మనకు సౌకర్యంగా అనిపించేలా, ఎక్కువసేపు అలాగే ఉన్నా ఇబ్బంది పెట్టని భంగిమలో ఉండటం ముఖ్యం. ఈ మూడూ ఉంటే దాన్ని సరైన భంగిమే అనుకోవచ్చు. ఇవి చేసే పనులను బట్టి, వ్యక్తులను బట్టి మారిపోతుంటాయి.

వ్యాయామాలే విరుగుడు

నొప్పులు రాకుండా ఉండాలన్నా, మొదలైన నొప్పులు సర్దుకోవాలన్నా నిత్య వ్యాయామాలే కీలకం. నొప్పి వేధిస్తున్నప్పుడు– ఏయే కండరాలు సమస్యకు కారణమవుతున్నాయో గుర్తించి వాటిని బలోపేతం చేసేందుకు వ్యాయామాలు సూచిస్తారు. నొప్పి తీవ్రంగా ఉంటే ముందుగా నొప్పి నివారిణి మాత్రలు, అల్ట్రాసౌండ్ థెరపీ, ట్రాక్షన్, ఐఎఫ్‌టీ వంటి చికిత్సలతో నొప్పి తగ్గేలా చేసి తర్వాత వ్యాయామాలు చేయిస్తారు. సాధారణ వెన్నునొప్పులు చాలా వరకూ ఈ భంగిమలు, వ్యాయామాలతోనే పూర్తిగా తగ్గిపోతాయి.

కొన్నిసార్లు శరీర భాగాలను కదిలిస్తే నొప్పి ఎక్కువవ్వొచ్చు. కదిలించకపోతేనేమో కండరం క్షీణిస్తుంది. ఇలాంటి సమయాల్లో 'ఐసోమెట్రిక్' వ్యాయామాలు బాగా ఉపయోగపడతాయి. వీటితో ఆయా కండరాలు బలోపేతం అవుతాయి. వెన్ను నొప్పి విషయంలో ఈ ఐసోమెట్రిక్ వ్యాయామాలతో పాటు ఫ్రీ, రెసిస్టెన్స్, కోర్ వ్యాయామాలూ మంచి ఫలితాలిస్తాయి. వ్యాయామంతో బిగునుకుపోయిన కండరాలు వదులుగా, వదులైన వాటిని బిగుతుగా, బలహీనంగా ఉన్నవాటిని ధృఢంగా చేయొచ్చు. వీటితో నొప్పి దాదాపు పూర్తిగా తగ్గిపోతుంది. అయితే నొప్పి తీవ్రంగా ఉంటే దాన్ని తగ్గించుకున్నాకే వ్యాయామాలు ఆరంభించాలి.

జాగ్రత్తలు ముఖ్యం

వెన్ను వ్యాయామాలన్నీ అందరికీ సరిపడకపోవచ్చు. ఏదైనా వ్యాయామం చేస్తున్నప్పుడు నొప్పి రాకూడదు. అలా నొప్పి వస్తోందంటే ఆ వ్యాయామం సరిపడదనో లేక సరిగా చెయ్యటం లేదనో అర్థం. నిజానికి వ్యాయామం చేస్తున్నప్పుడు కాస్తయినా ఉపశమనంగా అనిపించాలి. నొప్పి అనిపిస్తే వెంటనే ఆపెయ్యాలి.

వ్యాయామాలను ఆరంభంలో నెమ్మదిగా, తక్కువసేపు చేస్తూ రోజు రోజుకీ క్రమేపీ సమయం పెంచుకుంటూ వెళ్లాలి. పూర్తిగా అలసిపోయేంత వరకూ చేయరాదు. వ్యాయామం తర్వాత శరీరం తేలికగా అనిపించాలి గానీ నిస్సత్తువ ఆవరించకూడదు.

ఒకే భంగిమలో ఎక్కువసేపు ఉండరాదు. తరచుగా మారుస్తుండాలి. చాలాసేపు కూచొని పనిచేయాల్సి వస్తే ప్రతి గంటకు లేచి నాలుగు అడుగులు వెయ్యటం మంచిది. దీంతో వెన్నెముక, కీళ్లపై ఒత్తిడి తగ్గుతుంది.

బరువు పెరిగిన తర్వాత తగ్గించుకునే తంటాల కన్నా ముందే పెరగకుండా చూసుకోవటం మేలు.

ప్యాంటు వెనక జేబులో మందపాటి పర్సులు, కాగితాల బొత్తులు పెట్టుకోరాదు. దీనివల్ల భంగిమ కుదరక నొప్పులు మొదలవుతాయి.

బరువైన బ్యాగుల వంటివి ఎప్పుడూ ఒక భుజమ్మీదే మొయ్యకూడదు. తరచుగా మారుస్తూ ఉండాలి. అలాగే పిల్లలను ఎత్తుకున్నప్పుడు కూడా!

నొప్పి నివారిణి మాత్రల వంటివి ఎవరికి వారే వారం కన్నా ఎక్కువ కాలం వాడకూడదు. వైద్యసహాయం తీసుకోవాలి.

విశ్రాంతి తీసుకోవటమంటే ఆఫీసులు మానేసి కుర్చీలో కూర్చుని గంటల తరబడి టీవీ చూడటం, ఇంటి దగ్గరే డెస్కు పనులు చెయ్యటం కాదు. దానివల్ల వెన్నెముక మీద చాలా భారం పడుతుంది. విశ్రాంతిగా పడుకోవాలి.

విశ్రాంతి పేరుతో రోజుల తరబడి పడుకోవటం కూడా మంచిది కాదు. వెన్నునొప్పి తీవ్రంగా ఉంటే తప్ప మిగతా సమయాల్లో 48 గంటల కన్నా ఎక్కువసేపు మంచానికి అతుక్కుపోవటం తగదు. దీంతో మేలు జరగకపోగా వెన్నెముక కదలక పోవటం మూలంగా తలెత్తే ఇబ్బందులే ఎక్కువ.

ఎక్కువసేపు కూచొని పనిచేసే చోట మెడ, వెన్నెముకలపై ఒత్తిడి పడకుండా సరైన 'ఎర్గొనామిక్స్'తో తయారైన కుర్చీలు, టేబుళ్ల వంటివి వాడుకోవాలి.

కారు నడిపేటప్పుడు మెడను ముందుకు చాపి చూడరాదు. దీంతో వెన్నునొప్పి వచ్చే ప్రమాదముంది. కాబట్టి మెడ, వెన్ను నిటారుగా ఉంచాలి.

వర్చువల్ గేమ్స్ ఆడేవాళ్లు కూడా ముందు తప్పనిసరిగా వామప్ వ్యాయామాలు చేయాలి. అవి కంప్యూటర్లు, టీవీల్లో చూస్తూ ఆడేవే అయినప్పటికీ వాటివల్ల నిజంగానే గాయాలయ్యే ప్రమాదముంది.

కొందరు వారమంతా ఎటువంటి వ్యాయామాలూ చెయ్యకుండా వారాంతాల్లో మాత్రం విపరీతంగా బ్యాడ్మింటన్ వంటివి ఆడేస్తుంటారు. ఇది సరికాదు. నిత్య వ్యాయామాలతో శారీరక సామర్థ్యం పెంచుకోవాలి.

చాలామంది పూర్తిగా పనంతా అయిపోయాక ఒకేసారి విశ్రాంతి తీసుకుందామని అనుకుంటారు. దీంతో వెన్నెముకపై ఒత్తిడి పెరిగిపోతుంది. మధ్యమధ్యలో విశ్రాంతి తప్పనిసరి.

బిడ్డకు పాలిచ్చే తల్లులు, పరీక్షలు రాసే విద్యార్థులు.. తప్పనిసరిగా సరైన భంగిమలను నేర్చుకుని, పాటించటం వెన్నుకు చాలా అవసరం.

మెడ, నడుములకు పెట్టుకునే కాలర్, లంబార్ బెల్టులతో ప్రయోజనం తక్కువ. నొప్పి ఉన్నప్పుడు ఈ భాగాల్లోని కండరాలను బలోపేతం చేయటం ముఖ్యం. ఎక్కువసేపు బెల్టులు పెట్టుకుని తిరుగుతుంటే ఆ కండరాలు బలహీనమయ్యే అవకాశముంది.

వ్యాయామాలజీ

వ్యాయామాలను కూడా ఒక్కసారే కఠినమైన వాటిని ఎంచుకోవటం, ఎక్కువసేపు చెయ్యటం తగదు. దశల వారీగా చెయ్యాలి. ఒక్కోదశనూ వారం పాటు చేసి.. సౌకర్యంగా ఉంటే తర్వాత దశకు వెళ్లాలి. పైదశకు వెళ్లినా.. రోజూ కింది దశ వ్యాయామాలు చేసిన తర్వాతే పైకి వెళ్లాలి.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy